https://prajapratibha.com
RNI : APTEL 2013/54721
# ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక
సంపుటి 13 | సంచిక 187 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 19
తెలంగాణ | Published from Telangana & Andhra Pradesh | శనివారం, మార్చి 14, 2026

## మహిళలకు నెలసరి
# సెలవులతో సమస్య
**వారికి ఎవ్వరూ ఉద్యోగాలివ్వరేమో**
**చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ అనుమానం**



02



## మూసీ అభివృద్ధిని
# బాధ్యతగా తీసుకున్నాం



**20 టీఎంసీల గోదావరి జలాలు తరలిస్తాం**
**అద్భుత నగరాన్ని కాపాడుకునే బాధ్యత మనది**
**ఎవరు సూచనలు ఇచ్చినా తీసుకునేందుకు సిద్ధం**
**వరదలు వస్తే ప్రజలు నిరాశ్రయులు అవుతున్నారు**
**నదులను ఆక్రమించుకోవడం వల్లనే వరదలు**
**మూసీ ప్రాజెక్టును విమర్శిస్తున్న వారు అక్కడ ఉండగలరా?**
**'మూసీ ఇన్వైట్స్' కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, మార్చి13(ప్రజా ప్రతిభ):** మూసీ అభివృద్ధి బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విదేశాల్లో పలు నదులను సందర్శించి అధ్యయనం చేశారని, ఇప్పటికీ బృహత్కార్యాచరణ చేపట్టకపోతే భవిష్యత్ తరాలు క్షమించవన్నారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'మూసీ ఇన్వైట్స్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రెండేళ్లుగా నిపుణులు, అధికారులతో క్షుణ్ణంగా ప్రతి అంశం పరిశీలించామని చెప్పారు. నిజాంలు, బ్రిటీషర్లు సికింద్రాబాద్ నగరాన్ని నిర్మించారు. ఈసీ, మూసీ వరదల నియంత్రణకు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తి తీరుస్తున్నాయి. ప్రపంచ పరిణామాలు, పర్యావరణ మార్పులను పరిగణనలోకి తీసుకోవాలి. అపార మేధో సంపత్తి ఉందని చెప్పేవారు ప్రాజెక్టులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏమైనా తప్పులు చేస్తే సలహాలు మిగతా 2లో..

## ఇంధన, గ్యాస్ కొరతపై
# ప్రభుత్వం సమీక్ష
**కేంద్రం మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు**
**అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చిన మంత్రి ఉత్తమ్**
**మార్కెటింగ్ కంపెనీలతో సమన్వయం కోసం కమిటీలు**



**హైదరాబాద్, మార్చి13(ప్రజా ప్రతిభ):** దేశవ్యాప్తంగా నెలకొన్న ఇంధన, గ్యాస్ సరఫరా పరిణామాలపై తెలంగాణ ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టింది. అత్యవసర సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరా అనేది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని గుర్తు చేస్తూ.. ప్రస్తుత పరిస్థితులపై మంత్రి ఉత్తమ్ పలు కీలక వివరాలను మిగతా 2లో..

## ఇరాన్ అధ్యక్షుడు మసౌద్‌కు ప్రధాని
# మోడీ ఫోన్
**పరిస్థితులు విపరీతం వైపు దారితీయడంపై ఆందోళన**



02



## దేశంలో గ్యాస్
# కొరత లేదు
**ప్యానిక్ బుకింగ్స్ అవసరం లేదు**
**కేంద్రప్రభుత్వం స్పష్టీకరణ**


**న్యూఢిల్లీ,మార్చి13(ప్రజా ప్రతిభ):** పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఎల్‌పీజీ కొరత ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఎలాంటి భయాందోళనలు వద్దని, 'ప్యానిక్ బుకింగ్' అవసరం లేదని తెలిపింది. సంక్షోభం లేదని వివరించింది. గృహావసరాల కోసం ఎలాంటి అంతరాయం లేకుండా పైపుల ద్వారా సహజ మిగతా 2లో..

## మూసీ ప్రక్షాలనను
# ఎప్పుడూ వ్యతిరేకించలే
**ఇళ్లను కూలగొట్టడంపైనే మా అభ్యంతరం**
**మూసీ నీటితో రైతులకు మేలు జరిగితే స్వాగతిస్తాం**
**మూసీకి ముందు సబర్మతిపై అధ్యయనం చేయండి**
**పదేపదే బీజేపీని విమర్శించడం ఆపండి**
**తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు**



**హైదరాబాద్, మార్చి13(ప్రజా ప్రతిభ):** మూసీ ప్రాజెక్ట్‌పై బీజేపీకి వ్యతిరేకత లేదని.. కాని పేదల ఇళ్లు కూల్చడాన్ని మాత్రం వ్యతిరేకిస్తామని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా రాంచందర్ రావు శుక్రవారం హైదరాబాద్‌లో మిగతా 2లో..

## గృహ వినియోగదారులకు
# గ్యాస్ సరఫరా
**ఇక్కట్లు లేకుండా... బ్లాక్ మార్కెట్ జరక్కుండా చర్యలు**
**పెట్రో డీలర్లతో సీఎస్ రామకృష్ణారావు సమీక్ష**



**హైదరాబాద్, మార్చి13(ప్రజా ప్రతిభ):** రాష్ట్రంలో గృహ వినియోగదారులకు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల పంపిణీలో ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్యాస్ కంపెనీలను సిఎం రామకృష్ణారావు ఆదేశించారు. రోజువారి సమీక్ష, బ్లాక్ మార్కెటింగ్ లేకుండా చర్యలు, డిస్ట్రిబ్యూటరీలు, ఏజెన్సీల దగ్గర పోలీస్ నిఘా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇంధన నిల్వలు, గ్యాస్ వినియోగదారులకు మిగతా 2లో..

# శ్రీశైలం వెళ్లిన గవర్నర్ శుక్లా
**మన్ననూరులో స్వాగతం పలికిన కలెక్టర్**



**నాగర్ కర్నూల్, మార్చి13(ప్రజా ప్రతిభ):** రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు నాగర్‌కర్నూల్ జిల్లా యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. గవర్నర్ కుటుంబ సమేతంగా కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు హైదరాబాద్ నుంచి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్‌కు మిగతా 2లో..

# మూసీ ప్రక్షాళనకు ముందే పేదలను ఖాళీ చేయిస్తారా
**మూసీ పేరిట రేవంత్ లూటిఫికేషన్‌కు వ్యతిరేకం**
**సీఎం రేవంత్‌కు హరీష్ రావు ప్రశ్నలు**




**హైదరాబాద్, మార్చి13(ప్రజా ప్రతిభ):** బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు మూసి బ్యూటిఫికేషన్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 8 సూటి ప్రశ్నలు సంధించారు. వీటికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ముఖ్యమంత్రి మూసి బ్యూటిఫికేషన్‌పై ప్రెజంటేషన్ ఇస్తున్న సందర్భంగా మొదట తన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలన్నారు. మూసీ పునరుజ్జీవనానికి బీఆర్‌ఎస్ ఎప్పుడూ వ్యతిరేకం కాదని, మూసీ పేరిట రేవంత్ మిగతా 2లో..

# హైదరాబాద్ వాసులకు మరో అర్బన్ పార్క్
**గుర్రంగూడ అటవీ భూములను రిజర్వ్ ఫారెస్ట్‌గా గుర్తింపు**
**ఉత్తర్వుల జారీచేసిన తెలంగాణ ప్రభుత్వం**




**హైదరాబాద్, మార్చి13(ప్రజా ప్రతిభ):** నగర వాసులకు ప్రభుత్వం ఓ తీపి కబురు అందించింది. నగర శివార్లలో మరో భారీ పచ్చని ప్రదేశం 'అర్బన్ ఫారెస్ట్ పార్క్' రూపంలో అందుబాటులోకి రానుంది. ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న న్యాయ పోరాటానికి మిగతా 2లో..



## అసోంలో
# రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు
**శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మోడీ**
**కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం**

**గువాహటి, మార్చి13(ప్రజా ప్రతిభ):** అస్సాం అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ఆ రాష్ట్రంలో పర్యటించారు. రూ.4,500 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేశారు. షెడ్యూల్ ప్రకారం కోకరాఝార్‌లోని బహిరంగ సభలో మిగతా 2లో..

## నేటినుంచి తెలంగాణ
# పదో తరగతి పరీక్షలు
**భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు**
**హాల్ టిక్కెట్ చూపిస్తే ఉచిత బస్సు ప్రయాణం**
**సకాలంలో సెంటర్‌కు చేరుకోవాలన్న అధికారులు**



**హైదరాబాద్, మార్చి13(ప్రజా ప్రతిభ):** తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ భారీగా ఏర్పాట్లు చేసింది. పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. హాల్ టిక్కెట్ చూపిస్తే దిగాల్సిన చోటు వరకు ఉచితంగా ప్రయాణం కల్పిస్తారు. ఇకపోతే పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అధికారులు సూచించారు. ఐదు నిముషాల ఆలస్యాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ మిగతా 2లో..

# మూసీ అభివృద్ధిని బాధ్యతగా తీసుకున్నాం



(మొదటిపేజీ తరువాయి)
సూచనలు ఇస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాం అని బిఆర్ఎస్‌ను ఉద్దేశించి అన్నారు. మూసీ, ఈసీ సంగమ స్థానం లంగర్ హౌస్ వద్ద బాపూ ఘాట్‌ను పర్యాటక కేంద్రం చేస్తాం అన్నారు. కృష్ణా, గోదావరి జలాలతో ప్రజల దాహార్తి తీర్చాలని ప్రయత్నించాం. గోదావరి జలాలు 20 టీఎంసీలను మూసీకి తరలించే పనులు చేపట్టామని అన్నారు. మూసీలో నిరంతరం 2.5 టీఎంసీల గోదావరి జలాలు ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నాం. మిగతా 17.5 టీఎంసీల గోదావరి జలాలతో హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చేయత్నం చేస్తున్నాం. ఎంతో ఘనమైన మూసీ చరిత్ర కాలగర్భంలో కలిసిపోతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను కాలగర్భంలో కలిపేద్దామా అని ప్రశ్నించారు. మేం చేపడుతున్న ప్రాజెక్టు ఎవరికీ వ్యతిరేకం కాదు. పాతబస్తీలో మెట్రో, రోడ్ల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అభివృద్ధి

పనుల కోసం రూ. వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం అని వివరించారు. హైదరాబాద్ నగరంలోని చెరువులను పునరుద్ధరిస్తున్నాం. అందుకు ప్రజలు మాకు ఘన స్వాగతం పలుకుతున్నారు. మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నవాళ్లు.. మూసీ పక్కన నివసిస్తారా? అలాంటి వాళ్లకు కంటెయినర్ హౌస్‌లు ఇస్తా.. అక్కడ నివసిస్తారా? మూసీకి వరదలొస్తే వేలాదిమంది నిరాశ్రయులవుతున్నారు. నీళ్లు ప్రవహించే ప్రాంతాలను మనం ఆక్రమించుకోవడం వల్లే వరదలొస్తున్నాయి. మూసీ ప్రక్షాళన చేయకపోతే నల్గొండ ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. భవిష్యత్ తరాలకు కోలుకోలేని దెబ్బ తగులుతుంది. వారి బాధల్ని కూడా పరిగణలోకి తీసుకొని ప్రాజెక్టుపై ముందుకు వెళ్తున్నాం. దీనికి అందరి సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు.మూసీ ప్రాజెక్టుపై కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రజల్ని ఆందోళనకు గురి చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మరికొందరు అసంపూర్తి సమాచారంతో తప్పుడు ప్రచారం చేశారన్నారు. ప్రజలకు నిజాలు చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఇతర దేశాలు వేగంగా అభివృద్ధి వైపు పయనిస్తున్నాయని తెలిపారు. మనం కూడా అభివృద్ధి వైపు పయనించాలనే మూసీ పునరుజ్జీవం చేస్తున్నట్లు సీఎం రేవంత్ వివరించారు. ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం ఇచ్చారన్నారు. వారికి తాము కాపాలదారులుగా ఉంటామని స్పష్టం చేశారు. సింగపూర్, దుబాయ్, లండన్, సియోల్ నగరాలలో తాను పర్యటించానని చెప్పారు. మనకు ఏం అవసరమో అక్కడ స్టడీ చేసి వచ్చామన్నారు. నదీ పరీవాహక ప్రాంతాల్లోనే ఆర్థిక వ్యవస్థ విరాజిల్లిందన్నారు. గొప్ప నగరం హైదరాబాద్‌ను నిజాం రాజులు మనకు అందించారని తెలిపారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని చెప్పారు. మూసీ అభివృద్ధి బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. తమకు పొలిటికల్ డిఫరెన్స్ ఉండొచ్చు.. కానీ పొలిటికల్ పెరాలసిస్ లేదని కుండబద్దలు కొట్టారు. మూసీ పునరుజ్జీవనాన్ని బీఆర్ఎస్, బీజేపీలు ఎందుకు వ్యతిరేకిస్తున్నాయని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వ్యతిరేకించడం కాదు.. ఎలా చేద్దామో సలహా ఇవ్వండంటూ ఆయా పార్టీల అధినేతలు, అగ్రనేతలకు సీఎం రేవంత్ సూచించారు. మీ సలహాలు స్వీకరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూ అభివృద్ధి జరగొద్దా? అని ఆయా పార్టీల నేతలకు సీఎం రేవంత్ ఈ సందర్భంగా చురకలంటించారు. అపార మేధో సంపత్తి ఉందని చెప్పేవారు ప్రాజెక్టుల్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు. పాలసీలు, వర్కింగ్ స్టైల్ మార్చుకున్నామని చెప్పారు. కొద్దిమంది ముఖ్యమంత్రులే ప్రజలకు గుర్తున్నారని పేర్కొన్నారు. వారు వేసిన పునాదులే అలా గుర్తుంచుకునేలా చేశాయని చెప్పారు. ఎంతసేపు రంగారెడ్డి జిల్లా గురించే ఆలోచిస్తున్నారన్నారు. నల్గొండ జిల్లా గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించారు. మేం తెచ్చే ప్రాజెక్ట్ ఎవరికీ వ్యతిరేకం కాదన్నారు. బుల్‌డోజర్లతో కూల్చేస్తున్నారని అంటున్నారని చెప్పారు. అవి చదువుకున్నవాళ్లు మాట్లాడే మాటలా అని ప్రతిపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టును అడ్డుకునే వాళ్లు మూడు నెలలు అక్కడ నివసిస్తారా? అంటూ ప్రతిపక్ష పార్టీలకు చెందిన అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు.

కన్యాకుమారి లాగా బాపూఘాట్ కూడా రెండు నదుల సంగమం అని ఎంతమందికి తెలుసునని ప్రశ్నించారు. గోదావరి జలాల్లో 20 టీఎంసీలను మూసీకి తరలించే పనులు చేపట్టినట్లు తెలిపారు. గాంధీ విగ్రహానికి సుమారుగా రూ.75 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ వాళ్లు అంబేద్కర్ విగ్రహానికి కోట్లు ఖర్చు చేస్తే తాము వ్యతిరేకించలేదని సీఎం రేవంత్ చెప్పారు.

## శ్రీశైలం వెళ్లిన గవర్నర్ శుక్లా

(మొదటిపేజీ తరువాయి)
శుక్రవారం సాయంత్రం చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాసేపు విరామం అనంతరం శ్రీశైలం దర్శనానికి బయలు దేరి వెళ్లారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గృహ వినియోగదారులకు గ్యాస్ సరఫరా

(మొదటిపేజీ తరువాయి)
పంపిణీ, ప్రస్తుత పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు శుక్రవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రతినిధులు, సివిల్ సప్లై విభాగం అధికారులతో సమీక్ష చేశారు. మావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ సరఫరా, నిల్వలు, రవాణా వ్యవస్థ, భవిష్యత్ అవసరాలు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో 1.29 కోట్ల గృహ వినియోగదారుల కనెక్షన్లు ఉన్నాయని, ప్రస్తుత డిమాండ్ కు సరిపడా నిల్వలు ఉన్నాయని అధికారులు తెలిపారు. ఆసుపత్రులు, ప్రభుత్వ హాస్టళ్లు కు డిమాండ్ మేరకు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. గృహ వినియోగదారులకు ఎల్పీజీ సిలిండర్ల సరఫరా విషయంలో ఎలాంటి ఆందోళన చేందాల్సిన అవసరం లేదని ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, శాఖ అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 810 డిస్ట్రిబ్యూటరీ కేంద్రాలు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా చేస్తున్నాయని అన్నారు. వినియోగదారులకు సకాలంలో డెలివరీ జరిగేలా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు చర్యలు తీసుకోవాలని సి.ఎస్ ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సమయానికి సరఫరా అందేలా సంబంధిత శాఖలతో సమన్వయం పెంచాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రతినిధులు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మూసీ ప్రక్షాళనకు ముందే పేదలను ఖాళీ చేయిస్తారా

(మొదటిపేజీ తరువాయి)
చేస్తున్న లూటిఫికేషన్ కు మాత్రమే వ్యతిరేకమని ,సుందరీకరణ పేరిట వేలాది మందిని నిరాశ్రయులుగా చేస్తుండటానికి వ్యతిరేకమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో మొదట మూసీ బ్యూటీఫికేషన్ కు శ్రీకారం చుట్టామని, రూ. 4వేల కోట్లతో 32 ఎస్టీపీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, గోదావరి నీళ్లను తెచ్చి మూసీలో పోసి శుద్ధి చేయాలనీ ప్రణాళికలు వేశామని వెల్లడించారు. ఇవాళ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు చూస్తే తుగ్లక్ పాలన గుర్తుకు వస్తున్నదని ఆరోపించారు. కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి పథంలో నడిపిస్తే.. రేవంతు తన తుగ్లక్ పాలనతో అధోగతి పాలు చేస్తున్నడని దుయ్యబట్టారు. . ఒకసారి మూసీ సుందరీకరణ అంటడు, మరోసారి మూసీ ప్రక్షాళన అంటడు, ఇంకోసారి మూసీ పునరుజ్జీవం అంటడు. పూటకో పేరు మార్చుతూ, రోజుకో చోట ప్రజల ఇండ్లు కూల్చే హక్కు మీకు ఎవరు ఇచ్చారని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.

## హైదరాబాద్ వాసులకు మరో అర్బన్ పార్క్

(మొదటిపేజీ తరువాయి)
తెరదించుతూ, ఆమన్‌గల్ డివిజన్ పరిధిలోని గుర్రంగూడ అటవీ భూములను 'రిజర్వ్ ఫారెస్ట్'గా మారుస్తూ తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నగర పర్యావరణానికి పెద్ద పీట వేయనుంది. సుమారు 424 ఎకరాల 31 గుంటల భారీ విస్తీర్ణంలో ఈ అటవీ భూభాగం విస్తరించి ఉంది. తెలంగాణ ఫారెస్ట్ చట్టం-1967లోని సెక్షన్ 15 ప్రకారం.. పర్యావరణ, అటవీ శాఖ ఈ హోదాను కల్పించింది. ఈ భూముల్లోని సాహెబ్‌నగర్ కలాన్ గ్రామానికి చెందిన 102 ఎకరాలపై సుదీర్ఘ కాలంగా కోర్టులో వివాదం నడిచింది. దీనిని 'సాహెబ్‌నగర్ కలాన్ కేసు'గా పిలుస్తారు.

## ఇంధన, గ్యాస్ కొరతపై ప్రభుత్వం సమీక్ష

(మొదటిపేజీ తరువాయి)
వెల్లడించారు. మార్కెట్‌లో కొంత మేర గ్యాస్ కొరత ఉందని కేంద్ర ప్రభుత్వమే స్వయంగా ప్రకటించిందని, దానికి అనుగుణంగా రాష్ట్రాలకు కొన్ని మార్గదర్శకాలను జారీ చేసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్యాస్ ప్రొడక్షన్‌ను పెంచామని కేంద్రం తెలిపిందని, ఈ నేపథ్యంలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో సమన్వయం కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్రానికి 1740 కిలో లీటర్ల కిరోసిన్ సరఫరా చేస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో సివిల్



సప్లై కమిషనర్, పోలీస్ అధికారులు, ఇతర ఉన్నతాధికారులతో రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. ప్రతి జిల్లాలో కలెక్టర్, ఎస్పీ, వైద్య అధికారులు ఒఖఉ కంపెనీ ప్రతినిధులతో కూడిన కమిటీలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తాయి. కమాండ్ కంట్రోల్ రూమ్: హైదరాబాద్‌లోని సివిల్ సప్లై కార్యాలయంలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి, సరఫరాలో అంతరాయాలను నివారిస్తున్నారు. తమను కూడా అత్యవసర సేవల కింద గుర్తించి సిలిండర్లు సరఫరా చేయాలని హోటల్, రెస్టారెంట్ యజమానులు చేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అత్యవసర సేవలకు గ్యాస్ కొరత లేకుండా చూసే పూర్తి బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని ఉత్తమ్ చెప్పారు.

## మూసీ ప్రక్షాళలను ఎప్పుడూ వ్యతిరేకించలే

(మొదటిపేజీ తరువాయి)
మాట్లాడారు. మూసీపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ పట్ల బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. మూసీ నది పునరుజ్జీవనానికి కానీ.. మూసీ ప్రాజెక్టను కానీ బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకించలేదని తెలిపారు. మూసీ నది హైదరాబాద్ నగరం నుంచి కృష్ణానదిలో కలిసే వరకు పరిశుభ్రంగా ఉండాలని.., అందులో స్వచ్ఛమైన నీరు ప్రవహించాలని.. ఆ నీరు రైతులకు సాగునీటి కోసం ఉపయోగపడాలని తమ పార్టీ కోరుకుంటోందని తెలిపారు. అయితే ఈ అంశంపై కాంగ్రెస్ నేతలు పదేపదే తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి కానీ, మంత్రి పొన్నం ప్రభాకర్ కానీ.. బీజేపీపై రకరకాల వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కానీ మూసీ విషయంలో బీజేపీ వైఖరి మొదటి నుంచీ ఒకటేనని గుర్తు చేశారు. మూసీ నది తప్పకుండా పునరుజ్జీవనం కావాలని తమ పార్టీ ఇప్పటికి చెబుతుందన్నారు. కానీ 'గాంధీ సరోవర్' పేరుతో అక్కడ నివసిస్తున్న పేద, మధ్య తరగతి కుటుంబాల ఇళ్లను కూల్చడం అంగీకారయోగ్యం కాదన్నారన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ వంటి ప్రాంతాల్లో చట్టబద్ధంగా నిర్మించిన ఇళ్లను కూల్చాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆ ఇళ్లను కూల్చకుండానే మూసీని శుద్ధి చేయవచ్చునన్నారు. సబర్మతి నదిని ఉదాహరణగా తీసుకునే వారు..

ముందుగా అసలు అక్కడ ప్రాజెక్టు ఎలా ఏర్పాటు చేశారో తెలుసుకోవాలంటూ కీలక సూచన చేశారు. ఒకప్పుడు సబర్మతి సైతం మూసీలా కాలుష్యంతో, దుర్వాసనతో ఉండేదని గుర్తుచేశారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. నర్మదా నది నుంచి నీటిని సబర్మతికి మళ్లించి, నదుల అనుసంధానం చేయడం ద్వారా ఆ నదిని శుభ్రపరిచారని చెప్పారు. అక్కడ నివసిస్తున్న పేద కుటుంబాలను ముందుగా పునరావాసం కల్పించి.. ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టు చేపట్టారని గుర్తు చేశారు. సుమారు 4 వేల కుటుంబాలకు ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రజల జీవితం దెబ్బతినకుండా జరిగేదే నిజమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలను నిరాశ్రయులను చేయడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అభివృద్ధి పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లు కూల్చడం అన్యాయమన్నారు. గాంధీ సరోవర్ కోసం భూమి అవసరమైతే ప్రాజెక్టును రియలైన్ చేసుకోవచ్చని సూచించారు. ఒక్క ఇల్లు కూడా దెబ్బతినకుండా ప్రణాళిక రూపొందించాలన్నారు. గాంధీ విగ్రహం నిర్మించాలనుకుంటే వెయ్యి అడుగులైనా, రెండువేల అడుగులైనా ఆకాశాన్ని తాకేలా నిర్మించొచ్చని, దానికి బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. కానీ పేదల ఇళ్లు కూల్చి వారి జీవనాధారాన్ని దెబ్బతీస్తే మాత్రం బీజేపీ తప్పకుండా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. ముందుగా మూసీని శుద్ధిచేసి, ఆ తర్వాత అభివృద్ధి పనులు చేపట్టాలని, దానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. దేశంలో గ్యాస్, ఆయిల్, డీజిల్, పెట్రోల్ దొరకవని ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం పూర్తిగా బాధ్యతారాహిత్యమని అన్నారు.

## వంటగ్యాస్ కొరతపై హోటల్స్ యజమానుల ఆందోళన

(మొదటిపేజీ తరువాయి)
రమణ ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్యాస్ పొదుపు కోసం తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ పలు ప్రతిపాదనలు మంత్రి ముందు ఉంచారు. గ్యాస్ వినియోగాన్ని తగ్గించేందుకు హోటళ్ల పనివేళలను కుదించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి సోమవారం హోటళ్లకు సెలవు దినంగా ప్రకటిస్తే గ్యాస్ పొదుపునకు అవకాశం ఉంటుందని సూచించారు. రెస్టారెంట్లలో లభించే మెనూను కుదించాలని, అలాగే ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ వ్యాపారాన్ని నియంత్రించడం ద్వారా గ్యాస్ వినియోగాన్ని అదుపు చేయవచ్చని తెలిపారు. ప్రస్తుతం రెస్టారెంట్లకు కేవలం 75శాతం మాత్రమే గ్యాస్ సరఫరా జరుగుతోందని, హోటళ్లకు ఇచ్చే కోటా గ్యాస్ మరో రెండు రోజుల్లో పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆందోళన



వ్యక్తం చేశారు. ఏపీ స్టార్ హోటల్స్ ప్రెసిడెంట్ స్వామి మాట్లాడుతూ, స్టార్ హోటళ్లకు మరో 5 నెలల వరకు సరిపడా అఔఉ గ్యాస్ కనెక్షన్ ఉందని తెలిపారు. అయితే, సాధారణ హోటళ్లు మూతపడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. హోటల్ యజమానుల సమస్యలను విన్న మంత్రి పయ్యావుల కేశవ్ సానుకూలంగా స్పందించారు. అన్ని హోటళ్లు ఒకేసారి కాకుండా, ప్రాంతాల వారీగా షెడ్యూల్ ప్రకారం తెరిచి ఉంచేలా ఆలోచన చేయాలని మంత్రి సూచించారు.

గ్యాస్ కొరతపై చర్చించేందుకు సోమవారం తర్వాత మంత్రుల కమిటీ సమావేశం కానుందని, ఆ రోజు హోటల్ అసోసియేషన్ ప్రతినిధులను కూడా పిలిచి చర్చించి కీలక నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. బర్నర్ల వినియోగం తగ్గించడం, ఇతర పొదుపు చర్యలపై ప్రభుత్వం త్వరలోనే స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయనుందని మంత్రి పేర్కొన్నారు.కాగా, వంటగ్యాస్ కొరత ప్రభావం సామాన్యులతో పాటు హోటల్ పరిశ్రమపై తీవ్రంగా పడుతోంది. ప్రభుత్వం తీసుకునే 'సోమవారం నిర్ణయం' రాష్ట్రంలోని వేలమంది హోటల్ కార్మికులు, వినియోగదారులపై ప్రభావం చూపనుంది.

## మహిళలకు నెలసరి సెలవులతో సమస్య

**వారికి ఎవ్వరూ ఉద్యోగాలివ్వరేమో**

**చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ అనుమానం**

**న్యూఢిల్లీ, మార్చి13(ప్రజా ప్రతిభ):** మహిళలకు తప్పనిసరిగా నెలసరి సెలవులు ఇస్తే, దాని వల్ల మహిళలకే సమస్య ఉత్పన్నం అయ్యే అవకాశాలు ఉన్నాయని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. ఒకవేళ బహిష్టు సమయంలో మహిళలకు లీవులు తప్పనిసరిగా ఇవ్వాలన్న చట్టాన్ని అమలు చేస్తే దాని వల్ల ఎవరు కూడా మహిళలను ఉద్యోగంలోకి తీసుకోరేమో అని సీజేఐ పేర్కొన్నారు. అలాంటి చట్టాలు తయారు చేయడం వల్ల పనిచేస్తున్న మహిళల్లో మానసికమైన భయాందోళనలు కలిగే అవకాశాలు ఉన్నట్లు కోర్టు తెలిపింది. పురుషుల కన్నా తాము తక్కువ అన్న భావన వారిలో కలుగుతుందని సీజే తెలిపారు. మహిళలకు నెలసరి సమయంలో కచ్చితంగా లీవులు ఇవ్వాలన్న చట్టాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించాలని న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి తన పిటీషన్‌లో కోరారు. ఈ నేపథ్యంలో ఇవాళ విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసం.. అలాంటి చట్టాలతో మహిళలకే సమస్య వస్తుందని పేర్కొన్నది. రుతుక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, భిన్నమైన రీతిలో ఆ అంశాలపై సెన్సిటైజ్ చేయాలని, కానీ నెలసరి లీవులను తప్పనిసరి చేస్తూ చట్టాలను రూపొందిస్తే, అప్పుడు మహిళలను ఎవరూ ఉద్యోగంలో నియమించుకోలేరని సీజేఐ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సుప్రీం ధర్మాసనం పిటీషనర్‌కు వార్నింగ్ ఇచ్చింది.

## ఇరాన్ అధ్యక్షుడు మసౌద్‌కు ప్రధాని మోడీ ఫోన్

**పరిస్థితులు విపరీతం వైపు దారితీయడంపై ఆందోళన**

**న్యూఢిల్లీ,మార్చి13(ప్రజా ప్రతిభ):** ఇరాన్ - ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌కు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి ఫోన్ చేశారు. పశ్చిమాసియా దేశాల్లో యుద్ధ తీవ్రత పెరగడం, యుద్ధంలో సామాన్య ప్రజలు, పౌరుల ఆస్తులు ధ్వంసం కావడంపై మోదీ విచారం వ్యక్తం చేశారు. ఈ ఉద్రిక్తతల నడుమ ఇరువైపులా ఎవరూ వెనక్కి తగ్గని నేపథ్యంలో పరిస్థితులు విపరీత పరిణామాల వైపు దారితీస్తుం డటంపై మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించారాయన. 'ఇరాన్ ప్రెసిడెంట్ డాక్టర్ మసౌద్ పెజెష్కియాన్‌తో ప్రాంతీయ పరిస్థితులపై చర్చించాను. అక్కడ ఉద్రిక్తతలు పెరగడం, పౌరుల ప్రాణనష్టం అలాగే పౌర మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లడంపై ఆందోళన చెందాను. భారతీయ పౌరుల భద్రత, వస్తువులు, నిరంతర ఇంధన సరఫరా వంటివి భారత్ ప్రాధాన్య అంశాలుగా ఉన్నాయి. అంతేకాకుండా.. శాంతి, స్థిరత్వానికి దేశం నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, సమస్యల పరిష్కారం కోసం చర్చలు, దౌత్యపరమైన జోక్యం అవసరమన్నాను' అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు. కాగా.. ఇరాన్ - ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం నేటికి 14వ రోజుకు చేరుకుంది. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయారు. దీంతో పశ్చిమాసియాలో పరిస్థితులు యుద్ధానికి దారితీశాయి. ఈ నేపథ్యంలో పది రోజుల వ్యవధిలో మోదీ ఆయా పశ్చిమాసియా దేశాల నేతలతో సంభాషించారు. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడులు ప్రారంభమైన వేళ ఇరాన్ ప్రధాని పెజెష్కియాన్‌తో తొలిసారి మాట్లాడారు మోదీ.

## దేశంలో గ్యాస్ కొరత లేదు


(మొదటిపేజీ తరువాయి)
వాయివు , కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ సరఫరాకు భరోసా ఇచ్చింది. పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ శుక్రవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ, ఆసుపత్రులు, హాస్టల్స్‌కు ఎల్‌పీజీ సరఫరాకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. మార్చి 2026తో పోల్చుకుంటే దేశంలో ఎల్‌పీజీ ఉత్పత్తి 40 శాతం పెరిగిందని, అదనంగా రాష్ట్రాలకు 48,000 కిలోలీటర్ల (సుమారు 48 మిలియన్ లీటర్లు) కిరోసిన్ పంపిణీ చేశామని తెలిపారు. హోటళ్లు, రెస్టారెంట్లకు బొగ్గు సరఫరా చేయాలని కోల్ ఇండియాను ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు. మధ్యప్రాచ్యంలో యుద్ధానికి ముందు యావరేజ్‌గా 55.7 లక్షల బుకింగ్‌లు ఉంటే మార్చి 12 నాటికి అది 75.7 లక్షలకు పెరిగిందని, భయాల కారణంగానే బుకింగ్‌లు అనూహ్యంగా పెరిగాయని సుజాతా శర్మ తెలిపారు. ఎల్పీజీపై ఒత్తిడి తగ్గేందుకు పీఎన్‌జీ కనెక్షన్లకు మళ్లాలని ప్రజలను కోరారు. క్రూడాయిల్‌కు సంబంధించి 258 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్ర్ఙ్లఞనింగ్ కెపాసిటీ మనకు ఉందని, పెట్రోల్, డీజిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని కలిగి ఉన్నామని వివరించారు. ప్రధానమైన అర్బన్ సిటీలు, కేంద్రాల్లో కమర్షియల్ వినియోగదారుల ఆందోళన, సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని చెప్పారు. కమర్షియల్ వినియోగదారులు స్థానిక సీజీడీ (సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్) నెట్‌వర్క్ ప్రొవైడర్‌ను కానీ, సంబంధిత డీలర్‌ను కానీ సంప్రదించి పీఎన్‌జీ కనెక్షన్ పొందవచ్చని సూచించారు. దేశంలోని అన్ని పెట్రోల్ పంపుల్లో తగినన్ని పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని, బంక్‌లు ఖాళీ అయినట్టు 25,000 డిస్ట్రిబ్యూటర్లలో ఏ ఒక్కరి నుంచీ తమకు సమాచారం లేదని సుజాతా శర్మ తెలిపారు. వదంతులను విశ్వసించవద్దని, ప్యానిక్ బైయింగ్‌కు దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అసోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు

(మొదటిపేజీ తరువాయి)
మోదీ ప్రసంగించాల్సి ఉన్నప్పటికీ వాతావరణ ప్రతికూలత కారణంగా వేదిక వద్దకు చేరుకోలేకపోయారు. దీంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. అస్సాం అభివృద్ధికి రూ.4,500 కోట్లతో పలు పనులు ప్రారంభించామని, ఇందులో రూ.1,100 కోట్లు బోడోలాండ్ ప్రాంతంలోని రోడ్ల కోసం ఖర్చు చేయనున్నామని చెప్పారు. అస్సాం మేళా ఇనీషియేటివ్ మూడో దశలో అస్సాంలో రోడ్ల అనుసంధానం మరింత పటిష్టమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, గౌహతి-న్యూ జల్‌పాయ్‌గురి ఎక్స్‌ప్రెస్‌లను మోదీ జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ బోడోలాండ్‌ను తప్పుడు హామీలతో దశాబ్దాలుగా వంచించిందని, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే బోడోలాండ్ ప్రాంత ప్రజల కలలు సాకారమయ్యాయని అన్నారు. అటు కేంద్రంలో, ఇటు అస్సాంలో కాంగ్రెస్‌కు ప్రజలు ఉద్వాసన చెప్పి బీజేపీ-ఎన్డీయేకు అవకాశం ఇవ్వడంతో చిత్తశుద్ధితో తాము అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. కాంగ్రెస్ వివిధ గ్రూపుల మధ్య అసంతృప్తిని పెంచితే, శాంతి కోసం బీజేపీ పాటుపడిందని, బోడో పీస్ ఒప్పందంపై సంతకం చేసి అన్ని ప్రధాన సంస్థలు, గ్రూపులను ఏకతాటిపైకి తెచ్చిందని చెప్పారు. అస్సాంలో చొరబాటుదారులను కాంగ్రెస్ ప్రోత్సహించిందని, గిరిజనుల భూములను అక్రమంగా చొరబాటుదారులకు కట్టబెట్టిందని మోదీ విమర్శించారు. అయితే గిరిజనుల భూములు వారికే తిరిగి ఇప్పించేందుకు ముఖ్యమంత్రి శర్మ అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు. దీనికి ముందు, అస్సాంలో రెండ్రోజుల పర్యటన కోసం గౌహతి వచ్చిన మోదీకి రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, ముఖ్యమంత్రి హిమంత బిశ్వా శర్మ, పలువురు రాష్ట్ర మంత్రులు, సీనియర్ అధికారులు సాదర స్వాగతం పలికారు.

## నేటినుంచి తెలంగాణ పదో తరగతి పరీక్షలు

(మొదటిపేజీ తరువాయి)



గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నాయి. హాల్ టికెట్లు ఇప్పటికే అన్ని పాఠశాలకు పంపించామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే విద్యార్థులు పరీక్షకు రావాలని కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటుచేశామన్నారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30వరకు ఉంటాయి. పదవ తరగతి పరీక్షల సమయం సమీపిస్తున్న కొద్దీ విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. ఒత్తిడిని జయించడానికి విద్యార్థులు ఏకాగ్రతతో ప్రణాళికబద్ధంగా చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణులవుతారని నిపుణులు సూచిస్తున్నారు. ఇతర ఆలోచనలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పరీక్షల సమయంలో సెల్‌ఫోన్, టీవీ వైపు మనస్సు మరలకుండా చూసుకోవాలి. ప్రతిరోజూ విద్యార్థి ఏర్పాటు చేసుకున్న టైం టేబుల్ ప్రకారం చదువు కోవాల్సి ఉంటుంది. సందేహాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలి. అందుకోసం తరగతి ఉపాధ్యాయులు లేదా, మంచి స్నేహితులు, సీనియర్ల ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవాలి.

పరీక్షల సమయంలో విద్యార్థులకు ఇంట్లో చక్కటి వాతావరణం కల్పించాలి. విద్యార్థిలో ఆత్మ విశ్వాసం పెంపొందించేందుకు ప్రతిక్షణం కృషి చేయాలి. అవసరమైన ధైర్యం అందివ్వాలి. పిల్లలు ఎక్కువ సమయం చదువుకే కేటాయిస్తారు కనుక వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. సమయానుకూలంగా విద్యార్థికి తగిన పౌష్టికాహారం అందించే ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. సమయానికి తగినంత నిద్రపోయేలా కూడా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేశాం. ఇప్పటికే రెండు ప్రీఫైనల్ పరీక్షలను నిర్వహించి విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పించాం. గణితం, సైన్స్, ఇంగ్లిష్ సబ్జెక్టులలో మంచి మార్కులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. మార్చి 14 వ తేదీ నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలను నిర్వహిస్తున్నాం అని అధికారులు వివరించారు.

# ‘అవినీతి’ సైగలతోనే ‘విశాల్’ నిర్మాణాలా..?

- నిర్మాణ రంగా నిబంధనలకు ‘ఇంద్రేశం’ అతీతమా..?
- ‘ఇంద్రేశం’ పట్టణ ప్రణాళిక విభాగంపై ‘అవినీతి’ మరకలు
- అందుబాటులో ఉండని పట్టణ ప్రణాళికా అధికారి..
- అక్రమ నిర్మాణాలపై వివరణ కోరితే స్పందించని అధికారి..
- ‘ఇంద్రేశం’లో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాల జోరు..


ప్రజా ప్రతిభ

## ఇంద్రేశంలో ‘అవినీతి’ అంతస్తులు..

- యదేచ్ఛగా నిబంధనలకు పాతర
- “అవినీతి”కంపులో పట్టణ ప్రణాళికా విభాగం.
- ఎక్కడ చూసినా బహుళ అంతస్తులు నిర్మాణాలే..
- జాడలేని కనీస నిబంధనల నియమావళి.
- పట్టణ ప్రణాళికా అధికారి పై నిర్లక్ష్య"ఆరోపణలు".
- “ప్రమాదం”జరిగిందా.. ప్రాణాలు"గోవిందా"..
- అధికారుల"నిర్లక్ష్యం"తో ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి.

పటాన్చెరు/అమీన్పూర్, మార్చ్ 11 (ప్రజా ప్రతిభ):

గతంలో ఇంద్రేశం గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో ప్రత్యేక అధికారుల పాలనలో భవన నిర్మాణ వ్యాపారులు కొందరు అవినీతి అధికారులకు ముడుపుల నజ్రానాలు చెల్లిస్తూ వారిని ప్రసన్నం చేసుకుంటూ నిర్మాణ రంగంలోని నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల నిర్మాణాలను నిర్మిస్తూ కోట్లకు పడగెత్తుతూ వస్తున్నారు. వీరి అక్రమ నిర్మాణాల భాగోతానికి కొందరు అవినీతి అధికారులు తెరవెనుక ప్రోత్సహిస్తూ పెద్ద ఎత్తున అవినీతి భాగోతం జరిపినట్లు బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. అయితే అప్పట్లో పాలకవర్గాలు లేకపోవడంతో అవినీతి అధికారులకు తాము చేసే అవినీతికి అజ్యం పోసినట్లయ్యింది. అంతేకాకుండా పెద్ద ఎత్తున అక్రమంగా పాత తేదీలతో అనుమతులు జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఇక అక్రమ నిర్మాణాల తంతుపై మీడియా కోడై కూస్తే తప్పని పరిస్థితిలో ...

... స్పందించి, అందుకు సంబంధించిన సదరు అధికారులపై కఠినంగా వ్యవహరిస్తే అక్రమ నిర్మాణాల కట్టడి జరిగే అవకాశం ఉంటుంది.

అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వాదాయానికి భారీగా గండి.

భవన నిర్మాణ రంగం ద్వారా ప్రభుత్వానికి, కార్పొరేషన్లకు పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతుంటాయి. అయితే ఇంద్రేశం లాంటి మున్సిపాలిటీలలో కొందరు అవినీతి అధికారుల చేతివాటంతో ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండిపడుతున్నట్లు తెలుస్తుంది. ...




పటాన్చెరు/అమీన్పూర్,మార్చి 13 (ప్రజా ప్రతిభ):

కొత్తగా ఏర్పాటైన ఇంద్రేశం మున్సిపాలిటీలోని పట్టణ ప్రణాళికా విభాగంపై పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మున్సిపల్ పరిధిలో ఎక్కడ చూసినా నిబంధనలకు విరుద్ధంగా పెద్ద ఎత్తున బహుళ అంతస్తుల నిర్మాణాలు జోరుగా సాగుతుంటే సంబంధిత అధికారుల మౌనవ్రతం వెనక మర్మమేమిటి..? అన్న ప్రశ్న ఉత్పన్నమౌతుంది. ఇక బల్దియా అధికారుల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా మారింది. ముఖ్యంగా ఇక్కడ దర్జాగా సాగుతున్న అక్రమ “విశాల” నిర్మాణాల తీరు ఇంద్రేశం మున్సిపాలిటీ పట్టణ ప్రణాళిక అధికారులకే తెలియాలి. ఇక స్థానికులు మాత్రం అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారుల “విశాల” హృదయం ప్రదర్శిస్తున్నారని వెటకార స్వరంతో చర్చించుకోవడం, అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారుల తీరు అద్దం పడుతుంది. మరీ ఇంత అక్రమ నిర్మాణాల జోరుగా యదేచ్ఛగా సాగుతుంటే ప్రశ్నించాల్సిన సంబంధిత శాఖల అధికారుల మౌనం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇంద్రేశం మున్సిపాలిటీలో పనిచేస్తే కిందిస్థాయి అధికారులు అక్రమ నిర్మాణాల వ్యవహారంపై జోక్యం చేసుకోవద్దు అన్న సంకేతాలు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంటే ఇక్కడ విధులు నిర్వహించే కొందరు అవినీతి అధికారులకు నిర్మాణ దారులకు లోపాయకారి ఒప్పందాలు ఉన్నాయా.? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి.

## నిర్మాణ రంగ నిబంధనలకు ‘ఇంద్రేశం’ అతీతమా..?

ఎక్కడైనా నిర్మాణాలు నిబంధనల ప్రకారమే సాగాలి. లేదా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ఓపక్క రాష్ట్ర ప్రభుత్వం నిక్కచ్చిగా వ్యవహరిస్తుంటే ఇంద్రేశం మున్సిపాలిటీలో మాత్రం అందుకు విరుద్ధంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు సాగుతూ ఉండడం పట్లా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు నిర్మాణ రంగా నిబంధనలను అటకకేక్కిచ్చినట్లు విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా ఇక్కడ యదేచ్ఛగా సాగుతున్న బహుళ అంతస్తుల నిర్మాణాలను చూస్తుంటే ఆ విషయం బహిర్గతమౌతుంది. కాగా ఇక్కడ నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న బహుళ అంతస్తుల నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా దర్జాగా సాగుతుంటే సంబంధిత అధికారులు మౌనం వెనుక మర్మమేమిటి..? అన్న ప్రశ్న ఉత్పన్నమౌతుంది. అయితే కొందరు బిల్డర్ లతో ఇంద్రేశం మున్సిపాలిటీలోని కొందరు అవినీతి అధికారులు రూపాయి కారి ఒప్పందాలు చేసుకున్నందునే ఈ అక్రమ నిర్మాణాల భాగోతం దర్జాగా సాగుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కొందరు అవినీతి అధికారుల తీరుతో ఇంద్రేశం పట్టణ ప్రణాళిక విభాగంపై అవినీతి మచ్చలు గోచరిస్తున్నాయి. అంతా సవ్యంగా ఉంటే మరి అక్రమ నిర్మాణాల కట్టడి ఎందుకు జరగడం లేదు..? అన్న ప్రశ్న తలెత్తుతుంది. గతంలో తూతూ మంత్రంగా నైనా కూల్చివేతలు ఉండేవని, ఇప్పుడు పాలకవర్గాలు ఏర్పడ్డ తర్వాత కొందరు అవినీతి అధికారుల తీరు మరి దారుణంగా తయారయ్యిందన్న విమర్శలు వినిపిస్తు న్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పం దించి ఇంద్రేశం మున్సిపాలిటీలో సాగుతున్న అక్రమ నిర్మాణాల భాగోతంపై ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఎంతో ఉంది. అంతే కాకుండా ముఖ్యంగా ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన రాబడిని ఇక్కడ అధికారులు తీరుతో పక్కదారి పడుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఇకనైనా ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతో ఉంది.



## అందుబాటులో ఉండని పట్టణ ప్రణాళికా అధికారి..

గత రెండు రోజుల క్రితం ‘ప్రజా ప్రతిభ’ దినపత్రికలో ప్రచురితమైన ‘ఇంద్రేశం లో అవినీతి అంతస్తులు’ కథనంపై వివరణ నిమిత్తం ఇంద్రేశం మున్సిపల్ కమిషనర్ ను పట్టణ ప్రణాళికా అధికారిని తమ కార్యాలయంలో కలవడానికి స్థానిక విలేకరి ప్రయత్నించగా వారు కార్యాలయంలో లేకపోవడంతో వారిని ఫోన్లో సంప్రదించడానికి ప్రయత్నించగా ఫోను ఎత్తకుండా వారు అందుబాటులోకి రాలేదు. అయితే ఇక్కడ విధులు నిర్వహించే అధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కాగా బహుళ అంతస్తుల నిర్మాణాలు దర్జాగా సాగుతుంటే ఆ నిర్మాణాల ముందు నుండి నిత్యం ప్రయాణాలు సాగించే అధికారుల దృష్టి అటువైపు మల్లకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇంతకీ ఆ నిర్మాణాలకు అనుమతులు ఎవరిచ్చారు..? ఇంద్రేశం గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు తీసుకున్న కొన్ని తప్పుడు అనుమతుల పత్రాలతో దర్జాగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటన్నింటిపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయి విచారణ జరిగితే మరిన్ని ఆక్రమణలు ,అవినీతి అక్రమ నిర్మాణాల భాగోతం వెలుగు చూసే అవకాశం లేకపోలేదు.

# పేద ప్రజలకు సేవ చేస్తేనే పుణ్యం

## ప్రతి ఒక్కరిలో సేవా గుణం ఉండాలి

## జమాతే ఇస్లామి హింద్ షేక్ అబ్దుల్ బాసిత్



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో( ప్రజా ప్రతిభ ప్రతినిధి ):

ఇస్లాం ఒక సార్వజనీమైన జీవిత విధానమని
సాటి మానవుల పట్ల బాధ్యతగా వారి హక్కులను చెల్లించడమే నిజమైన దైవ భీతి, దైవ భక్తి అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు అబ్దుల్ బాసిత్ పేర్కొన్నారు. శుక్రవారం పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మేదర్ బస్తీ, గణేష్ టెంపుల్ లోని "మస్జిద్ ఏ వహీద్" లో ఏర్పాటు అయిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రంజాన్ ఉపవాసాల ద్వారా మనిషిని మనిషిగా మంచి మానవతా విలువలు కలిగిన మహనీయులుగా మారే శిక్షణ పొందిన తర్వాత మిగతా పదకొండు నెలలు కూడా ఆచరణాత్మకంగా జీవించాలని తద్వారా మనం చుట్టూ ఉన్న సమాజంలో ప్రేమ ఆప్యాయతలు పంచుతూ దైవభీతి ఆధార సత్ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని కోరారు. ఇస్లాం ఆధ్యాత్మిక ఆరాధనతో పాటు ఆర్థిక ఆరాధన ద్వారా సాటి మానవుల అవసరాల తీర్చాలని కోరుతుందన్నారు. అందుకే స్వచ్ఛందంగా జకాత్, సదఖా దానధర్మాలు ఇతోధికంగా చేసేలా రంజాన్ మాసం ప్రేరేపిస్తుందని అన్నారు. ఆకలి అంటే ఏమిటో ఆచరణాత్మకం తెలుసుకుని సాటి వారిని ఆదుకునే గుణం అలవర్చుకోవాలని అన్నారు. రంజాన్ మాసంలో అవతరించిన ఖురాన్ బోధనలను సర్వ వ్యాప్తి చేసి మానవాళి మధ్య సత్సంబంధాలు నెలకొల్పాలని కోరారు. ద్వేషించే వారిని ప్రేమించాలని, మంచి చెడు ఒకటీ కాదు. చెడును అతి శ్రేష్టమైన మంచి ద్వారా తొలిగిస్తే మీ ప్రాణ శత్రువు సైతం ప్రాణ మిత్రుడు అయిపోవడాని గమనిస్తావు అన్న ఖురాన్ బోధలను తు.చ తప్పకుండా పాటించాలని అన్నారు. రంజాన్ ఉపవాసాల ద్వారా సమాజంలో మంచిని పంచుతూ, ప్రేమానురాగాలతో ఒకరినొకరు కలిసి మెలిసి ఉండాలే ఆ పై వాడు జీవించాలని ఆకాంక్షించారు.

# కుమ్మరి మొల్ల జయంతి ఘనంగా నిర్వహణ

### మొల్లమాంబ జీవితం సమాజానికి ఆదర్శం :
### ఎమ్మెల్యే వెంకటరావు మొల్ల చిత్రపటానికి
### పూలమాలలు వేసి వాకులు అర్పించిన ప్రజాప్రతినిధులు





భద్రాచలం మార్చి 13:( ప్రజా ప్రతిభ)

తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహాకవయిత్రి మొల్ల జయంతి వేడుకలను భద్రాచలంలో ఘనంగా నిర్వహించారు. కుమ్మరి శాలివాహన ప్రజాపతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు సులభంగా అర్థమయ్యే అచ్చతెలుగు నుడికారంతో మొల్ల రామాయణం రచించి ప్రజలకు అందించిన మొల్లమాంబ గొప్ప దార్శనికురాలని అన్నారు. రామాయణాన్ని సరళమైన భాషలో రచించి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించడంతో పాటు అప్పటి రాజు కృష్ణదేవరాయ మన్ననలు పొందిన గొప్ప కవయిత్రిగా మొల్లమాంబ నిలిచిందని తెలిపారు. ఆమె జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. భద్రాచలం సర్పంచ్ పూణేం కృష్ణ మాట్లాడుతూ తెలుగు కవితా రంగంలో మొల్లమాంబ తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించిందన్నారు. నాటి సమాజంలో నెలకొన్న లింగ, కుల వివక్షతలను ధైర్యంగా ఎదుర్కొని చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహనీయురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు గంగాధర వీరయ్య, గౌరవ సలహాదారులు కొలిచలం నవీన్, డివిజన్ అధ్యక్షులు విజ్జిగిరి రాజా కిరణ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇందారపు లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు నిమ్మనుగొట్టి రవికుమార్, ఉపాధ్యక్షులు రెల్లీ తాతారావు, సహాయ కార్యదర్శి దడపల్లి సత్యనారాయణ, కోశాధికారి విజ్జిగిరి రవితేజ, ఇటికల కోటేశ్వరరావు, సిలివేరు భద్రయ్య, సిలివేరు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో 'భద్రగిరి మార్ట్'

# ప్రారంభానికి వేగంగా ఏర్పాట్లు

### శ్రీరామనవమి నాడు ప్రారంభానికి సన్నాహాలు
### ఐటీడీఏ పీఓ బి. రాహుల్





భద్రాచలం, మార్చి 13( ప్రజా ప్రతిభ)

గిరిజనుల సహజ సిద్ధమైన ఉత్పత్తులు ప్రజలకు చేరువయ్యేలా భద్రాచలంలో ప్రస్తుతం ఉన్న గిరి బజారును 'భద్రగిరి మార్ట్' గా రూపకల్పన చేసి, ఈనెల జరిగే శ్రీరామనవమి పండుగ రోజున ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ తెలిపారు. శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో త్వరలో ప్రారంభించబోయే భద్రగిరి మార్ట్ కోసం వివిధ నిత్యవసర వస్తువుల సేకరణకు నియమించబడిన అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన యూనిట్ అధికారుల వారీగా ఎస్‌హెచ్‌జీ మహిళా సంఘాలు తయారు చేస్తున్న సహజ సిద్ధమైన ముడి సరుకులు, గిరిజన రైతుల నుంచి సేకరించవలసిన బియ్యం, పప్పు ధాన్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రగిరి మార్ట్‌లో విక్రయించే ప్రతి వస్తువు నాణ్యమైనదిగా, మన్నికైనదిగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా తేనె, మిల్లెట్ బిస్కెట్లు, పప్పుధాన్యాలు, వివిధ రకాల బియ్యం వంటి నిత్యవసర సరుకులు పూర్తిగా ఆర్గానిక్ ఉత్పత్తులే ఉండాలని చెప్పారు. మొత్తం 88 ఎస్‌హెచ్‌జీ మహిళా సంఘాలు తయారు చేసే గిరిజన ఉత్పత్తులు, అడవి ఫలాలు ప్రజల్లో ప్రాచుర్యం పొందేలా చూడాలని ఆయన తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భద్రగిరి మార్ట్‌కు వ్యవసాయ శాఖ సహకారం తప్పనిసరిగా అవసరమని పేర్కొన్నారు. గిరిజన రైతులు సేంద్రియ ఎరువులతో పండించే పంటలు మధ్య దళారుల పాలు కాకుండా నేరుగా భద్రగిరి మార్ట్‌కు అమ్మేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డైరీ ఫారం ద్వారా లభించే ఆవు నెయ్యి, గేదె నెయ్యి, నాటు కోడిగుడ్లు వంటి ఉత్పత్తులు కూడా నాణ్యతగా ఉన్నవి మాత్రమే స్వీకరించనున్నట్లు తెలిపారు. సంబంధిత వివరాలను సోమవారం నాటికి ఐటీడీఏ ఉద్యానవన అధికారికి అందజేయాలని ఆదేశించారు. గిరిజన ఎస్‌హెచ్‌జీ మహిళలు మరియు రైతులకు ఆర్థికంగా చేయూత అందించడమే భద్రగిరి మార్ట్ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏఓ సున్నం రాంబాబు, ఏపీవో పవర్ వేణు, ఏసీఎంవో రమేష్, పీవీటీజీ అధికారి గనియ, డీఎంజీసీ సమ్మయ్య, డీఎస్ఓ ప్రభాకర్ రావు, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి

### - సర్పంచ్ కోర్సా చంద్రలేఖ.
### - ఉప సర్పంచ్ పువ్వాల లలితారావు.

ములకలపల్లి , మార్చి 13 , (ప్రజా ప్రతిభ):

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 8వ రోజు డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రతీ శుక్రవారం అందరూ డ్రై డే పాటించాలని పేర్కొన్నారు. శుక్రవారం రోజున రెండవ వార్డ్ అంబేద్కర్ నగర్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ స్థానికులతో మాట్లాడుతూ ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. కాలువలకు అడ్డంగా రాళ్లను పెట్టడం వల్ల నీరు నిల్వ వుంటుందని, వాటిని వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశించారు. రోడ్లు, కాలువలను రోజూ శుభ్రం చేయాలని, ఎక్కడా చెత్త కనిపించకూడదని, ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోర్సా చంద్రలేఖ, ఉపసర్పంచ్ పువ్వాల లలితారావు, సెక్రటరీ చేకూరి రవి, ఏసిడిపిఓ, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





### ప్రశాంత వాతావరణంలో

# విద్యార్థులు పరీక్షలు రాయాలి

### - పదవ తరగతి పరీక్షల కోసం ఏర్పాట్లు పూర్తి.
### - విద్యాశాఖ అధికారి సత్యనారాయణ.



ములకలపల్లి , మార్చి 13 , (ప్రజా ప్రతిభ):

మండల కేంద్రంలో మార్చి 14 నుండి జరిగే పదవ తరగతి పరీక్షల కోసం పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ అన్నారు. మండలంలో మొత్తం 301 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ములకలపల్లి హైస్కూల్ పరీక్ష కేంద్రంలో 151 మంది, గురుకుల పాఠశాల పరీక్ష కేంద్రంలో 150 మంది పరీక్షలు రాయనున్నారన్నారు. వీరిలో బాలికలు 182 మంది, పురుషులు 119 మంది పరీక్షలు రాయనున్నారని, వీరందరికీ మౌలిక వస్తువులు కల్పించడమే కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని వైద్య ఆరోగ్యశాఖ సైతం తమ సేవలు అందిస్తుందని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు శాఖ 144 సెక్షన్ విధించడం జరిగిందని, కాబట్టి విద్యార్థిని విద్యార్థులు అందరూ నిర్భయంగా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని కోరారు. అదే విధంగా విద్యార్థులందరికీ మండల విద్యాశాఖ అధికారి ఆల్ ది బెస్ట్ తెలిపారు.

# బస్ షెల్టర్‌కు మరమ్మత్తులు

### - సర్పంచ్ కోర్సా చంద్రలేఖ.
### - ఉప సర్పంచ్ పువ్వాల లలితారావు.
### - సెక్రటరీ చేకూరి రవి.



ములకలపల్లి , మార్చి 13 , (ప్రజా ప్రతిభ):

ములకలపల్లి గ్రామ పంచాయతీ ప్రధాన సెంటర్ నందు బస్ షెల్టర్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతో బస్టాండ్ లో లెవెల్లో ఉండటం వల్ల కొద్దిపాటి వర్షానికే నీరు నిల్వ ఉండటం, అదేవిధంగా ఉపయోగించు కోవడానికి వీలు లేకుండా ఉంది. శుక్రవారం రోజున నేరుగా బస్టాప్ కు వెళ్ళి పరిశీలించి మరమ్మత్తులు చేయాలని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోర్సా చంద్రలేఖ, ఉప సర్పంచ్ పువ్వాల లలితారావు, సెక్రటరీ చేకూరి రవి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బీరోలు గ్రామ అభివృద్ధికి
# రూ.29.92 కోట్లు మంత్రి పొంగులేటి

తిరుమలాయపాలెం, మార్చి 13 (ప్రజా ప్రతిభ)

తిరుమలాయపాలెం: పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం తిరుమలాయపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బీరోలు గ్రామంలో రూ.2.59 కోట్లతో బీరోలు--ఏలువారిగూడెం బీటీ రోడ్డు, రూ.64 లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు, బంధంపల్లిలో రూ.5.50 కోట్లతో దమ్మాయిగూడెం--సోలిపురం రోడ్డుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే బంధంపల్లి--అస్నాబాద్ తారు రోడ్డు, కట్టెలపాడు--బీరోలు రోడ్డు, చౌటుపల్లి--బీరోలు రోడ్డుకు కల్వర్టు, కూసుమంచి--బీరోలు రోడ్డుకు కల్వర్టు, బీరోలు--మేడేపల్లి తారు రోడ్డు, సీడీ పనులు, బీరోలు పెద్ద చెరువు మరమ్మత్తులు, అంతర్గత సీసీ రోడ్లు, అంగన్వాడి భవనం, త్రాగునీటి పనులు పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల మూడు నెలల్లో బీరోలు గ్రామ అభివృద్ధికి మొత్తం రూ.29 కోట్ల 92 లక్షలు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అనంతరం రాకాసితండా గ్రామంలోని ఆకేరు ముంపు బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ గృహాల మంజూరు పత్రాలు, మస్జిద్ కమిటీలకు రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్లను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రజా ప్రతిభ
https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha News
శనివారం
14 మార్చి 2026

# గిరిజన విద్యార్థులు ధైర్యంగా 10వ తరగతి పరీక్షలు రాయాలి

### పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు

### ఐటీడీఏ పీఓ రాహుల్ ఆదేశం

**భద్రాచలం, మార్చి 13( ప్రజా ప్రతిభ):**



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతిగృహాలు మరియు బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి గిరిజన విద్యార్థులు ఎటువంటి భయాందోళనలు లేకుండా ధైర్యంగా, ఏకాగ్రతతో పబ్లిక్ పరీక్షలు రాయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. శు క్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.శనివారం నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితానికి కీలకమైన మైలురాయి అని ఆయన తెలిపారు. పరీక్షలను ప్రశాంతంగా రాసి మంచి ఫలితాలు సాధించేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని, ప్రణాళికబద్ధంగా చదివి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న 56 ఆశ్రమ పాఠశాలలు, 21 వసతిగృహాలు, 12 గురుకులాలు, 3 బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు కలిపి మొత్తం 92 విద్యాసంస్థల్లో 3628 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. వీరిలో బాలురు 1689 మంది, బాలికలు 1939 మంది ఉన్నారని వివరించారు.విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సౌకర్యం, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. విద్యార్థులు అస్వస్థతకు గురైతే తక్షణమే వైద్య సేవలు అందించేందుకు తగిన మందులు సిద్ధంగా ఉంచాలని తెలిపారు.పరీక్షల నిర్వహణలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పగడ్బందీ చర్యలు తీసుకుని ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గిరిజన విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించి భద్రాచలం ఐటీడీఏకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ ఆయన మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## అడవులను కాపాడుకోవడం మనందరి బాధ్యత: అటవీ శాఖ అవగాహన సదస్సు




**ఆళ్ళపల్లి గుండాల మార్చ్13 ప్రజా ప్రతిభ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్ళపల్లి మండలం రాఘవపురం గ్రామ పంచాయతీ పరిధిలోని బండారిగూడెంలో అటవీ అగ్ని రక్షణ మరియు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు.?ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రేగల్ల గారు మాట్లాడుతూ.. వేసవి కాలంలో అడవుల్లో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని, చిన్న అజాగ్రత్త వల్ల అమూల్యమైన అటవీ సంపదతో పాటు వన్యప్రాణులు కూడా నశిస్తాయని హెచ్చరించారు. అడవికి నిప్పు పెట్టకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.?అనంతరం హార్టికల్చర్ విభాగం (ఖఎఖ) శాస్త్రవేత్త డాక్టర్ భరత్ గారు మాట్లాడుతూ.. అడవులపైనే ఆధారపడకుండా, రైతులు మరియు గ్రామస్థులు హార్టికల్చర్ ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధిని ఎలా పొందవచ్చో వివరించారు. కొత్త రకం సాగు పద్ధతులు, ప్రభుత్వ రాయితీలపై అవగాహన కల్పించారు.?ఈ కార్యక్రమంలో రేగల్ల రేంజ్ అటవీ సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు రాఘవపురం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అటవీ రక్షణకు తామంతా సహకరిస్తామని ఈ సందర్భంగా గ్రామస్థులు ప్రతిజ్ఞ చేశారు.

## ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్‌లో మా విద్యార్థుల ప్రతిభ

### - రాష్ట్ర, జిల్లా స్థాయిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులు






**భద్రాద్రి కొత్తగూడెం( ప్రజా ప్రతిభ ప్రతినిధి):**

ఇండియన్ బ్రిలియంట్ ఒలింపిడ్ నేషనల్ లెవెల్ అవార్డు సెరెమోనీ సందర్భంగా బుధవారం హైదరాబాద్ లో జాతీయ స్థాయి అవార్డు ప్రదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మా పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు.

మా పాఠశాల విద్యార్థి ఆర్. రాఘూ షెర్వాణి రాష్ట్ర స్థాయి టాపర్‌గా నిలిచి విశేష ప్రతిభ చాటగా, ఎం. వర్షిణి జిల్లా స్థాయి టాపర్‌గా విజయాన్ని సాధించి పాఠశాలకు గౌరవాన్ని తీసుకువచ్చారు.ఈ ఒలింపియాడ్ పరీక్ష మరియు అవార్డు కార్యక్రమం విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగడానికి మంచి అవకాశాలను కల్పిస్తుందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థుల ఈ విజయంపై పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు గర్వం వ్యక్తం చేశారు.

## మాటిచ్చి భరోసా కల్పించిన సర్పంచ్ చంద్రకళ

### గెలిపించిన ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తా

### ప్రజల ఆశీస్సులతో అఖండ మెజారిటీతో గెలిచాను

### అంగవైకల్యంతో ఉన్న దుర్గ ప్రసాద్ కు వీల్ చైర్ పంపిణీ

### పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణి చేసిన సర్పంచ్ చంద్రకళ

**బోనకల్, మార్చి 13(ప్రజా ప్రతిభ):**



కొన్ని నెలల క్రితం ఎన్నికల ప్రచారం లో చిరునోముల గ్రామం లో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని వారికి అండగా ఉంటానని మాటిచ్చి వారికి భరోసా కల్పించడమే కాకుండా ప్రజల ఆశీస్సులు, ఆదరణ తో అఖండ మెజారిటీ తో గెలిచిన సర్పంచ్ అనుమోలు చంద్రకళ , గెలిపించిన ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. అందులో బాగంగా శుక్రవారం చిరునోముల గ్రామం లో గతంలో పంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అంగవైకల్యం తో బాధపడుతున్న దొప్ప దుర్గా ప్రసాద్ కు వీల్ చైర్ ను అందిశీచి,వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.. అదేవిధంగా పదో తరగతి విద్యార్థులకు సర్పంచ్ అనుమోలు చంద్రకళ పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ నిమ్మతోట రఘు, వార్డు సభ్యురాలు పట్టా సుజాత, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గూడా నర్సయ్య శాస్త్రి, కాంగ్రెస్ యువజన నాయకులు, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వెలుగుమట్ల భూదాన్ భూముల్లో మౌళిక వసతుల పనులకు శ్రీకారం

### భూదాన్ ప్లాట్లలో విద్యుత్, త్రాగునీటి సరఫరా ఏర్పాట్లు

### లబ్ధిదారులకు సౌకర్యవంతమైన నివాస వాతావరణం లక్ష్యం

### మోడల్ కాలనీగా తీర్చిదిద్దే లక్ష్యంతో యుద్ధప్రాతిపదికన పనులు

**ఖమ్మం, బ్యూరోమార్చి - 13 ప్రజా ప్రతిభ**



ఖమ్మం నగరం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో లబ్ధిదారులకు కేటాయించిన ప్లాట్లలో మౌళిక వసతుల అభివృద్ధి పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం గృహ స్థలాలు పొందిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన సదుపాయాలను కల్పించే దిశగా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది.ఇందులో భాగంగా ప్లాట్లలో విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ లైన్ల ఏర్పాటుతో పాటు త్రాగునీటి సరఫరా కోసం పైపులైన్ పనులు ప్రారంభించారు. ఇంటింటికి నల్లా లు ఏర్పాటుచేసి, శుద్ధమైన త్రాగునీరు అందించనున్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఈ పనులను కొనసాగిస్తున్నారు.ఈ ప్రాంతంలో నివసించబోయే లబ్ధిదారులకు అవసరమైన అన్ని మౌళిక వసతులను దశలవారీగా అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో వెలుగుమట్ల భూదాన్ భూముల్లో అర్హులైన 311 మంది నిరుపేదలకు ఈనెల 11న రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి లు ఇళ్ళ స్థలాల పట్టాలతో పాటు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు పత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ నెల 12న 38 మంది లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేసుకోగా, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని, వెలుగుమట్ల ఒక అందమైన కాలనీగా, రాష్ట్రంలోనే మోడల్ కాలనీగా అన్ని వసతులు ఏర్పాటు చేయనున్నట్లు, ఆ దిశగా పనులు వెంటనే ప్రారంభించనున్నట్లు హామీ ఇచ్చారు.మిగతా లబ్ధిదారులందరూ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు. విద్యుత్, త్రాగునీటి, పిల్లల చదువులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాల వంటి మౌళిక సదుపాయాలను ప్రాధాన్యతగా కల్పించనున్నారు. పనులను పూర్తి నాణ్యతతో, త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు.






# మార్చి చివరి నాటికి లక్ష ఇందిరమ్మ ఇండ్లు పూర్తి....

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు


### కామేపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి



**ఖమ్మం బ్యూరో, మార్చి-13 ప్రజా ప్రతిభ**

మార్చి చివరి నాటికి రాష్ట్రంలో లక్ష ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం కామేపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.జాస్తిపల్లి గ్రామంలో 3 కోట్ల 15 లక్షలతో జాస్తిపల్లి నుండి కెప్టెన్ బంజర రోడ్డు వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, లాల్యతండ గ్రామంలో 3 కోట్ల 33 లక్షలతో లాల్యతండ ఆర్ అండ్ బి రోడ్డు నుండి జగన్నాథ తండ వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, ఊటుకూరు గ్రామంలో ముత్యాలంపాడు గుడి నుండి శ్మశాన వాటిక వరకు కోటి 80 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, తాళ్ళగూడెంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి డోర్నకల్ ఆర్ అండ్ బి రోడ్డు వయా టేకులతండ, పింజరిమడుగు, పాతలింగల మీదుగా 4 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు.దీంతో పాటు ముచ్చర్ల, పింజరమడుగు గ్రామాల్లో నిర్మించిన రెండు పడక గదుల నిర్మాణాలను ప్రారంభించి, లబ్ధిదారులకు ఇళ్ల పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత పాలకులు వైఎస్సార్ హయాంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్లను అవహేళన చేస్తూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు నిర్మిస్తామని హామి ఇచ్చి 2 పర్యాయాలు అధికారంలోకి వచ్చి ఇండ్లు కట్టకుండా మోసం చేశారని మంత్రి మండిపడ్డారు. ముచ్చర్ల, పింజరమడుగు గ్రామాల్లో గత ప్రభుత్వం అసంపూర్తిగా ఉంచిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసామని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఇండ్లు కూడా నిర్మించలేదని, తాము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. మార్చి చివరి నాటికి రాష్ట్రంలో లక్ష ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేస్తున్నామని మంత్రి ప్రకటించారు. రాబోయే ఏప్రిల్ నెలలో మరో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని తెలిపారు. పేదింటి మహిళలు ఇబ్బంది పడవద్దని ప్రభుత్వం సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే కోరిన రోడ్డు ఏప్రిల్ నెలలో మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఊటుకూరు గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి వర్షాకాలం నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. లిఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం మంజూరు చేసి అసంపూర్తిగా ఉంచిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయాలని మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి ఇక్కడ ఉన్న విద్యుత్ సమస్య, ఇతర మౌళిక వసతుల సమస్యలు పరిష్కరించామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

## అభివృద్ధి కార్యక్రమాల

## పారంభోత్సవంలోమంత్రి పొంగులేటిశ్రీనివాసరెడ్డి

ఖమ్మం బ్యూరో మార్చి 13 ప్రజా ప్రతిభ





కామేపల్లి మండలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమశీ మరియు బీటీ రోడ్డు ప్రారంభోత్సవాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమాల లాంటి పలు అభివృద్ధి కార్యక్రమాలలో శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రధాన అనుచరుడు,మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో పండితాపురం పశువుల సంత నుండి మధ్యాహ్నం 12 గంటలకు భారీ బైక్ ర్యాలీ జరిగింది. మొదట మల్లిబాబు యాదవ్ ఇంటిలో ఏర్పాటుచేసిన తేనెటీ విందు కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, రాం రెడ్డి చరణ్ రెడ్డి, షేక్ పతే మహమ్మద్, ధనియాకుల హనుమంతరావు,గింజల నర్సిరెడ్డితో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఇందిరమ్మ రాజ్యంలో పేదలను గుర్తించి వారి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాన్ని చూసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని, ప్రతి పేదవాడికి పథకాలు అందేటంతవరకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటానని, ఇచ్చిన మాట తప్పుకోవడం జరగదని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ధరావత్ అనురాధ, రాశీ రెడ్డి జగన్నాథ్ రెడ్డి ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, ధరావత్ లాలు నాయక్, ఎస్.కె రబ్బానీ పాషా గుజ్జర్లపూడి రాంబాబు తోటకూరి శివయ్య, విట్టా శీను, చింటూ, పరిమిశెట్టి సాంబయ్య గుగులోతు రవి జక్కంపూడి వెంకటేశ్వర్లు, మేకల లక్ష్మీనారాయణ, పాటిబండ్ల ప్రసాద్ బాదావత్ నాగరాజు చల్ల మల్లయ్య బండి ఎల్లయ్య, బండి ఉపేందర్ దేరంగుల తిరపయ్య, జన్నారపు లింగయ్య,శీలం పుల్లయ్య దనియాకుల మాధవరావు మొగిలి శ్రీను, అయితన బోయిన విట్టల్ రావు, ఇమ్మడి రామనాథం గోపిరెడ్డి, ఏపూరి మల్లయ్య బొడ్డు లక్ష్మీనారాయణ, కోలా వెంకటేశ్వర్లు రాందాస్, గబ్రు నాయక్, కొమ్మినేని శ్రీనివాసరావు, మద్దినేని రమేష్ బాబు, మంద నాగేశ్వరరావు, నల్లమోతు లక్ష్మయ్య, అధికారులు సర్పంచులు అనధికారులు, మాజీ ఎంపీటీసీ లు, ప్రజాప్రతినిధులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక, రేషన్ బియ్యాన్ని తరలిస్తే కఠిన చర్యలు

## వైరా ఏసీపీ సాదుల సారంగపాణి

బోనకల్, మార్చి 13 (ప్రజా ప్రతిభ):

అక్రమ ఇసుక రవాణా చేపట్టిన, ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని విక్రయించిన అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వైరా ఏసిపి సాదుల సారంగపాణి అన్నారు.

ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఇసుక రవాణా చేయాలని, అలాకాకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే ఇసుక ట్రాక్టర్ల పై, యజమానులపై, డ్రైవర్లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. బోనకల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన హెచ్ పి పెట్రోల్ బంక వద్ద శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన ఇసుక అక్రమ రవాణా, పిడిఎస్ బియ్యం చెక్ పోస్ట్ ను ఆయన పరిశీలించారు. చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటు చేయవలసిన మౌలిక వసతులు తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన వివరించారు. అనంతరం ఆంధ్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను ఆయన సందర్శించారు. ఆ సమయానికి ఆంధ్ర ప్రాంత సరిహద్దు చెక్ పోస్ట్ లో ఆంధ్ర ప్రాంత పోలీసులు చెక్ పోస్ట్ మూసివేసి ఎవరు లేకపోవడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆంధ్ర ప్రాంతం నుంచి బోనకల్ మీదుగా తెలంగాణ ప్రాంతంలోకి పెద్ద ఎత్తున అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని దీనిని పూర్తిగా అరికట్టడానికి ఈ చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ చెక్ పోస్ట్ ను పోలీసులు 24 గంటల పాటు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఆంధ్ర ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున కొంతమంది తెలంగాణ ప్రాంతంలోకి వచ్చి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దానిని కూడా పూర్తిగా నిరోధించనున్నట్లు ఆయన తెలిపారు. రేషన్ బియ్యాన్ని ఎవరు అమ్మ కూడదు, కొనకూడదని ఆయన సూచించారు. రాష్ డ్రైవింగ్ చేసిన, త్రిబుల్ రైడింగ్ డ్రైవింగ్ చేసిన, లైసెన్స్, ఆర్ సి, హెల్మెట్ లేకుండా రోడ్డుపై వాహనాలు నడిపిన అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైరా సబ్ డివిజన్ పరిధిలోని గంజాయి తాగిన, అమ్మకాలు జరిపిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానికులు సమాచారం ఉంటే తమకు వెంటనే అందించాలని కోరారు. ఇసుక అక్రమ రవాణా జరిగే సమాచారాన్ని ప్రజలు ఇస్తే సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషం అందజేస్తామని తెలిపారు.అయితే ముందుగా ఇసుక రవాణా చేసే వారితో అవగాహన సమావేశం ఏర్పాటు చేసి వారికి తగిన సూచనలు ఇస్తామని తెలిపారు. ఆ తర్వాత ఇసుక అక్రమ రవాణా జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆంధ్ర ప్రాంతం వారు చెక్ పోస్ట్ వద్ద నిర్మించిన విధంగా తెలంగాణ సరిహద్దు ప్రాంతంలోనూ గదిని నిర్మిస్తామని తెలిపారు. ఇందుకు అవసరమైన అని చర్యలు తీసుకోవాలని ఎస్సై పొదిలి వెంకన్నకు సూచించారు. ఆయన వెంట మధిర రూరల్ సీఐ దొంగరి మధు, ఎస్సై పొదిలి వెంకన్న , పోలీస్ సిబ్బంది ఉన్నారు.




# ఐటీసీ సేవలు అభినందనీయం

## ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

## ఐటిసి బంధన్ సంస్థ లబ్ధిదారులకు చేయూత

భద్రాద్రి కొత్తగూడెం:( ప్రజా ప్రతిభ ప్రతినిధి);




భద్రాచలం మండలంలో ఐటిసి బంధన్ సంస్థ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో గురువారం ఐటీసీ బంధన్ సంస్థ వారు మహిళా ఆధారిత కుటుంబాలకు సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఐటిసి బంధన్ సంస్థ నుండి లబ్ధి పొందిన నిరుపేద ఒంటరి మహిళలు ఏ విధంగా వ్యాపారంలో అభివృద్ధి చెందాలో వివరించారు. చేయూతను అందిస్తున్న ఐటీసీ బంధన్ సంస్థకు కృతజ్ఞత తెలియజేశారు. జీవన ఉపాధి కొరకు వారి నుండి ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా వారి కుటుంబానికి చేదుడు వాదుడుగా ఉంటూ వ్యాపారంకి ఐటీసీ కంపెనీ డబ్బులతో పేద కుటుంబాలకు వ్యాపారం పెటించి వ్యాపారం ఎలా చేయాలి అని నేర్పించి ఎవరికి ఏ వ్యాపారం కావాలో అడిగి తెలుసుకుని వారికీ నచ్చిన వ్యాపారాన్ని ఐటిసి సంస్థ నుండి వారికీ ఇప్పించడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ఉన్న పోస్టల్ డిపార్ట్మెంట్లో ఎకౌంటు ఓపెన్ చేపించి వారి పేరు మీద డబ్బులు దాచుకునే విధంగా పోస్టల్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి వారికి ఎకౌంటు బుక్కులు ఇప్పించారు. వారికీ ఇన్సూరెన్స్ సౌకర్యం సైతం కల్పించారు. ఐకేపీ ఏపీఎం త్రిగున మాట్లాడుతూ ఐటిసి బంధన్ సంస్థ వారు మహిళా ఆధారిత కుటుంబాలకు ఆర్థిక అభివృద్ధి కొరకు సరుకులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఫ్యాన్సీ కిరాణా హోటల్ బట్టల వ్యాపారం, కూరగాయలు బండ్లు పండ్ల వ్యాపారం కుట్టు మిషన్ వంటి సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఐటిసి బంధన్ సంస్థ వారు ఇంతటి మంచి కార్యక్రమాన్ని 2015 నుండి భద్రాచలం మండలంలోని చుట్టూ ప్రక్కన గ్రామాలలో సుమారు 3000 మంది నిరుపేద ఒంటరి, వితంతు మహిళలకు ధైర్యం కల్పిస్తూ వారి జీవన ఉపాధికి ఆర్థికంగా సహాయం చేస్తున్న ఆ యొక్క సంస్థవారు ప్రతి వారం లబ్ధిదారుల వద్దకు వెళ్లి వారు చేస్తున్న వృత్తి, కుట్టు మిషన్లు కిరాణా షాపు, కూరగాయలు, ఫ్యాన్సీ ,వివిధ రకాల షాపులను వారే తనిఖీ చేస్తూ స్వతహాగా వారి కాళ్లపై వారు నిలబడే విధంగా ఒక్కొక్క లబ్ధిదారులకు 13000 చొప్పున రుణ సౌకర్యం కల్పించారు. ఈ సంస్థ అంచలంచెలుగా మరి ఎంతో ముందుకు నడవాలని నిరుపేద ఒంటరి వితంతు మహిళలకు మరెన్నో కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించాలని ఆ సంస్థను కోరారు. అదే విధంగా బంధన్ సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐటిసి పి.ఎస్.పి.డి చెంగల రావు, ఎం ఎస్ కె ప్రోగామ్ మేనేజర్ జైప్రకాష్, ఆఫీసర్ గీత ప్రవళికా, బంధన్ సంస్థ సభ్యులు ఉత్తమ్ మార్జిట్, నాగరాజు, వెంకటేశ్వర్లు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా ముస్లిం

# కుటుంబాలకు తోపాల పంపిణీ



తిరుమలాయపాలెం, మార్చి 13 (ప్రజా ప్రతిభ)

తిరుమలాయపాలెం మండలంలోని జింకలగూడెం గ్రామంలో ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోపాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై ముస్లిం సోదర సోదరీమణులకు తోపాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రంజాన్ పండుగ త్యాగం, సేవా భావం, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పరస్పర ప్రేమాభిమానాలతో పండుగలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మసీదు కమిటీలకు ఎంపీడీవో సిలార్ సాహెబ్ రంజాన్ తోపాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మసీదు కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# కన్నోజు రవీంద్రబాబు జ్ఞాపకార్థం

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్,

## అంగన్వాడి పిల్లలకు పలకలు పంపిణీ





తిరుమలాయపాలెం, మార్చి 13 (ప్రజా ప్రతిభ)

తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సందర్భంగా ఉపయోగపడే పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్స్, స్కేల్స్ పంపిణీ చేశారు. మండల పరిధిలోని వెదుళ్ల చెరువు గ్రామానికి చెందిన తిరుమలాయపాలెం భవాని హోటల్ అధినేత కీర్తిశేషులు కన్నోజు రవీంద్రబాబు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కన్నోజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని అంగన్వాడి వన్ సెంటర్లో చిన్నారులకు పలకలు, బలపాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్నోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు బోర్డు పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయకుమారి, అంగన్వాడి టీచర్ ఇప్పల గీత, ఉపాధ్యాయులు చీమ రామకృష్ణ, విద్యార్థులు మరియు నిర్వాహకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

## మోటమర్రి గ్రామ సర్పంచ్ మర్రి సురేష్

## మండల, జిల్లా స్థాయిలో మోటమర్రి పాఠశాలను ఆదర్శంగా నిలపాలి

## పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోవెల్ కుమార్

## విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలి

## ఏపీసి చైర్మన్ నండ్రు సునీత

బోనకల్, మార్చి 13 (ప్రజా ప్రతిభ):



మండల పరిధిలోని మోటమర్రి ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల రాయబోయే విద్యార్థిని విద్యార్థులకు గ్రామ సర్పంచ్ మర్రి సురేష్ , గ్రామ పంచాయతీ సెక్రటరీ భూక్య . రాకేష్ శుక్రవారం సంయుక్తంగా పరీక్షా సామాగ్రిని అందజేశారు. ప్రతి విద్యార్థికి పరీక్ష పాడ్, పెన్ను, పెన్సిల్, షార్ప్నర్, స్కేల్స్, స్వీట్స్ అందజేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ మరి సురేష్ మాట్లాడుతూ... విద్యార్థులు అందరూ మంచిగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, గ్రామానికి, కన్న తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని, దీవిస్తూ పిల్లల కు శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోవెల్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులంతా చక్కటి క్రమశిక్షణతో, నిర్భయంగా ఈ పరీక్షలో తమ యొక్క ప్రతిభను చూపి తల్లిదండ్రులకు గ్రామానికి ఉపాధ్యాయులకు మంచి పేరుకు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ మండల, జిల్లా స్థాయిలోమోటమర్రిపాఠశాలను ఆదర్శంగా నిలబెట్టాలని సూచించారు. ఏ పీ సి చైర్మన్ నండ్రు సునీత మాట్లాడుతూ.. విద్యార్థులంతా 100% ఉత్తీర్ణత సాధించి మండలంలో ప్రథమ స్థానంలో ఉండాలని పిల్లలు కి శుభాకాంక్షలు అందిస్తూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నారాయణ, కొమ్ము శ్రీనివాసరావు, వీరన్న , బంగారయ్య , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బస్టాండ్ వద్ద అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలి

## దొడ్డి దారిన నిర్మాణాల వల్ల ప్రజలకు అవస్థలు

## ప్రమాదాల సైతం చోటు చేసుకుంటున్నాయి

## మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి

## సమస్య తీవ్రతపై అధికారులకు వినతి పత్రం



**భద్రాద్రి కొత్తగూడెం: ( ప్రజా ప్రతిభ ప్రతినిధి):**


కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని ఆర్టీసీ బస్టాండుకు ఇరువైపులా ఉన్న అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని డిమాండ్ చేస్తూ రైటర్ బస్తి గొల్లగూడెం ఏరియాకు చెందిన కొందరు సంబంధిత అధికారులకు వినతిపత్రం అందించారు. అక్రమ నిర్మాణాల వల్ల ప్రయాణికులకు ప్రజలకు ఇబ్బందికరంగా మారడంతో పాటు ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలో సమస్యపై కొందరు ఫిర్యాదు చేస్తే అధికారులు స్పందించి కొన్ని నిర్మాణాలను తొలగించారని మరల అదే ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు చేపట్టడం జరిగిందని కొందరు సామాజిక కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ ప్రధాన ముఖద్వారం వద్ద సమస్య తీవ్రంగా ఉందని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా చిల్డ్రన్ పార్క్ వద్ద కూడా అక్రమ నిర్మాణాలు జరిగి ఉన్నాయని వాటిని సైతం తొలగించాలని సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

# నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం

## -ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతి

## -పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

**బూర్గంపహాడ్, మార్చి 13, ప్రజా ప్రతిభ;**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలో నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. బూర్గం పహాడ్ మండల కేంద్రంలో పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాశాఖ అధికారి ఎదుసింహరాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. మొత్తం 4పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో 170 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 170 మంది విద్యార్థులు, టి ఎస్ ఆర్ ఎస్ గురుకుల పాఠశాలలు 170 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉప్పుసాక ఆశ్రమ పాఠశాల విద్యార్థులు130 మంది విద్యార్థులు అదే పాఠశాలలో పరీక్ష రాయనున్నారు. ఇప్పటికే పరీక్షా కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి తెలిపారు. ప్రధమ చికిత్స కేంద్రాలతో పాటు మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని తెలియజేశారు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. 4 సూపరిండెంట్లు 4డి ఓ లు 36 మంది ఇన్విజిలేటర్లు ఆయా సెంటర్లలో సిట్టింగ్ స్క్వాడ్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లు పర్యవేక్షించనున్నారని తెలియజేశారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు తెలంగాణ ప్రభుత్వం 5 నిమిషాలు ఆలస్యం అయినా అనుమతి ఇవ్వడంతో విద్యార్థులు కు 9:35 నిమిషాల వరకు అనుమతి ఉంటుందని పేర్కొన్నారు.

# మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

## - ఎమ్మెల్యే జారె ఆది నారాయణ






**ములకలపల్లి , మార్చి 13, (ప్రజా ప్రతిభ):**

మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మండలంలోని రాచన్నగూడెం గ్రామంలో సుమారు 26 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబడనున్న సీసీ రోడ్లు, స్వయం సహాయక సంఘాల కోసం కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మూకమామిడి గ్రామపంచాయతీకి నూతనంగా 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. అదే విధంగా ములకలపల్లి మండల కేంద్రంలోని రైతువేదికలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరీమణులకు ప్రభుత్వం అందజేస్తున్న రంజాన్ కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మార్వో భాగ్యలక్ష్మి , ఎంపీడీవో రామారావు, ఎంపీఓ రమేష్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వరప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్, మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు, సర్పంచులు కారం సుధీర్, మడకం విజయ, కల్లూరి కిషోర్, కోర్స ఆదిలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వలస గుత్తి కోయ గ్రామాలకు

# పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

## భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

## గ్రామాల్లో మెగా ఉచిత వైద్య శిబిరం

**భద్రాద్రి కొత్తగూడెం( ప్రజా ప్రతిభ ప్రతినిధి ):**

జిల్లాలోని వలస గుత్తి కోయ గ్రామాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అన్నారు. కరకగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని వలస గుత్తికోయ గ్రామాలైన నీలాద్రిపేటగండి, అశ్వాపురంపాడు ప్రజలకు శుక్రవారం ఏర్పాటు చేసిన సోలార్ వీధి దీపాలు, ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వలస గుత్తి కోయ గ్రామాలకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. వలస ఆదివాసి ప్రజల సంక్షేమం అభివృద్ధి కొరకు నిత్యం కృషి చేస్తున్నామని తెలియజేశారు. విద్య వైద్యం రవాణా సౌకర్యాలను వారికి కల్పించేందుకు అన్ని శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ వారికి కూడా మెరుగైన జీవితాన్ని అందించడానికి ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులందరూ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలన్నింటిని కూడా వారికి అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు తమ గ్రామాల్లోకి ప్రవేశిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు చీరలు, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. యువతకు టీ-షర్ట్స్ తో పాటు వాలీబాల్ కిట్లను అందజేశారు. స్కూల్ పిల్లలకు స్కూల్ బ్యాగులు, నోటుబుక్స్ తో పాటు సోలార్ స్టడీ ల్యాంప్స్ ను అందజేశారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న గ్రామస్తులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గ్రామాలలో ప్రజలకు సేవాలందించిన వైద్య బృందానికి ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తమ గ్రామంలో సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేసినందులకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసి పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు సురేష్, పి.వి.ఎన్ రావు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి..

## మాజీ ఎమ్మెల్యే మెచ్చ

## లైఫ్ కేర్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు

## హాస్పటల్ ను ప్రారంభించిన మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు



**అశ్వారావుపేట, మార్చి 13 (ప్రజా ప్రతిభ) :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక గుర్రాల చెరువు రోడ్ లో నూతనంగా లైఫ్ కేర్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ జూపల్లి రమేష్ బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రతి ఒక్క పేదవారికి మెరుగైన వైద్యం అందుబాటులో ఉండేలాగా చూడాలని ఆయన వివరించారు.వీరితోపాటు పలువురు వార్డు కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**మాజీ ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరరావు**

అశ్వారావుపేట పట్టణ పరిధిలోని గుర్రాలు చెరువు రోడ్డు లో లైఫ్ కేర్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు స్థానిక బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెచ్చ నాగేశ్వరరావుని డాక్టర్ వీర్ల శ్రీనాథ్ శాలువాతో సత్కరించారు. అనంతరం మెచ్చ మాట్లాడుతూ ఈ ప్రాంతానికి కావాల్సిన వైద్య సదుపాయాలు ప్రతి ఒక్కటి అందుబాటులో ఉండాలని కోరారు. గిరిజన ప్రాంతాలకు మెరుగైన వైద్యం అందించే దిశగా పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సీతారామస్వామి, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, 14వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ భూక్య ఉదయ జ్యోతి, భూక్య ప్రసాద్, సంకా ప్రసాద్, మోహన్ రెడ్డి, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, గోవింద్, వేదాంతపురం మాజీ సర్పంచ్ ప్రసాద్, గొడపర్తి వెంకటేశ్వరరావు, నవీన్, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# గెలువు మార్పుకు నాంది పలకాలి

## - సమాజ వికాసం కోసం ప్రజా ప్రతినిధులు పనిచేయాలి

## - శిక్షణా తరగతుల్లో ప్రొఫెసర్ కోదండరామ్

**భద్రాద్రి కొత్తగూడెం ( ప్రజా ప్రతిభ ప్రతినిధి ):**

ప్రజాస్వామిక పద్ధతుల్లో సాధించిన గెలుపు సమాజ మార్పుకు నాంది పలకాలని ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. రాజ్యాంగానికి లోబడి జవాబుదారీ పాలనను అందిస్తూ ప్రజల హక్కులను రక్షించడంతో పాటు పేదరిక నిర్మూలనకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భారతకమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పక్షాన గెలుపొందిన కార్పోరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్లు, ఉపసర్పంచుల రెండు రోజుల రాష్ట్రస్థాయి శిక్షణా శిబిరం పాల్వంచ సుగుణా గార్డెన్స్లో శుక్రవారం ప్రారంభమైంది. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ గణేష్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన శిక్షణా తరగతుల్లో కోదండ రామ్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు ముఖ్యంగా కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులకు రాజకీయ దృక్పదంతో పాటు ప్రత్యేక లక్ష్యం ఉండాలని, కమ్యూనిస్టు ప్రజాప్రతినిధుల పనితీరు ఉద్యమాన్ని నిలబెట్టాలని సూచించారు. ఒకప్పుడు ప్రజాప్రభుత్వాలు ఉండేవి కావని దేవుని అనుగ్రహం ఉన్న వారు మాత్రమే పాలకులు అవుతారని నమ్మేవారని కానీ రానురానూ వచ్చిన మార్పుతో దేవునితో సంబంధం లేని మానవతా వాదంతో ఒక వ్యవస్థ రూపుదిద్దుకుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం పనిచేసే విధంగా స్థానిక ప్రభుత్వాలు రూపుదిద్దుకున్నాయని కోదడం రామ్ తెలిపారు. మనల్ని మనమేపరిష్కారం కోసం పనిచేసే విధంగా స్థానిక ప్రభుత్వాలు రూపుదిద్దుకున్నాయని కోదడం రామ్ తెలిపారు. మనల్ని మనమే పరిపాలించుకునే విధానంతోపాటు అధికారమార్పిడి కూడా ప్రారంభమైందన్నారు. ఓట్లు వేసే అధికారం రావడం, అన్నింటికీ మించి సర్వజనీన వయోజన ఓటు హక్కుతో మార్పులు ప్రారంభమయ్యాయని ఆయన తెలిపారు. రాజ్యాంగానికి లోబడి పాలన జవాబుదారీతనంతో కూడిందై ఉండాలన్నారు. కీలక నిర్ణయాల్లో ప్రజలకు భాగస్వామ్యం కల్పిచండం ద్వారా ఓ మంచిపాలన అందించొచ్చని ఆయన సూచించారు. ప్రజలను భాగస్వామ్యం చేసే ప్రక్రియలో భాగంగానే కేంద్ర రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయయన్నారు. 1992వ సం.లో వచ్చిన 73,74 రాజ్యాంగ సవరణ స్థానిక సంస్థలకు కొత్త అధికారాలను తీసుకొచ్చిందని నేరుగా నిధులు రావడంతో పాటు ఎన్నికల నిర్వహణ తప్పని సరైందని ఆయన తెలిపారు. గ్రామ పంచాయితీల్లో వ్యత్యాసాలు లేనివిధంగా అందరికీ సమాన హక్కులు కల్పించేందుకు కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. మార్పు తధ్యమని, 1965వ సం. తర్వాత రైతాంగ ఉధ్యమాల ఫలితంగా ప్రశ్నించే తత్వం ప్రారంభమైందని తెలిపారు. స్థానికంగా ఎన్నికైన వారు అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించాలని ప్రధానంగా నిధుల వినియోగంలో పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పుకు కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని అటువంటి రాజకీయాలను ప్రోత్సహించాలన్నారు. నిధులు విధులకు చైతన్యం తోడైతేని సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని తద్వారా స్థానిక సంస్థలు బలోపేతం అవుతాయన్నారు.

**రాజకీయాలే సమస్యగా మారాయి...**

రాజకీయమంటే సమాజ సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించడమని, కానీ ఇప్పుడు రాజకీయమే ఒక సమస్యగా మారిందని ప్రొఫెసర్ హరగోపాల్ తెలిపారు. సిపిఐ ప్రజాప్రతినిధుల శిక్షణా తరగతుల్లో హర గోపాల్ మాట్లాడుతూ ఎన్నికల్లో డబ్బు ప్రాధాన్యత పెరగడం నైతికత లోపించడం తదితర కారణాలతో రాజకీయాలు కలుషితమయ్యాయని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో అధికారం అంటే సమాజం నుంచి పొందడం అని, అలాంటి అధికారాన్ని సమాజాభివృద్ధికి, ప్రజల జీవన విధానంలో మార్పుకు దోహదపడేలా కృషి జరగాలన్నారు. చైతన్యం ద్వారా మార్పు వస్తుందని మార్క్స్ చెప్పినట్లుగా సమాజం నిరంతరం మారుతూ ఉంటుందని ఆయన తెలిపారు. మానవసంబంధాల్లో మార్పులు త్వరిత గతిన సంభవిస్తున్నా యని, ఒకరిపై ఒకరికి నమ్మకం లేకపోవడంతో మానవ సంబంధాలు బలహీన పడి ఒక ప్రశ్నగా మారుతు న్నాయన్నారు. ముందుగా మనిషి పరిపూర్ణ మానవునిగా ఎదగడమే గొప్ప మార్పు అని హరగోపాల్ స్పష్టం చేశారు. మనిషి సృష్టించిన సంపద సృష్టించిన వానికి దక్కడం లేదని వేర్వేరు వ్యక్తుల వద్ద అది కేంద్రీకృతమవు తోందన్నారు. బలప్రయోగం రాజ్యాంగ లక్షణం అని తెలిపారు. నమాజ మార్పు చైతన్యవంతమైన మనిషితో సమక్రమ మార్గంలో జరుగుతుందని హరగోపాల్ తెలిపారు. ఇప్పుడు స్వార్థమే మనిషిని నడుపుతోందని మానవ సంబంధాలు మానవీయంగా మారకపోతే మరింత ప్రమాదమన్నారు. కమ్యూనిస్టు ప్రతినిధుల ద్వారానే సమాజ మార్పు త్వరిత గతిన సాధ్యమవుతుందని హరగోపాల్ తెలిపారు. కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులకు అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు పార్టీ గౌరవాన్ని ఇనుమడింప జేయాల్సిన బాధ్యత ఉందన్నారు. మౌళిక వసతుల కల్పన, ముఖ్యమంగా విద్యావైద్యం, తాగునీరు తదితర విషయాలకు ప్రాధాన్యతనిచ్చి మన తర్వాత కూడా కమ్యూనిస్టు ప్రజాప్రతినిధుల పాలనే బాగుందనిపించేలా పాలన సాగాలన్నారు. ఈ శిక్షణ తరగతుల ను స్థానిక శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రారంభించగా, సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కే నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, మేయర్ మూడ్ గణేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బెడవాడ వెంకటేశ్వర్లు, ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, కర్రె బిక్షపతి, ప్రముఖ వైద్యులు సూర్యదేవర రామ్మోహన్ రావు, రిటైర్డ్ ప్రినిస్పల్ సిద్దులు తదితరులు పాల్గొన్నారు. మునిగడప పద్మ, ఉమ, వాసిరెడ్డి మురళీ తదితరులు స్టీరింగ్ కమిటీగా వ్యవహరించారు.



# ప్రజలకు చిత్తశుద్ధితో వైద్య సేవలు అందించాలి

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అంకిత్





**భద్రాద్రి కొత్తగూడెం ( ప్రజా ప్రతిభ ప్రతినిధి ):**

కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు సౌకర్యాలు వైద్య సిబ్బంది పనితీరు ఔషధాల లభ్యత పరిశుభ్రత తదితర అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని ఔషధాల నిల్వ గదిని సందర్శించి అక్కడ నిల్వ ఉంచిన మందుల స్టాక్‌ను పరిశీలించారు. మందులపై ఉన్న ఎక్స్‌పైరీ తేదీలను స్వయంగా తనిఖీ చేసి గడువు ముగిసిన మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోగులకు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అవసరమైన అన్ని రకాల మందులు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం అవుట్ పేషంట్ విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద ఏర్పాటు చేసిన క్యూ లైన్లను పరిశీలించారు. ప్రతిరోజు ఆసుపత్రికి ఎంతమంది ఓపి రోగులు వస్తున్నారు అనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోగులు ఎక్కువసేపు వేచి ఉండకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఓపి విభాగంలో క్యూ లైన్లో ఉన్న రోగులతో కలెక్టర్ మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆసుపత్రి అధికారుల దృష్టికి తీసుకురావాలని రోగులకు సూచించారు.ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సమయానికి వైద్య సేవలు అందేలా వైద్యులు సిబ్బంది పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని ఔషధాల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో సూపర్డెంట్ డాక్టర్ రమేష్, ఆర్ సి ఓ డాక్టర్ చైతన్య, వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాల దిశగా అధికార యంత్రాంగం అలర్ట్

## ఘాట్ల నిర్మాణం, రోడ్ల అభివృద్ధిపై కలెక్టర్ సమీక్ష





**భద్రాచలం మార్చి 13 ( ప్రజా ప్రతిభ)**

వచ్చే సంవత్సరం జరగబోయే గోదావరి పుష్కరాలకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న గోదావరి ఘాట్లను మరమ్మతులు చేసి, అవసరమైన చోట కొత్తగా ఘాట్లు నిర్మించి అవి నాణ్యతతో పదికాలాలపాటు ఉండేలా, ముఖ్యంగా గోదావరి వరదలకు కొట్టుకుపోకుండా నిర్మాణం చేపట్టాలని సూచించారు.శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సబ్ కలెక్టర్ ఛాంబర్‌లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్టలతో కలిసి గోదావరి పుష్కరాలకు చేపట్టవలసిన కార్యాచరణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ వాజేడు -- వెంకటాపురం మధ్యలో ఉన్న సుబ్బంపేటలో ప్రత్యేక గోదావరి ఘాట్లు నిర్మించాలని, అలాగే మల్లేపల్లి గ్రామంలో ఘాట్లతో పాటు పురాతన దేవాలయాలను పూర్వ వైభవంతో అభివృద్ధి చేయాలని సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులు ఆ దేవాలయాలను తప్పనిసరిగా సందర్శించే అవకాశముందని పేర్కొన్నారు.దీనిపై స్పందించిన కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఘాట్లను మరమ్మతులు చేయించడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో కొత్త ఘాట్లు నిర్మించేందుకు అధికారులు నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఘాట్ల నిర్మాణంతో పాటు రోడ్లను మరమ్మతులు చేసి కొత్త రోడ్ల నిర్మాణం కూడా చేపడతామని తెలిపారు. సారపాక బ్రిడ్జి పక్కన గోదావరి ఘాట్ నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపనున్నట్లు వెల్లడించారు.పుష్కరాల సందర్భంగా భద్రాచలం పట్టణానికి వచ్చే అన్ని మార్గాల్లో విద్యుత్ దీపాల అలంకరణ ఏర్పాటు చేస్తామని, శానిటేషన్ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం ఉన్న గోదావరి కరకట్ట ఎత్తును కూడా పెంచుతున్నామని తెలిపారు.అనంతరం గోదావరి కరకట్ట పక్కన ఉన్న డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన కలెక్టర్, సుందరయ్య నగర్ మరియు ముదిరాజ్ బజార్ ప్రజల కోరిక మేరకు అక్కడ చెత్త వేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైనా చెత్త వేస్తే జరిమానా విధించే విధంగా చర్యలు చేపడతామని హెచ్చరించారు.తర్వాత శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణం జరిగే మిథిలా స్టేడియంను పరిశీలించి, కల్యాణానికి వచ్చే వీఐపీలు మరియు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి.ఈ వెంకటేశ్వర్, ఆర్ అండ్ బి ఈ.ఈ నాగేశ్వరరావు, సిపిఓ సంజీవరావు, ఏఈ వెంకటేశ్వర్లు, డి.ఈ రవీందర్, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐ టి సి సి ఎస్ ఆర్ నుండి 50 లక్షల

# నిధులతో డ్రైన్లు మంజూరు చేయడం అభినందనీయం

## పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

**బూర్గంపహాడ్, మార్చి 13, ప్రజా ప్రతిభ;**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని సారపాక ఐ టి సి పి ఎస్ పి డి సి ఎస్ ఆర్ నిధుల నుండి 50 లక్షల విలువైన సిసి డ్రైన్లు మంజూరు చేయడం అభినందనీయమని పినపాక నియోజకవర్గం పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపాడు మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో ఐ టి సి పి ఎస్ పి డి సి ఎస్ ఆర్ నిధుల నుండి మంజూరు చేసిన 4 సీసీ డ్రైన్లను శుక్రవారం శంకుస్థాపన చేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎడమకంటి పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి టెంపుల్ దగ్గర భూమి పూజ నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి జెసిబి తో మట్టి తవ్వి శంకుస్థాపన చేశారు. అనంతరం నాగినేని ప్రోలు జండా చెట్టు దగ్గర, గొమ్మూరు కాలనీలో, గాదె వెంకటేశ్వర్ రెడ్డి దగ్గర డ్రైన్ ప్రారంభోత్సవాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఐటీసీ ఉండడం మండల ప్రజల అదృష్టం అని అన్నారు. ఐ టి సి ఎస్ ఆర్ నిధుల నుండి ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా విద్య వైద్యంపై ఖర్చు చేస్తున్నారని తెలిపారు. సిఎస్ఆర్ నిధుల నుండి మరిన్ని అభివృద్ధి పనులు తెప్పించుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పలు సంక్షేమ పథకాలు అందించామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడతలో పూర్తి అయిన వారికి పూర్తిస్థాయిలో బిల్లులు మంజూరయ్యాయని రెండో విడత ఏప్రిల్ 16న ప్రారంభమవుతాయని అన్నారు. అర్హులై ఉండి దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్,ఎంపీడీవో జమలారెడ్డి, స్థానిక పంచాయతీ కార్యదర్శి స్పందన, ఐ టి సి వీఆర్వో మేనేజర్ చెంగల్ రావు,ఐఎన్టీయూసీ నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి,బూర్గంపహాడ్ ఉప సర్పంచ్ గుండె వెంకన్న, యువజన నాయకులు భజన ప్రసాద్, పార్టీ నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కాటం వెంకట్రామిరెడ్డి,ఇంగువ రమేష్, దుగ్గెంపూడి శేశిరెడ్డి, ఆవుల నాగిరెడ్డి, గాదె వెంకటేశ్వర రెడ్డి, ఎడమ కంటి రోషి రెడ్డి, పాలెం లక్ష్మిరెడ్డి, చంచలపు శ్రీనివాసరావు,ఎడమ కంటి సుధాకర్ రెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, సారెడ్డి అశోక్ రెడ్డి, సుశాంత్ రెడ్డి మండల యువజన పార్టీ అధ్యక్షుడు నిమ్మల హరీష్ యాదవ్, సంతోష్, భాస్కరరావు, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దునుకు రాము, కందుల రాము యాదవ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సింప్లీ సాయి, రాగా నరేష్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## సత్తుపల్లి ఏరియాలో విధులు నిర్వహిస్తున్న కార్మికులశీదరికి మజ్జిగ ప్యాకెట్లు అందించాలని

### జి యం ని కోరిన, ఐ ఎన్ టి యు సీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు.



**సత్తుపల్లి, మార్చి 13( ప్రజా ప్రతిభ )::**

సెక్రెటరీ జనరల్ మినిమం వేజెస్ చైర్మన్ జనక్ ప్రసాద్ సూచన మేరకు వేసవి సమీపిస్తున్న దృశ్య మజ్జిగ ప్యాకెట్లు కార్మికులకు వెంటనే పంపిణీ చేయవలసిందిగా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, సత్తుపల్లి ఏరియాలో విధులు నిర్వహిస్తున్నటువంటి జెవిఆర్ఓసి కిష్టారం ఓసి జేవియర్ సిహెచ్ పి మరియు మిగిలిన డిపార్ట్మెంట్లో ఉన్నటువంటి ఉద్యోగులకు ఎండ తీవ్రత దృశ్య మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయవలసిందిగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది అలాగే క్వారీలో రెస్ట్ షెల్టర్ ల పై చల్లగా ఉండుట కొరకు పైన గడ్డి తుంగ వేయాలని, రెస్ట్ షెల్టర్లులో త్రాగునీరు అందుబాటులో ఉండే విధంగా చూడాలి, అలాగే అన్ని చోట్ల కూలర్లు ఏర్పాటు చేయాలని కార్మికులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా చూడాలని స్థానిక జనరల్ మేనేజర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో డివిఆర్ ఇన్చార్జి మురళీకృష్ణ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సీతారామరాజు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ముకమామిడి ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తా






**ములకలపల్లి , మార్చి 13 , (ప్రజా ప్రతిభ):**

మండల పరిధిలోని మూకమామిడి లో నూతన పంచాయతీ కార్యాలయాన్ని శుక్రవారం అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించడం జరిగింది. ప్రారంభోత్సవం అనంతరం స్థానిక సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ పంచాయతీ పరిపాలనకు పాలకవర్గానికి గ్రామపంచాయతీ కార్యాలయం ముఖ్యమని ప్రజల సమస్యలు తీర్చడానికి పంచాయతీ కార్యాలయం ఉపయోగపడాలని,పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలను అభివృద్ధి చేస్తా అని అన్నారు. మూకమామిడి ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తా రానున్న కొద్ది నెలల లోనే ప్రారంభం జరుగుతుందని తెలియజేశారు. ప్రజల సమస్యలు తెలుసుకుని తీర్చడానికి మండలంలోని త్వరలో ముఖాముఖి రచ్చబండ కార్యక్రమాన్ని మూకమామిడి పంచాయతీలో నిర్ణయించాలని మండల అధికారులకు సూచించారు. పంచాయితీల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తాను అని మాట్లాడారు. అనంతరం కార్యక్రమాన్న ఉద్దేశించి ముత్యాలంపాడు సర్పంచ్ కల్లూరు కిషోర్, ఎంపీటీవో రామారావు, ఎమ్మార్వో భాగ్యలక్ష్మి మండల అధికారులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, ఆర్డబ్ల్యూఈ వరప్రసాద్, కరెంట్ ఏఈ సురేష్, ఎంపీఓ రమేష్ బాబు, ఆర్ఐ బద్రునాయక్, పంచాయతీ సెక్రెటరీ కె శ్రీనివాసరావు, సర్పంచులు, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు, గ్రామ యువకులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీలో డ్రై డే కార్యక్రమం

### - నీటి ద్వారా సంక్రమించే వ్యాధులను అరికట్టాలి.

### - సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి.




**ములకలపల్లి , మార్చి 13, (ప్రజా ప్రతిభ):**

మండల పరిధిలోని మూకమామిడి గ్రామపంచాయతీ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా శుక్రవారం స్థానిక సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం పంచాయతీ ప్రజలందరూ వారి గృహాలలో డ్రై డే పాటించాలని ఎక్కువ రోజులు నీటిని నిల్వచేచి ఉంచకూడదని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కేసుపాక శ్రీనివాసరావు, వార్డు మెంబర్ భూక్య మంగమ్మ, అంగన్వాడి టీచర్ మడకం రాధ, హెల్త్ వర్కర్ జ్యోతి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha News
శనివారం
14 మార్చి 2026

# గిరిజన మహిళా సర్పంచ్‌కు అవమానం

-నాగినేనిప్రోలు రెడ్డిపాలెం అభివృద్ధి పనుల విషయంలో సర్పంచ్‌ను పట్టించుకోని వైనం

- ప్రోటోకాల్ పాటించని ఎమ్మెల్యే, ఐటీసీ యాజమాన్య వైఖరికి నిరసనగా ధర్నా

బూర్గంపహాడ్, మార్చి 13, ప్రజా ప్రతిభ;



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గిరిజన మహిళా సర్పంచ్, పాలకవర్గానికి శుక్రవారం ఘోర పరాభవం ఎదురైంది. సొంత పంచాయతీలో అభివృద్ధి పనుల విషయంలో ఐటీసీ యాజమాన్యంతో మాట్లాడి సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు సీఎస్ఆర్ నిధుల కోసం రూ.50 లక్షలకు ప్రతిపాదనలు పంపి చివరకు పనులను ప్రారంభించే సమయంలో అటు ఐటీసీ యాజమాన్యం, ఇటు ఎమ్మెల్యే సైతం పంచాయతీ ప్రథమ పౌరురాలుగా ఉన్న బీఆర్ఎస్ గిరిజన మహిళా సర్పంచ్‌ను పిలవకుండా హడావుడిగా వచ్చి కొబ్బరికాయ కొట్టి వెళ్లిపోవడం పట్ల పాలకవర్గం తీవ్రంగా మండిపడింది. ఈ విషయంలో అవమానానికి గురైన గిరిజన మహిళా సర్పంచ్ బానోత్ సరోజ ప్రోటోకాల్ పాటించలేదని, గిరిజన సర్పంచ్ ఉన్నందుకే ఇలా తనను అవమానానికి గురిచేశారంటూ ఉప సర్పంచ్ అప్పిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు పాలకవర్గ సభ్యులతో కలిసి సారపాకలోని ఐటీసీ ప్రధాన గేటు వద్ద ధర్నా చేపట్టి నిరసన తెలిపారు.ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో నాగినేనిప్రోలు రెడ్డిపాలెం నుండి బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థినిగా పోటీచేసి బానోత్ సరోజ మెజార్టీతో గెలవడంతో పాటు 14 వార్డు స్థానాలను కైవసం చేసుకుని పంచాయతీని క్లీన్ స్వీప్ చేశారు. పంచాయతీలో ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయంగా పని చేస్తున్న సర్పంచ్ ఇటీవల కాలంలో పంచాయతీ అభివృద్ధిలో భాగంగా సీఎస్ఆర్ నిధులతో సైడ్ డ్రైన్లు నిర్మించాలని ప్రతిపాదనలు సైతం పంపగా నాలుగు డ్రైనేజీలకు రూ.50 లక్షల నిధులు కేటాయించి తాజాగా శుక్రవారం ఐటీసీ యాజమాన్యం ఈ పనులను ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేను ఆహ్వానించినా సర్పంచ్, పాలకవర్గానికి ఆహ్వానం లేదు.మండల పర్యటనలో భాగంగా వచ్చిన ఎమ్మెల్యే సైతం నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో రూ.50 లక్షలతో నిర్మాణ పనులు చేపట్టనున్న నాలుగు సైడ్ డ్రైన్ల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారే తప్పా ప్రోటోకాల్ ప్రకారం సర్పంచ్‌ను పిలవలేదు. గిరిజన -సర్పంచ్ కావడమే చేసిన నేరమా, తన విషయంలో ప్రోటోకాల్ ఎందుకు పాటించలేదని అటు ఐటీసీ యాజమాన్యం, ఇటు ఎమ్మెల్యే వైఖరిని నిరసిస్తూ ఉప సర్పంచ్, పాలకవర్గంతో కలిసి ఐటీసీ గేటు ఎదుట ధర్నా చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్పిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు 14 వార్డులకు చెందిన వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు దారం కృష్ణారెడ్డి, బిజ్జం శ్రీనివాసరెడ్డి, బానోత్ రాందాస్,మొండెద్దుల ,వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



అడ్డాకుల. మార్చి 13 (ప్రజా ప్రతిభ )

అడ్డాకుల మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. మండల కేంద్రంలో 30 లక్షల నిధులతో ఆహార ధాన్యాల నిల్వ కేంద్రం (గోడౌన్) నిర్మాణానికి భూమి పూజ చేసి అడ్డాకుల ప్రభుత్వ వైద్యశాలలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, లబ్ధిదారులు, నాయకులు పాల్గొన్నారు.

## పానుగల్ నూతన ఎస్సైగా కురుమయ్య బాధ్యతలు

మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీని కలిసిన నూతన ఎస్సై

ప్రజలకు అందుబాటులో ఉండి సేవాభావంతో పనిచేయాలి

క్రమశిక్షణ, నిజాయితీతో బాధ్యతాయుతంగా పనిచేసి

పోలీసుశాఖ ప్రతిష్ఠను పెంచాలి ఎస్పీ




మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ మార్చి 13 (ప్రజా ప్రతిభ)

పోలీసుశాఖలో క్రమశిక్షణ, ప్రజా భద్రత, చట్టపరమైన నిబద్ధతలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ విధులు నిర్వహించాలని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, నూతన ఎస్సైకి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.వనపర్తి జిల్లాలోని పానుగల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై బాధ్యతలు స్వీకరించిన సి. కురుమయ్య శుక్రవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు అధికారులు నీతి, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందించాలి అని సూచించారు. ప్రజలు పోలీసులపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టే విధంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని ఎస్సైకి సూచించారు.నూతన ఎస్సై సి. కురుమయ్య గతంలో మహబూబ్ నగర్ సీసీఎస్ ఎస్సైగా విధులు నిర్వహించి, బదిలీపై పానుగల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు.ఇప్పటివరకు పానుగల్ ఎస్సైగా పనిచేసిన శ్రీనివాసులు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.నూతనంగా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా ఎస్సై కురుమయ్య మాట్లాడుతూ...పానుగల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అత్యంత కీలకం అని తెలిపారు. చట్ట పరిరక్షణలో ప్రజలతో కలిసి ముందుకు సాగుతూ సమర్థవంతమైన పోలీసింగ్ అందిస్తానని పేర్కొన్నారు.

## ఉగాది పండుగ వస్తున్న ఉపాధి బకాయిలు ఇవ్వర

ఉపాధి హామీ కూలీలను ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా అధ్యక్షుడు అజయ్ మాట్లాడుతూ




మక్తల్ ప్రతినిధి మార్చి 13 (ప్రజా ప్రతిభ)

వనపర్తి జిల్లా అమరచింత మండలం కొంకానివానిపల్లి శుక్రవారం నాడు జరుగుతున్న ఉపాధిహామీ కూలీలను ఉద్దేశించి. తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘశీ జిల్లా అధ్యక్షులు యస్. అజయ్ మాట్లాడుతూ మహాత్మా జాతీయ ఉపాధి హామీ పతకం ను కేంద్రం లోని బీజేపీ పేరు వి బి జి రామ్గా పేరును మార్చుతు కేంద్రం 90%రాష్టం 10%. నిధులను భరించే నిబంధన లను మర్చి కొత్త చట్టం తేవడం ద్వారా కేంద్రం 60%. రాష్ట్రశీ 40%నిధులను భరించలనే దానితో రాష్ట్రలల్లో ఆదాయం లు తగ్గుతున్న తరుణంలో ఇవిదంగా అదనంగా కేంద్రం బారాలు మోపడం సిగ్గు మాలిన చర్య గా ఉన్నదని దుయ్యాబాట్టరు. అలాగే సంక్రాతి పండగ నుంచి కూలి పనులు చేస్తున్న కూలి డబ్బుల బకాయిలు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పని ప్రదేశాలలో కనీస వసతులు టెంట్ల సౌకర్యంమంచినీటిసౌకర్యం లు లేవని ప్రతి గ్రామం లోపంచాయతీ కార్యదర్శి లు తాగు నీరు సౌకర్యం ఏర్పాటు చేయాలనీ ఉన్న ఇక్కడ అటువంటి కనీస వసతులు ఎందుకు ఏర్పాటు చేయలేదని విమర్చించారు. రోజు కూలి 307కాకుండా 800ఇవ్వాలని డీమాండ్ చేశారు ప్రతి ఏడాదికి 200రోజుల పనిదినా లు కల్పించాలని డీమాండ్ చేశారు.ఉపాధిపనికిఏడాదికి 2లక్షల కోట్లు బడ్జెట్ కేటాయిచాలని కోరారు. పని ప్రదేశంలోరోజు కూలీలకు ఓ ఆర్ యస్ ప్యాకేట్ లు అందించాలని సూచించారు. అలాగే పనిముట్లు తట్ట పారా ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లు ఇవ్వాలని డీమాండ్ చేశారు. వామ పక్షాల మద్దతుతో వచ్చిన ఉపాధి పతకం ను బీజేపీ క్రమేననిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్ను తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలోసంఘశీ మండలఅధ్యక్షులు కె. శంకర్ మొగిలిన్న. కృష్ణ. నరేందర్.సత్యమ్మ. రా మేశ్వరమ్మ. పకిరన్న చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో వంట గ్యాస్ కొరత లేదు...

# జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సరిపోను వంట గ్యాస్ నిల్వలు.. ప్రజలు ఎటువంటి ఆందోళన చెందొద్దు.. జిల్లా కలెక్టర్






ఖమ్మం, బ్యూరో మార్చి -13 ప్రజా ప్రతిభ

జిల్లాలో సరిపోను గృహావసరాల వంట గ్యాస్ నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్యాస్ ఏజెన్సీ ల డీలర్ లు, గ్యాస్ కంపెనీల సేల్స్ ఆఫీసర్ లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి మాట్లాడుతూ, అమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని తెలిపారు. ఈ దిశగా అధికారులు, గ్యాస్ డీలర్లు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. గ్యాస్ కొరత ఉందని, అవసరం లేకున్నా బుకింగ్ చేసుకోవడం, ఆందోళన చెందడం వద్దని అన్నారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ లు వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలుంటాయని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లకు కొరత లేదని సమావేశం లో ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారులు వివరించారు. ఎల్.పి.జి. గ్యాస్ కు ఎలాంటి కొరత లేదని, అదేవిధంగా ఆసుపత్రులు, విద్యాసంస్థలు, విద్యాసంస్థలకు చెందిన వసతి గృహాలు, అంగన్వాడీ లకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి అవాంతరాలు వుండవద్దని తెలిపారు. శుక్రవారం హోటళ్ళు, రెస్టారెంట్ లు తనిఖీ చేసి గృహ వసరాలకు వాడే ఎల్.పి.జి.గ్యాస్ సిలిండర్ లను వాణిజ్య అవసరాలకు వినియోగించిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం కింద 6ఏ కేసులు నమోదు చేసినట్లు, 18 సీలండర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గృహావసరాల గ్యాస్ దుర్వినియోగం, బ్లాక్ మార్కెట్ చేస్తే సహించేది లేదని, ఎస్మా యాక్ట్ ప్రకారం చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ సమావేశం లో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సంక్షేమ అధికారిణి విజేత, జిల్లా ఇంచార్జ్ రవాణాధికారి శ్రీనివాసరావు, ఆయిల్ సంస్థల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల నెత్తిపై గ్యాస్ బండ

ఇరాన్ -ఇజ్రాయిల్ యుద్ధం

దేశంలో సిలిండర్ల యుద్ధం

పెరిగిన సిలిండర్ ధరలతో విరిగిన మహిళల నడ్డి

సిలిండర్ల కొరతతో దొంగల వేట

దేశంలో గ్యాస్ సిలిండర్ల సంక్షోభం

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ మార్చి 13 (ప్రజా ప్రతిభ)

ఒకపక్క ప్రపంచంలోని ఇరాన్-ఇజ్రాయిల్ దేశాలలో యుద్ధ మేఘాలు కమ్ముకొని యుద్ధ వాతావరణం తలపిస్తుండగా భారతదేశంలో వంటింటి మహిళలకు వంటగ్యాస్ సిలిండర్ ధరలు పెరగడంతో మన దేశంలో సిలిండర్ల యుద్ధం మొదలైంది. ప్రపంచ దేశాలలో యుద్ధం జరుగుతున్నప్పటికీ రవాణా వ్యవస్థ, నౌకలు, స్తంభించుకోవడం వల్ల అంతర్జాతీయ మార్కెట్ లో చమురు ధర అమంతం పెరగడం వల్ల సిలిండర్ల కొరత దేశంలో ఏర్పడింది. మధ్యతరగతి ఇల్లాలు వంటింట్లోకి అడుగు పెట్టాలంటే భయపడేలా చేస్తున్నాయి. ఈ గ్యాస్ ధరలు అంతర్జాతీయ రాజకీయ పరిణామాల వల్ల భారతీయుల వంటింటి బడ్జెట్ పై సావు దెబ్బ కొట్టాయి. ఇరాన్ ఇజ్రాయిల్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం వల్ల దేశంలో వంటగ్యాసు ధరలు ఆకాశానికి చేరుకున్నాయి. ప్రపంచవ్యాప్తంగా గ్యాస్ ధరలు ఆకస్మికంగా పెరగడానికి ఇరాన్ ఇరాక్ యుద్ధమే కారణమని చెప్పవచ్చు భారతదేశం లో 90 శాతం ప్రజలు ఒంటింటి గ్యాస్ పై ఆధారపడి జీవిస్తున్నారు. అలాంటి భారతీయులకు వంటింటి గ్యాస్ కొరత ఏర్పడడంతో దేశంలో మహిళలు వంటగ్యాస్ కోసం యుద్ధం ప్రారంభిస్తున్నారు. ఒకపక్క ప్రపంచ దేశాలలో యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో భారత దేశంలో వంటగ్యాస్ యుద్ధం కొనసాగుతుంది. అధిక శాతం ప్రజలు వంట గ్యాస్ తో జీవనం పొందడం మరి కొంతమంది వివిధ వ్యాపారస్తులు జీవనోపాధి పొందుతున్నారు. ఈ నేపథ్యంలో వంటగ్యాస్ ధర 14.2 కేజీల సిలిండర్ ఏకంగా 60 రూపాయలు పెంచుతూ 965 రూపాయలకు చేరుకున్నది అదేవిధంగా వ్యాపారస్తులు ఉపయోగించే కమర్షియల్ 19 కేజీల సిలిండర్ ధర 115 రూపాయలు పెరిగి 1,883 రూపాయలకు చేరువలో ఉంది. అయినా సిలిండర్ బుకింగ్ కోసం నెల రోజులు ముందు బుకింగ్ చేసుకున్న కూడా సిలిండర్ వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. దీనికంతటికి కారణం భారతదేశం ఇప్పటికీ ప్రపంచ దేశాలపై ఆధారపడి జీవిస్తుందని చెప్పడంలో సందేశం లేదు ఇతర దేశాల నుంచి భారతదేశానికి దిగుమతి చేసుకుంటే తప్ప ఈ దేశం దౌర్భాగ్య పరిస్థితి ఎంతకాలం ఉంటుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్న భారతదేశం పేరు గొప్ప తీరు దిబ్బ అన్న చందంగా ప్రపంచంలో ఏ దేశంలో ఏ ఒక్క చిన్న అలజడి రేగిన యుద్ధం జరిగిన దేశ ప్రజలు తిండి గింజలు లేక రవాణా వ్యవస్థ కుంటుబడి దేశంలో ప్రజలు అర్ధనాళాలు వినిపిస్తున్నారు. ప్రపంచ దేశాలలో నుంచి మన దేశం ప్రతి ఒక్కటి దిగుమతి చేసుకోవడం వల్లనే ఈ దుస్థితి నెలకొన్నదని విశ్లేషకులు అంటున్నారు. యుద్ధం జరుగుతే చాలు రవాణా వ్యవస్థ నిలిచిపోయి గొలుసు తెగిపోవడం ధరలు పెరిగిపోవడం ఈ దేశంలో సర్వసాధారణంగా ఎప్పటినుంచో చూస్తున్నాం. దేశానికి స్వాతంత్రం సిద్ధించి 79 సంవత్సరాలు కాలం గడిచినా కూడా దేశం అభివృద్ధి చెందకపోవడం బాధాకరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఓట్ల కోసం ప్రజలకు ఉచిత హామీల పేరుతో ఊదరగొట్టుతూ అభివృద్ధి కుంటుపడిపోతుందని పేద మధ్యతరగతి సామాన్య ప్రజల పైన పెను భారం పడుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించవలసిన బాధ్యతగల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రంగాలలో వైపల్యం చెందుతున్నాయని కూడా విమర్శలు వస్తున్నాయి. ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టుకొని అభివృద్ధి చేయవలసిన ప్రభుత్వాలు ఈ దేశాన్ని రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా దేశంగా తీర్చిదిద్దడంలో పాలక ప్రభుత్వాలు పరిపాలిస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి. ఈనెల 7 నుంచి వంటగ్యాస్ సిలిండర్ ధరలు పెరగడంతో మహిళలు గగ్గోలు పెడుతున్నారు. వెంటనే గ్యాస్ సిలిండర్ల కొరతను పరిష్కరించాలని పెంచిన ధరను వెంటనే తగ్గించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దేశంలో గ్యాస్ కొరత ఏర్పడ్డ సందర్భంలో ఇదే అదునుగా భావించి దొంగలు గ్యాస్ సిలిండర్ లను దోపిడీ చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్యాస్ సిలిండర్లను దోపిడీ చేసి బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయించుకుంటున్నట్లు కూడా ఆరోపణలు వస్తున్నాయి. మరోపక్క గ్యాస్ ఏజెన్సీలు ఇదే అదునుగా భావించి గృహ అవసరాలకు సంబంధించిన సిలిండర్లను కమర్షియల్ వ్యాపారస్తులకు బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముకుంటున్నారని కూడా ఆరోపణలు వస్తున్నాయి. మరి కొంతమంది ఒక్కొక్క సిలిండర్ పైన 400 రూపాయల చొప్పున అదనంగా దండుకుంటూ సిలిండర్లను సరఫరా చేస్తున్నారని కూడా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనల పైన పౌరసరఫరాల శాఖ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.



# ఉపాధ్యాయ ఉద్యోగుల జీతాలను తగ్గించలనడం సరికాదు

## తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్

దేవరకద్ర ప్రతినిధి, మార్చి 13 (ప్రజా ప్రతిభ)

ఉపాధ్యాయ ఉద్యోగుల జీతాలను తగ్గించలనడం సరికాదని తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ విద్యా విధానం 2026 పై తపస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. తెలంగాణ విద్యా విధానం పై తపస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించగా ప్రస్తుతము తెలంగాణ విద్యా కమిషన్లో చైర్మన్ ఆకునూరు మురళి సూచించిన ఉపాధ్యాయ ఉద్యోగుల జీతాలను తగ్గించి మౌలిక సదుపాయాలు కల్పిస్తామనడం సరైనది కాదని సవరించాలని తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో పాఠశాలలను యధావిధిగా కొనసాగిస్తూ మౌలిక సదుపాయాలు మరియు సాయంత్రం వాలంటీర్లను నియమించి ఉన్నత పాఠశాలలను బలోపేతం చేయాలని తెలంగాణ విద్యా కమిషన్ లో సూచించిన ఇంగ్లీష్ మాధ్యమం కాకుండా కనీసం ప్రాథమిక స్థాయి వరకు తెలుగు మాతృభాషగా కొనసాగించాలని ఉపాధ్యాయ ఉద్యోగులకు ప్రధానోపాధ్యాయులు గా ప్రమోషన్స్ యధావిధిగా కొనసాగే విధంగా నివేదిక రూపొందించాలని మరియు ప్రాథమిక స్థాయిలో ఉన్నటువంటి విద్యార్హతలు అదేవిధంగా కొనసాగించాలని మరియు ఇంత ముందు సూచించిన కమిషన్ల మాదిరిగానే యధావిధిగా కొనసాగించాలని అన్ని ఉపాధ్యాయ సంఘాలు యూటీఎఫ్ ,పి ఆర్ టి యు టి ఎస్ ,ఎస్ ఎల్ టి ఏ ,యు టి ఎఫ్ టి పి ఆర్ టి యు ప్రతినిధులు పాల్గొని సూచనలు సలహాలు చేర్చారు .ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు రామలింగం, మండల విద్యాధికారి బాల్రామ్ ప్రధానోపాధ్యాయులు రమేష్ తపస్సు జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వర్ రెడ్డి, సుదర్శన్ గౌరవాధ్యక్షులు కొండారెడ్డినాయక్ మరియు పిఆర్టియు టీఎస్ మండల బాధ్యులు రఘు వర్ధన్ రెడ్డి శ్రీకాంత్ ,యుటిఎఫ్ మండల బాధ్యులు వేణుగోపాల్, కృష్ణ,శంకర్ నాయక్, ఎస్ ఎల్ టి ఏ గౌరీ శంకర్ , యు ఎల్ టి ఏ సలాం ఖాన్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఊర్మిళాదేవి రెసిడెన్షియల్ ప్రిన్సిపల్ నజీర్బిన్ సలాంల పాల్గొని కమీషన్ లో చేర్చిన 12 భాగాలలో 8 అంశాలు ప్రాథమిక మరియు ఉన్నత విద్య సంబంధించిన కాగా 11వ వంశము మధ్యాహ్న భోజనము మరియు నాణ్యమైన ఆహారము పై సూచించగా కమిషన్ పొందుపరిచిన అంశాలు ప్రాథమిక పాఠశాల స్థాయి నుండి మండల స్థాయి నుంచి అనుభవజ్ఞులచే నివేదిక తయారు చేయాలని కోరారు.



# పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## ఎంఈఓ బలరాం



దేవరకద్ర ప్రతినిధి, మార్చి 13 (ప్రజా ప్రతిభ)

పదవ తరగతి పరీక్షల అను పురస్కరించుకొని పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి బలరాం సూచించారు శుక్రవారం నుంచి జరిగే పదోతది పరీక్షలు గాను మండలంలోని వివిధ గ్రామాల నుంచి 745 మంది విద్యార్థులు 10 పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఉన్న కేంద్రంలో 260, బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రంలో 260 మంది విద్యార్థులు, అదేవిధంగా శ్రీవాణి శిశు మందిర్ పాఠశాలలో 225 మంది విద్యార్థులను పరిష కేంద్రాలలో కేటాయించినట్లు తెలిపారు మొత్తం 745 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు కొనసాగుతాయి అన్నారు పరీక్షా కేంద్రానికి విద్యార్థులు సమయం కంటే అరగంట ముందు తప్పకుండా హాజరుకావాలని ఆయన సూచించారు. పదవ తరగతి పరీక్ష ఏర్పాట్లను చేసుకుంటున్న బాలుర కేంద్రం చీఫ్ సూపరిడెంట్ రామలింగం మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ వేణుగోపాల్, ఇన్విజిలేటర్ శంకర్ నాయక్ . ఈ పరీక్ష కేంద్రానికి 260 మంది విద్యార్థులు కేటాయించబడ్డారనీ చీఫ్ సూపరిడెంట్ రామలింగం తెలియచేశారు. దేవరకద్ర మండలంలో మొత్తం మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు పరిష కేంద్రానికి సమయానికి హాజరుకావాలని ఆయన సూచించారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ..



దేవరకద్ర ప్రతినిధి, మార్చు 13 (ప్రజా ప్రతిభ )

మండల కేంద్రంలో స్థానిక సివి రామన్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయ పాత్ర నిర్వహించి తరగతి గదిలో విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించారు. కలెక్టర్ గా శ్రీదేవి, అదనపు కలెక్టర్ గా సౌమ్య, డి ఓ గా శ్రీవాణి, ఎంఈఓ గా భార్గవి, ప్రిన్సిపల్ గా రమేష్, వైస్ ప్రిన్సిపల్ గా మౌనిక, తదితర విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రలు నిర్వహించారు. చక్కగా పాఠలు బోధించిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్య తెలిస్తే చాలు..

## సమస్య వద్దకే ఎమ్మెల్యే పరుగులు

## "గద్ద" లాగా సమస్యలపై చెక్కర్లు

## పోగొట్టుకున్న తోనే వెతకాలి

## నాయకుల చుట్టూ ప్రజలు తిరిగే రోజులకు స్వస్తి

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ మార్చి 13 (ప్రజా ప్రతిభ)



కష్టం నష్టం తెలిసిన నాయకుడు ఎప్పుడైనా ప్రజల బాధలు ప్రజల సమస్యలు గుర్తుకుంటాయి, కానీ కొంతమంది నాయకులు ఎన్నికల ముందు వంగి వంగి దండాలు పెట్టి గెలిచిన తర్వాత పంగనామాలు పెట్టిన నాయకులను ఎంతోమందిని చూశాం. కానీ చిన్ననాటి నుంచి కాయ కష్టం చెమట చుక్కలు ధార పోసి అంచలంచెలుగా రాజకీయాలలో ఎదుగుతూ శాసనసభ్యుడుగా గెలవడమే వనపర్తి నియోజకవర్గ ప్రజలు చేసుకున్న పుణ్యమని చెప్పవచ్చు. ఆయననే వనపర్తి ఎమ్మెల్యే తూడీ మేఘారెడ్డి 2023 డిసెంబర్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి అఖండ విజయం సాధించిన ఆయన ప్రజలు ఇచ్చిన తీర్పును నమ్మకాన్ని వమ్ము చేయకుండా 24ఌ7 రోజులు ప్రజాసేవకే ప్రజల సమస్యల కోసం నిరంతరం ఆయన పరిమితమయ్యాడు. ఎన్నికల ముందు ఓట్ల కోసం ప్రజల దగ్గరికి చక్కర్లు కొట్టి ఆ తర్వాత చేతులు దులుపుకుంటున్న నాయకులు ఎందరో ఉన్నప్పటికీ ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలు ఆయన చుట్టూ తిప్పకుండా తిప్పుకోకుండా ఎమ్మెల్యే స్వయంగా సమస్య ఎక్కడ ఉంటే అక్కడికి పరుగులు తీస్తూ ఆగ మేఘాల మీద గద్దలాగా చెక్కర్లు కొట్టి నియోజకవర్గంలోని మారముల ప్రాంతాలు గిరిజన తండాలో సహితం లెక్కచేయకుండా ప్రజలకు ఎదుర్కొంటున్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించిన ఏకైక శాసనసభ్యుడుగా ఇప్పటివరకు ఈ రాష్ట్రంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఆయన కంటూ చాటి లేరని చెప్పవచ్చు ముందే వేసవికాలం ఎండలు తీవ్ర రూపం దాల్చిన నేపథ్యంలో ఎండను లెక్క చేయకుండా వర్షాకాలంలో కూడా వర్షాన్ని లెక్కచేయకుండా చలికాలంలో చలికి లెక్కచేయకుండా అభివృద్ధి పైన నియోజకవర్గ సమస్యల పైన ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తన గుండెల్లో ప్రతిరోజు ఆత్మ విమర్శ చేసుకుంటూ కష్టం తెలిసిన నాయకుడు కాబట్టి ప్రజల కష్టాలను ఆయన కూకటివేలతో తొలగిస్తున్నారు. వనపర్తి మండలం చిట్యాల పడమటి తండా పరిధిలో రామగుండం అనే చిన్న ఆవాస ప్రాంతంలో ఆ గ్రామం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వనపర్తి ఎమ్మెల్యే అక్కడికి చేరుకొని ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కారం చూపించడంతో ఆ గ్రామ ప్రజల ఆనందాలలో అదుపు లేకుండా పోయింది ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క పాలన ఏ విధంగా ఉంటుందో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి చేసి చూపించారు. ఆ గ్రామ ప్రజలు రేషన్ బియ్యం కోసం పడుతున్న ఇబ్బందులను వెంటనే సంబంధిత తాసిల్దార్ కు ఆదేశాలు జారీ చేస్తూ రేషన్ బియ్యం ఆవాస ప్రాంతాలలోని పంపిణీ చేయాలని ఇతర గ్రామాలకు ప్రజలు రేషన్ బియ్యం కోసం వెళ్లకుండా వెంటనే యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా దేవాలయం నిర్మాణం కోసం ప్రజలు అడిగిన కోరిక మేరకు ఆయన అంగీకరిస్తూ తన వంతు సహకారాన్ని అందిస్తానని ఆలయ నిర్మాణ కోసం తన కృషి ఉంటుందని హామీ ఇచ్చారు. అంతేకాక నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో త్రాగునీటి సమస్యతో పాటు వచ్చే వేసవికాలంలో విద్యుత్ సమస్యతో ఇబ్బంది పడకుండా రైతులు ప్రజలు సురక్షితంగా జీవించాలని నిరంతరం విద్యుత్తు సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశిస్తూ గ్రామాలలో మౌలిక వసతులు వీధిలైట్ల తో పాటు సిసి రోడ్లు డ్రైనేజీలు, మౌలిక వసతులపై ఎమ్మెల్యే దృష్టి కేంద్రీకరించారు. అలుపు సొలుపు లేకుండా ఆయన ఉదయం నుంచి రాత్రి వరకు నిర్విరామంగా నియోజకవర్గంలోని ప్రజల మధ్య తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకోవడంలో మేఘన అభయ హస్తం పథకం కింద నా సొంత నిధులతో ఈ నియోజకవర్గంలో లెక్కలేనంత మంది ప్రజలకు ఆయన ఆర్థిక సహాయం అందించి ఈ రాష్ట్రంలోని ఏకైక శాసన సభ్యుడిగా సొంత నిధులతో ప్రజలకు సహకారం అందించిన ఘనత ఆయనకే దక్కింది. స్వార్థం కోసం అక్రమాల కోసం అవినీతి కోసం రాజకీయాలకు రాలేదని గతంలో జరిగిన అవినీతి రాజకీయాలను కళ్లారా చూసి అవినీతిని అక్రమాలను అంతం చేయడమే ఆయన సంకల్పంగా కంకణం పట్టుకుని పనిచేస్తున్నారు. ఒక్కటేమి లెక్కలేని పనులు ప్రజలకు ఆయన చేస్తున్నారని చెప్పడంలో సందేశం లేదు. రాజకీయ నాయకుడు అంటే ప్రజలను చెప్పులు అడిగే విధంగా కాళ్లు అడిగే విధంగా తిప్పుకోవడం కాదని ప్రజల దగ్గరికి వెళ్లి స్వయంగా ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని ఇతర రాజకీయ పార్టీల నాయకులకు ఆయన ఆదర్శంగా నిలవడం విశేషం. ఎమ్మెల్యే పనితీరును ఆయన పట్టుదలను చూసి ఇటీవల గెలుపొందిన గ్రామ సర్పంచులు మున్సిపాలిటీలో గెలుపొందిన వార్డు కౌన్సిలర్లు ప్రజల సమస్యలను ఎమ్మెల్యేలను ఆదర్శంగా తీసుకొని ప్రజల దగ్గరికి వెళ్లి ప్రజల బాధలను కష్టాలను కన్నీళ్లను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు. రాబోయే 15 సంవత్సరాల వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని అందుకు తగిన విధంగా అభివృద్ధిలో ముందంజలో ఉండాలని ఎమ్మెల్యే కృషి చేస్తున్నారు. ఇప్పటివరకు వనపర్తి నియోజకవర్గం లో దాదాపు వేల కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు అనుమతులు మంజూరు అయినట్లు నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలతో ఇంద్రమ్మ ఇల్లు నిర్మాణం. వనపర్తి పట్టణంలో 50 కోట్ల రూపాయలతో 33 వార్డులలో సీసీ రోడ్లు రహదారుల నిర్మాణం చేశారు. అదేవిధంగా 70 కోట్ల రూపాయలతో విద్యుత్ సమస్య పరిష్కారం కోసం అమృత్ స్కీం ద్వారా త్రాగునీటి సంబంధించిన పనులు చేపట్టారు. మరో 50 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం చేపట్టారు. అదేవిధంగా 200 కోట్ల రూపాయలతో వనపర్తి జిల్లా కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం తోపాటు మరో 250 కోట్ల రూపాయలతో 500 పడకల ఆసుపత్రి నిర్మాణం 81 కోట్ల రూపాయలతో నూతన కోర్టు భవనం నిర్మాణం మరో 50 కోట్ల రూపాయలతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిన్ననాటి విద్య చదువుకున్న ప్రభుత్వ పాఠశాల ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి పనులు ప్రారంభించారు. అదేవిధంగా ఐటీ టవర్ బైపాస్ రోడ్డు. కేంద్రీయ విద్యాలయం. పట్టణానికి. రింగ్ రోడ్డు నిర్మాణం. పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణం. జిల్లా పరిషత్ రోడ్. ఆలయాలు చర్చిలు. మసీదులు నిర్మాణం కోసం ఎమ్మెల్యే అత్యధిక నిధులను మంజూరు చేయించారు. వీటితో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు వడ్డీ లేని రుణాలు మహిళా క్యాంటీన్లు విద్యార్థులకు బట్టలు తయారీ డిజిటల్ బంకులు సోలార్ ప్లాంట్ ఏర్పాటు రేషన్ షాపులలో సన్న బియ్యం పంపి రైతులకు సన్న వరి ధాన్యం కొనుగోలు రైతు భరోసా పథకం సబ్సిడీ కింద రైతులకు వ్యవసాయ పనిముట్లు వంటి అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చేయడమే కాక వనపర్తి నియోజకవర్గానికి కొత్తగా రెండు మార్కెట్ యాడలు ఏడు సింగల్ విండో ప్రాథమిక సహకార మంజూరు చేయించారు. అభివృద్ధి సంక్షేమం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ప్రజలకు బలంగా వివరిస్తూ రాష్ట్రంలోని ఎమ్మెల్యేల పనితీరులో వనపర్తి ఎమ్మెల్యే మైలురాయి దాటిపోయారు.వనపర్తి ఎమ్మెల్యే చేస్తున్న సేవల పై ఈ నియోజకవర్గ ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# చెరువులో పడి మృతి చెందిన భీమేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



జడ్చర్ల ప్రతినిధి మార్చ్ 13, ప్రజా ప్రతిభ

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం చెరువులో పడి మృతి చెందిన భీమేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.బాధిత కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయం.భీమేష్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే.బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన జడ్చర్ల మున్సిపాలిటీ నాగసాల 5వ వార్డ్ కి చెందిన భీమేష్ కుటుంబాన్ని నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి భీమేష్ మృతిపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇలాంటి దుర్ఘటన వారి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ తన సహాయం ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం మృతుడి కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.50,000 ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోట మైసమ్మ పోచమ్మ ఆలయాలకు భూమి పూజ

## ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

## గ్రామ సర్పంచ్ గుజ్జల లక్ష్మమ్మ ఆశన్న

తలకొండపల్లి మార్చ్ 13 ప్రజా ప్రతిభ

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలో శ్రీ కోట మైసమ్మ శ్రీ పోచమ్మ దేవాలయానికి భూమి పూజ కార్యక్రమం ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ ఆశన్న ఆధ్వర్యంలో కోట మైసమ్మ పోచమ్మ దేవత దేవాలయం నిర్మాణానికి భూమి పూజ యజ్ఞం హోమం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవతల దీవెనలతో గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని ఆధ్యాత్మిక భావాలు పెంపొందుతుండడం శుభ పరిణామన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి ఆమనగల్ బ్లాక్ అధ్యక్షుడు యాట నరసింహ లింగ రావు పల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాసరెడ్డి మాజీ మండల అధ్యక్షుడు గుజ్జల మహేష్ మాజీ సర్పంచులు బండి రఘుపతి ఎర్రోళ్ల నరోత్తమ రెడ్డి ఉప సర్పంచ్ రాజు రవీందర్ రెడ్డి చెన్నకేశవులు వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు





మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ మార్చి 13 (ప్రజా ప్రతిభ)

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రేపటి నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ విద్యా సంవత్సరం మొత్తం 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతుండగా, వారి కోసం విద్యాశాఖ రాష్ట్రవ్యాప్తంగా 2,676 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసింది.పరీక్ష ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతుందని, కేవలం ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్‌తో ఉదయం 9.35 గంటల వరకు మాత్రమే విద్యార్థులను హాలులోకి అనుమతిస్తామని అధికారులు కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. అయితే, ఆఖరి నిమిషం రద్దీని మరియు ఒత్తిడిని నివారించడానికి విద్యార్థులు కనీసం అరగంట ముందే, అంటే ఉదయం 9.00 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని అధికారులు సూచించారు.పరీక్షల నిర్వహణ కోసం పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపిన విద్యాశాఖ, మాల్ ప్రాక్టీస్ జరగకుండా ఉండేందుకు సిట్టింగ్ మరియు ఫ్లయింగ్ స్క్వాడ్లను రంగంలోకి దించింది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేస్తారని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చని, హాల్ టికెట్‌పై ఫోటో సరిగ్గా లేని పక్షంలో ప్రధానోపాధ్యాయుడితో అటెస్టేషన్ చేయించుకోవాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అన్ని కేంద్రాలలో తాగునీరు ప్రాథమిక ఆరోగ్య సదుపాయాలను సిద్ధం చేశారు. నిమిషం ఆలస్యం నిబంధన అమల్లో ఉన్నందున విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు. పరీక్ష కేంద్రాల దగ్గర కట్టుదిట్టమైన భద్రత జిరాక్స్ సెంటర్లు మూసివేయాలి వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి వెల్లడి ఈనెల 14 నుంచి నిర్వహిస్తున్న పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి వెల్లడించారు. పరీక్ష కేంద్రాల దగ్గర శాంతిని భద్రతల పరిరక్షించేందుకు బి ఎన్ ఎస్ ఎస్ 2023 సెక్షన్ 163(144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. వనపర్తి జిల్లా లో 37 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 7,212 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని పరీక్ష కేంద్రాల చుట్టూ 200 మీటర్ల దూరంలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది భూమి కూడడం నిషేధం అమల్లో ఉందని ఈ ఆంక్షలు మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు అమల్లో ఉంటాయని ఆమె తెలిపారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు 163 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్పీ తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఉన్న జిరాక్స్ సెంటర్లు పరీక్ష సమయంలో తప్పనిసరిగా మూసివేయాలని జిల్లా ఎస్పీ జిరాక్స్ సెంటర్ యజమానులకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాల్లోకి ఎలాంటి ఎలెక్ట్రానిక్ వస్తువులు అనుమతి లేదని పరీక్ష కేంద్రంలో ఇన్విజిలేటర్స్ తోపాటు పోలీసులు కూడా సెల్ ఫోన్ అనుమతి లేదని ఎస్పీ తెలిపారు. ఈ ఉత్తర్వులను ధిక్కరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనలకు మానసిక ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా ప్రశాంతంగా పరీక్షలు రాసే విధంగా పోలీసులు భరోసా కల్పిస్తారని ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలను రాయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం



తలకొండపల్లి మార్చ్ 13 ప్రజా ప్రతిభ

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి గారికి గ్రామ నాయకులు శాలువాతో సన్మానం చేయడం జరిగింది...అప్పన్న చెరువు టు లింగరావుపల్లి గ్రామం వరకు బీటి రోడ్డు సాంక్షన్ కావడం జరిగింది ఆ పనులు శరవేగంగా పూర్తి కావడం జరుగుతుంది అలాగే గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేస్తున్నటువంటి సర్పంచ్ శ్రీ కాసు శ్రీనివాస్ రెడ్డి కి గ్రామ నాయకులు పెద్దలు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మెంబర్ పోతిరెడ్డి అంజి రెడ్డి వార్డు సభ్యులు సురేందర్ రెడ్డి శేఖర్ మాజీ వార్డు సభ్యులు భాస్కర్ రెడ్డి బొచ్చుపల్లి రమేష్ టేకూరి సాయిలు బొచ్చుపల్లి కృష్ణయ్య బొచ్చుపల్లి జంగయ్య బొచ్చుపల్లి వెంకటయ్య బొచ్చుపల్లి రాములు బొచ్చుపల్లి రవి రాజమౌని చెన్నయ్య రాజశేఖర్ రెడ్డి బొచ్చుపల్లి శీను నిడదవెల్లి నరసింహ ఆకుల రాజేష్ టేపూరి మల్లేష్ బొచ్చుపల్లి రాజు బొచ్చుపల్లి విజయ్ లక్ష్మమ్మ చెన్నమ్మ రాములమ్మ జంగయ్య మల్లేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## నిరుపేదల సొంత ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

గ్రామ సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి



తలకొండపల్లి మార్చి 13 ప్రజా ప్రతిభ

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం, పడకల్ గ్రామంలో జోగు స్వాతి భర్త పేరు కిరణ్ కి రేవంతన్న నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం లో ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన ఇంద్రమ్మ ఇంటి నిర్మాణం పూర్తి అవ్వడంతో ఈరోజు నూతన గృహప్రవేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి విచ్చేసి స్థానిక సర్పంచ్ డోకురి సునీత ప్రభాకర్ రెడ్డి గారితో కలిసి ప్రారంభించి జోగు స్వాతి కిరణ్ దంపతులను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ ముదిరాజ్, లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ శతాబ్ది టౌన్షిప్ ఎండి కాసు శ్రీనివాస్ రెడ్డి, సింగల్ విండో మాజీ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సమ్మ,జోగు రమేష్, గ్రామ ఉపసర్పంచ్ జినుకుంట్ల రాఘవేందర్, వార్డు సభ్యులు జోగు విజయ్ , జిల్లెల్ల సువాసిని, లట్టుపల్లి వసంత రంగారెడ్డి, అబ్దుల్ వాజిద్, బురిగళ్ళ రాధికా రమేష్, బండగల చందు, చెవిటి విమలమ్మా, జనిగే నరసింహ, చెవిటి విజయ్ కుమార్, గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండలంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనపర్తిలో సిపిఐ వినూత్న నిరసన

కట్టెల పొయ్యి మీద వంట

ఖాళీ సిలిండర్ తో నిరసన

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ మార్చి 13 (ప్రజా ప్రతిభ)







దేశంలో గ్యాస్ ధర పెంచటాన్ని నిరసిస్తూ వనపర్తి అంబేద్కర్ చౌక్ లో సిపిఐ వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్ కు దండ వేసి, కట్టెల పొయ్యి పై వంట చేసి వినూత్న నిరసన తెలిపారు. మోడీ పాలనకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అమెరికా ఇజ్రాయిల్–ఇరాన్ మధ్య యుద్ధం పేరుతో వంటగ్యాస్ సిలిండర్ ధరను రూ. 60, వాణిజ్య సిలిండర్ ధరను రూ. 115 కు పెంచటం బిజెపి నరేంద్ర మోడీ పాలనా వైఫల్యానికి నిదర్శనమని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా గౌరవ అధ్యక్షురాలు కళావతమ్మ, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ పట్టణ కన్వీనర్ జయమ్మ విమర్శించారు. ట్రంపు తనకు దోస్తునని గొప్పలు చెబుతున్న నరేంద్ర మోడీ ఎందుకు యుద్ధాన్ని నివారించడం లేదని, గ్యాస్ ధరలను ఎందుకు సామాన్యులు మోయలేనంతగా పెంచుతున్నారని విమర్శించారు. గ్యాస్ దొరికే పరిస్థితి లేక హోటల్లు గ్యాస్ తో చేస్తే ఉత్పత్తులన్నీ ఆగిపోయి దేశం అస్తవ్యస్తంగా మారిందన్నారు. దేశంలో ఎక్కడ గ్యాస్ దొరకకపోయినా కొరతలేదని బుకాయిస్తున్న అబద్దాల నరేంద్ర మోడీకి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు.యుద్ధం నేపథ్యంలో గ్యాస్ను తగినంత నిలువ చేసుకోలేని అసమర్థుడైన మోడీ గద్దె దిగాలని డిమాండ్ చేశారు. 'పెరిగే ధరలకు హద్దే లేదు... ఏలేవానికి బుద్దే లేదు' 'పెరిగిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి' అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ధరల పెరుగుదలపై రికార్డు చేసి వినిపించిన పాటలు ప్రజలను ఆకర్షించాయి. ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ జిల్లా గౌరవ అధ్యక్షురాలు, మాజీ కార్యదర్శి కళావతమ్మ, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ తదితరులు మాట్లాడగా, తెల్ల రాళ్లపల్లి మాజీ ఉప సర్పంచ్ కాకం బాలస్వామి, చిన్న కురుమన్న, ఎర్రకురుమన్న, పృథ్వి నాదం, రమణ, వంశీ, వెంకటమ్మ, జ్యోతి, సుప్రియ, ఖాసీం బీ, ఖాజా, అలివేల, మైనూస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పపువ్వు సారాపై అసెంబ్లీలో చర్చిస్తాం

అనిరుధ్ రెడ్డి వాఖ్యలపై లోతుగా అధ్యయనం చేస్తాం.మంత్రి జూపల్లి కృష్ణారావు





జడ్చర్ల ప్రతినిధి మార్చ్ 13, ప్రజా ప్రతిభ

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం ఇప్పపువ్వు సారా పై అసెంబ్లీలో చర్చిస్తాం.అనిరుధ్ రెడ్డి వాఖ్యలపై లోతుగా అధ్యయనం చేస్తాం.అనిరుధ్ ఇచ్చిన రీసెర్చ్ పేపర్ పై నిపుణులతో విశ్లేషణ చేయిస్తాం.ఇప్ప పువ్వు సారా పై ఇప్పుడు సమగ్రంగా మాట్లాడలేము.మంత్రి జూపల్లి కృష్ణారావు.జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఇప్ప పువ్వు సారా పై చేసిన వాఖ్యలు, అభిప్రాయాల పై లోతుగా అధ్యయనం చేస్తామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈ విషయం గా అసెంబ్లీ లో కూడా సమగ్రంగా చర్చిస్తామని వెల్లడించారు.ఇప్ప పువ్వు ఆరోగ్యానికి చాలా మంచిదని, ఇప్ప పువ్వు తో చేసే సారా తాగి గతంలో మన పూర్వీకులు వందేళ్లు బతికారని, బ్రిటిష్ పాలకులు వారి స్వార్థం తో నిషేధించిన ఇప్ప పువ్వు సారా ను మళ్లీ తీసుకురావాలని, దీనివల్ల అటు ప్రభుత్వానికి ఇటు గిరిజనులకు కూడా పెద్ద ఎత్తున ఆదాయం వస్తుందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఇటీవల చేసిన వాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనానికి దారి తీసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం జడ్చర్ల లో నూతన పురపాలక సంఘం భవన ప్రారంభానికి విచ్చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు ను మీడియా ప్రతినిధులు అనిరుధ్ రెడ్డి ఇప్ప పువ్వు సారా పై చేసిన వాఖ్యల గురించి ప్రశ్నించగా ఆయన సానుకూలంగా స్పందించారు. అనిరుధ్ రెడ్డి ఇప్ప పువ్వు సారా పై తాను చేసిన పరిశోధన కు సంబంధించిన పత్రాన్ని కూడా తనకు ఇచ్చారని దానిని నిపుణులకు ఇచ్చి విశ్లేషణ చేయిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే అనిరుధ్ ఈ విషయం గా వెలిబుచ్చిన అభిప్రాయాల పై లోతుగా అధ్యయనం చేస్తామని చెప్పారు.ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సాంప్రదాయ మద్యం తయారీ పై ప్రపంచం లో ఏం జరుతోందో చెప్పారని, ఇప్ప పువ్వు సారా అధికారింగా విక్రయిస్తున్న రాష్ట్రాలు, ఇప్ప పువ్వు సారా ను కంట్రీ లిక్కర్ గా కాకుండా ఇండియన్ మేడ్ లిక్కర్ గా అనుమతించిన గోవా రాష్ట్రం గురించి కూడా తెలిపారని మంత్రి వివరించారు. అసెంబ్లీ లో కూడా ఇప్ప పువ్వు సారా పై సమగ్రంగా చర్చిస్తామని, అందరి అభిప్రాయాలు పరిగణ లోకి తీసుకొని ఒక నిర్ణయానికి వస్తామని చెప్పారు. అయితే ఈ దశ లో ఇప్ప పువ్వు సారా పై తాను ఇంత కంటే ఎక్కువ మాట్లాడడం భావ్యం కాదని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

### రూ.4.33 కోట్ల తో మున్సిపల్ ఆఫీస్ నిర్మాణం:

జడ్చర్ల మున్సిపాలిటీలో రూ.4.33 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన మున్సిపాలిటీ భవనాన్ని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, జడ్చర్ల పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించడానికి ఆధునిక సౌకర్యాలతో ఈ నూతన మున్సిపాలిటీ భవనాన్ని నిర్మించామని చెప్పారు. ఈ భవనం ద్వారా ప్రజలకు పరిపాలనా సేవలు మరింత వేగంగా సౌకర్యవంతంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ శుభ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లకు, సిబ్బందికి నూతన వస్త్రాలను మంత్రి చేతుల మీదుగా ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# లోకిరేవు రోడ్డు బాధితులకు త్వరలో ఇళ్ల స్థలాలు

## సమస్యలపై నవాబ్‌పేట్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

జడ్చర్ల ప్రతినిధి మార్చ్ 13, ప్రజా ప్రతిభ

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం లోకిరేవు రోడ్డు బాధితులకు త్వరలో ఇళ్ల స్థలాలు.సమస్యలపై నవాబ్‌పేట్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష.సమస్యల పరిష్కారానికి కార్యాచరణ చేపట్టాలన్న అనిరుధ్ రెడ్డి. లోకిరేవు సమస్య పరిష్కారానికి త్వరలోనే కలెక్టర్ తో సమావేశం.క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించిన ఎమ్మెల్యే. నవాబుపేట మండలం లోకిరేవులో రోడ్డు నిర్మాణం కారణంగా ఇళ్లు కోల్పోయిన బాధితులందరికీ త్వరలోనే ఇళ్ల పట్టాలు అందించడానికి చర్యలు తీసుకుంటామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ విషయంగా జిల్లా కలెక్టర్ తో సమావేశమై సాధ్యమైనంత త్వరగా ఈ సమస్యను పరిష్కరిస్తామని ప్రకటించారు.జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నవాబ్‌పేట్ మండలానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల చెక్కులను అనిరుధ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నవాబ్‌పేట్ మండలానికి చెందిన మొత్తం 50 మంది లబ్ధిదారులకు చెక్కులను అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందించేందుకు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.ఈ పథకాల ద్వారా పేద కుటుంబాలకు పెద్ద ఎత్తున ఉపశమనం కలుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమానంతరం మండల అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలో ఉన్న ప్రధాన సమస్యలన్నీ గుర్తించి వాటిని పరిష్కరించడానికి కార్యచరణ రూపొందించాలని కోరారు. మండలంలో సమస్యల పరిష్కారానికి, మండలాభివృద్ధికి తాను పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఎక్కడ కూడా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని, ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్న విజయవంతం చేయాలని ఈ కార్యక్రమంలో ప్రజలను, ప్రజాప్రతినిధులనూ భాగస్వామ్యులుగా చేయాలని ఆదేశించారు. మండల పరిధిలోని లోకిరేవు రోడ్డు నిర్మాణంలో ఇల్లు కోల్పోయిన వారికి 75 గజాల స్థలం ఇస్తానని చెప్పి గత ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. త్వరలోనే కలెక్టర్ తో సమావేశమై ఈ సమస్య గురించి మాట్లాడి లోకిరేవు బాధితులకు వీలైనంత త్వరగా ఇళ్ల పట్టాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.





**మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 13(ప్రజాప్రతిభ )**

ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణ సంబంధిత మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏ ఈ ఆర్ ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు.అదనపు కలెక్టర్ – నగేష్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నామని, త్వరితగతిన మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షిస్తామని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా డూప్లికేట్ ఓట్ల తొలగింపుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో తహసీల్దార్లు, ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఏజెన్సీ నిర్వాహకులు గృహ అవసరాలకు సంబంధించిన

# గ్యాస్ సరఫరా విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలని

## అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు.

## మెదక్ జిల్లా గ్యాస్ ఏజెన్సీ లతో సమీక్షించిన అదనపు కలెక్టర్ నగేష్





**మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 13(ప్రజా ప్రతిభ )**

జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని -అదనపు కలెక్టర్ మెంచు నగేష్ తెలిపారు. శుక్రవారం అయన అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీలు, పౌరసరఫరాల అధికారులతో ఎల్పిజి గ్యాస్ సరఫరాపై సమావేశం నిర్వహించారు.

గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సరఫరా లో ఏలాంటి కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్యాస్ బుక్ చేసుకున్న రెండు మూడు రోజుల్లోనే వినియోగదారులకు సకాలంలో డెలివరీ చేయడం జరుగుతుందని వివరించారు. కమర్షియల్ సరఫరాలో ఏర్పడిన కొరతను అధిగమించేందుకు ఉపశమనం వైపు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ ను ఎవరైనా కమర్షియల్ గా వాడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరతలేనందున ప్రజలు ఆందోళనకు గురై అనవసరంగా గ్యాస్ బుక్ చేసుకోవద్దని కోరారు. సీనియారిటీ ప్రకారం ఏజెన్సీలు గ్యాస్ ను సరఫరా చేయడం జరుగుతున్నదని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సరిపోయినంతగా ఉందని అదనపు కలెక్టర్ మరోసారి చెప్పారు. గ్యాస్ బుకింగ్ కు సంబంధించి సర్వర్ సమస్యలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై కూడా ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ విషయమై సంబంధిత గ్యాస్ ఏజెన్సీ లతో మాట్లాడడం జరిగిందని, త్వరలోనే సర్వర్ సమస్యను పరిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎవరైనా ఏజెన్సీ నిర్వాహకులు అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ సంబంధిత గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. .

### మెదక్ జిల్లాల్లో గృహావసరాలకు

# ఎల్.పి.జి సిలిండర్ల ఎలాంటి కొరత లేదు

**జిల్లాలో 3,84373 కనెక్షన్లు కలవు.**

**16 గ్యాస్ ఏజెన్సీల ద్వారా సరఫరా.**

**వంట గ్యాస్ సమస్యలపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**నెంబర్.9391942254.**

**హోటల్స్, రెస్టారెంట్లలో అక్రమ గ్యాస్ నిల్వలపై దాడులు నిర్వహించి**

**44 సిలిండర్లను సీజ్ చేసాం..**

**సోషల్ మీడియాలో గ్యాస్ లేదని వదంతులు సుస్థిస్తే కేసులు చేస్తం.**

**ప్రజలు అనవసరంగా ఆందోళన చెంది అవసరానికి మించి**

**అడ్వాన్సు గా బుకింగ్ చేసుకోవద్దని తెలిపారు**

**మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**





**మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 13(ప్రజా ప్రతిభ )**

మెదక్ జిల్లాల్లో గృహావసరాలకు ఎల్.పి.జి సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని కలెక్టరేట్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎస్పీడీవి శ్రీనివాసరావు,జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3,84373 కనెక్షన్లు కలవని16 గ్యాస్ ఏజెన్సీల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందన్నారు హోటల్స్, రెస్టారెంట్లలో అక్రమ గ్యాస్ నిల్వలపై దాడులు నిర్వహించి 44 సిలిండర్లను సీజ్ చేసాం. అని వెల్లడించారు.ప్రజలు అనవసరంగా ఆందోళన చెంది అవసరానికి మించి అడ్వాన్సు గా బుకింగ్ చేసుకోవద్దనీ జిల్లా కలెక్టర్ సూచించారు.జిల్లాలో గృహ వినియోగదారులకు వంట గ్యాస్ సరఫరా సాధారణంగా మరియు నిరంతరాయంగా కొనసాగుతోందని తెలిపారు.. ప్రభుత్వ హాస్పిటల్లో, హాస్టల్లో, ఓల్డ్ ఏజ్ హోమ్ లో, పాఠశాలల్లో, అత్యవసర సేవలలో గ్యాస్ కొరత లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు.అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు.తాజాగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేశామన్నారు.అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామన్నారుజిల్లా వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్యాస్ సమస్యలు ఉంటే 9391942254 నెంబర్ ను సంప్రదించాలన్నారు.పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు.జిల్లాలో ఎక్కడైనా గ్యాస్ సరఫరాలో అంతరాయం కలిగే పరిస్థితులు లేదా అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించిన పక్షంలో, సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేసి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.వినియోగదారుల హక్కులను పరిరక్షించడం మరియు పారదర్శకంగా సేవలు అందించడం ప్రతి గ్యాస్ ఏజెన్సీ యొక్క బాధ్యతగా గుర్తు చేశారు ప్రజలు గ్యాస్ కొరతపై వస్తున్న అపోహలను నమ్మకూడదని, జిల్లాలో గ్యాస్ నిల్వలు మరియు సరఫరా పూర్తిగా సమృద్ధిగా ఉన్నాయని పేర్కొన్నారు. ఏదైనా సమస్యలు, ఆలస్యం లేదా ఇబ్బందులు ఎదురైన సందర్భంలో సంబంధిత అధికారులకు లేదా గ్యాస్ ఏజెన్సీలకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపరచవచ్చునికలెక్టర్ వెల్లడించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో గ్యాస్ కొరత ఉందని వదంతులు పుట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినియోగదారులు కూడా గ్యాస్ బుకింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్యాస్ బుకింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండి ఎలాంటి లింక్ లు వచ్చిన ఓపెన్ చేయకుండా తగు జాగ్రత్తలు వహిస్తూ సైబర్ క్రైమ్ కు గురి కావొద్దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద, డిపిఆర్ఓ రామచంద్ర రాజు, ఏపీఆర్ఓ బాబురావు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

### కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు గుర్కా జైపాల్

## యాదవ్ మాతృమూర్తి గుర్కా మంగమ్మ దశదినకర్మ



**తలకొండపల్లి మార్చి 13 ప్రజా ప్రతిభ**

మాజీ కల్వకుర్తి శాసనసభ్యులు గుర్క జైపాల్ యాదవ్ మాతృమూర్తి మంగమ్మ దశదినకర్మ కార్యక్రమం లో పాల్గొన మాజీ తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం లో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, మాజీ జెడ్పిటిసి పద్మ నర్సిమా ముదిరాజ్, మాజీ సర్పంచ్ జ్యోత్తయ్య, వెల్జాల్ సర్పంచ్ వెంకటేష్, విష్ణువర్ధన్ యాదవ్ వెంకటేష్ అన్న మిత్రమండలి ముఖ్యనాయకులు బుచ్చి బాబు, చౌటి సతీష్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు

## ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలు

### - మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్




**కల్వకుర్తి మార్చి 13, ( ప్రజా ప్రతిభ ) ;**


రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలున్న వారికి ఇచ్చే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని ఫంక్షన్ హాల్ లో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఉపవాస దీక్ష ఉన్న ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఎంతో పుణ్యమని అన్నారు. గంగా జమునా తహేజిబ్ లా కులమతాలకతీతంగా కలిసిమెలిసి పండుగలు జరుపుకుందామని అన్నారు. కార్యక్రమంలో ఆమనగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, పాపిశెట్టి రామకృష్ణ,మైనార్టీ నాయకులు ఖలీల్, టిప్పు సుల్తాన్, బుచ్చిబాబు,తాజా మాజీ ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ మండల ,జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి....

### - పరీక్షా కేంద్రాలను

### సందర్శించిన మండల విద్యాధికారి ఉమారాణి....




**కొల్చారం, మార్చి 13(ప్రజా ప్రతిభ):-**

మెదక్ జిల్లా కొల్చారం మండలంలో మార్చి 2026 సంవత్సరానికి నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల విద్యాధికారి ఉమారాణి తెలిపారు. శుక్రవారం కొల్చారం మండలంలో మొత్తం నాలుగు పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో కలిపి మొత్తం 690 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు విద్య అధికారి ఉమా రాణి తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు ఇతర మౌలిక వసతులు అన్ని సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయడానికి తగిన చర్యలు తీసుకున్నామని చెప్పారు.

అలాగే, విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా తల్లిదండ్రులు కూడా సహకరించాలని మండల విద్యాధికారి సూచించారు.పదవ తరగతి పరీక్షలు విద్యార్థులందరికీ మండల విద్యాధికారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# మెదక్‌లోని భారత్ గ్యాస్ ఏజెన్సీ తనిఖీ

## -ఆర్డీవో రమాదేవి



**మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 13.(ప్రజా ప్రతిభ )**

మెదక్ లోని భారత్ గ్యాస్ ఏజెన్సీ నీ ,పలు హోటళ్లలో మెదక్ ఆర్డీవో రమాదేవి తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ.. ఎలాంటి గ్యాస్ కొరతను సృష్టించవద్దన్నారు.

https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721

# చేగుంటలో పేకాటపై పోలీసుల దాడి

**పేకాట ఆడుతున్న ఆరుగురి పై కేసు నమోదు,.**

**రూ.57,830నగదు, 3 ఫోన్లు స్వాధీనం.**

**మెదక్ జిల్లా ఎస్పీ, డి. వి. శ్రీనివాస రావు.**




మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 13(ప్రజాప్రతిభ )

మెదక్జిల్లా లోని చేగుంట మండలం బోనాల గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్ననమ్మ దగిన సమాచారంతో పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.57,830 నగదు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మడుగుల అరుణ్, కేదారి చంద్రం, చిట్టం వెంకటేష్, పరా ప్రవీణ్, గోపాటి పెంటయ్య, మచ్చు శ్రీకాంత్‌లను పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఈ దాడి నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఘటనపై చేగుంట పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్ వంటి అక్రమ చర్యల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువత ఇలాంటి చెడు మార్గాలకు దూరంగా ఉండాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 100కు తెలియజేయాలని ప్రజలను కోరారు.

## పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్

# 163 బిఎన్ ఎస్ ఎస్ అమలు

**- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,.**

మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 13(ప్రజా ప్రతిభ )




మెదక్ జిల్లాలోఈ నెల 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించ బడనున్న పదో తరగతి ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరఫున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జిల్లాలోని పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ పాత సెక్షన్ 144 సిఆర్‌పిసి అమలులో ఉంటుందని వెల్లడించారు.ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా చేరడం నిషేధం. అలాగే పరీక్షా కేంద్రాల సమీపంలో ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు లేదా మైకులు, డీజేలతో ఊరేగింపులు నిర్వహించరాదని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు కేంద్రాల సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు మరియు స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు.పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు వంటి నిషేధిత వస్తువులు తీసుకురావడానికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పరీక్షలు రాసే విద్యార్థులందరూ ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు విద్యార్థులకు "ఆల్ ది బెస్ట్" తెలిపారు.

# ఘనంగా ధనలక్ష్మిదేవి జాతర వేడుకలు



శివ్వంపేట, మార్చి 13 ( ప్రజా ప్రతిభ ) :

మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో ధనలక్ష్మి దేవి జాతర ఉత్సవాలు శుక్రవారం నాడు ఆలయ ధర్మకర్త ఇసుగారి చిన్న నరసయ్య, ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అమ్మవారికి అభిషేకం, ధనలక్ష్మి దేవి కళ్యాణం, పటం వేయడం, ఒగ్గు కథలు. ఉదయం నుండి భక్తులు ధనలక్ష్మి అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించుకున్నారు. సాయంత్రం బండ్లు, బోనాలు, పోతరాజు వీరంగం కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి సభ్యులు మహేష్ గుప్తా, జిల్లా ఎంపీపీల ఫోరం మాజీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,శివ్వంపేట సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేష్, వార్డు సభ్యులు, ధనలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ధర్మకర్త ఇసు గారి చిన్న నరసయ్య, ఆధ్వర్యంలో అతిథులకు శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు.

# కొంగోడు గ్రామంలో గ్రామ సభ...

కొల్చారం,మార్చి13(ప్రజా ప్రతిభ):-

మెదక్ జిల్లా కొల్చారం మండలం కొంగోడ్ గ్రామం లో గ్రామ పంచాయతీ సెక్రెటరీ సర్పంచ్ దుబ్బ గల్ల స్వామి అధ్యక్షతన గ్రామ సభ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశం లో సహన సంస్థ ప్రతినిధి సత్యనారాయణ మాట్లాడుతూ సహన సంస్థ అనేది బాలల హక్కుల ను కాపాడాలి భాల్య వివాహాలు చేయరాదు సున్నా నుండి 18 సంవత్సరాల పిల్లలందరు చదువుకోవాలని బడి ఈడూ పిల్లలు బడిలో ఉండాలి. బాల కార్మికులు లేని ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దాలని అలాగే పిల్లలో అంతరించిపోతున్న కలలు కోలాటం ఆటలు జాడకొప్పు భజన తబల కొట్టడం వంటివి పిల్లలో నేర్పించాలని ఈ కళలకు జీవం పోయాలి పిల్లలో బడి అంటే కల్చరల్ ఆక్టివిటీస్ కూడా ఒక మంచి ఉత్సాహం అని సహన సంస్థ సంకల్పం ఈ సంస్థ కార్పెడ్ స్వచ్ఛంద సంస్థ సలహా సూచన తో పనీ చేస్తుంది . అని పరిచయం చేయడం జరిగింది. భవిష్యత్తులో లో మా గ్రామంలో బాల కార్మికులు లేకుండా డ్రాపౌట్స్ లేకుండా చేస్తామని వచ్చే నెల సమావేశం లో గ్రామం తరుపున తీర్మానం చేస్తామని నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశం లో గ్రామ సర్పంచ్ దుబ్బ గల్ల స్వామి, ఉప్ప సర్పంచ్ సిద్ది రాములు, పంచాయతీ సెక్రెటరీ నాగేష్, పంచాయతీ వార్డ్ మెంబర్లు యన్నారం యాదగిరి, తుపాకుల స్వప్న, మంగలి లత, అంగన్వాడి టీచర్ మంజుల, జడ్పీహెచ్ఎస్ పాఠశాల హెడ్ మాస్టర్ రమేశ్వర ప్రసాద్, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ జలీల్,



బీట్ ఆఫీసర్ నవనీత, గ్రామ ప్రజలు మహేష్ , కొత్త గోపాల్, సాలె అశోక్ , గంపల సత్యనారాయణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గందరగోళం వద్దు....

# కావలసినంత గ్యాస్ ఉంది

**గ్యాస్ సరఫరాపై అపోహలు పడకండి.**

**ఎలాంటి భయాందోళనకు గురి కావొద్దు.**


**బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కోరత లేదు**

**అపోహలను అడ్డు పెట్టుకుని బ్లాక్ చేస్తే ఉపేక్షించేది లేదు చర్యలు కఠినంగా ఉంటాయి.**

**జిల్లాలో సమన్వయ కమిటీలతో తక్షణం సమావేశం ఏర్పాటు చెయండి.**

**గ్యాస్ కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలి.**

**సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంతోటే ఈ దుస్థితి.**







మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 13(ప్రజా ప్రతిభ )

గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులకు,విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ సంస్థలకు,ఆశ్రమాలకు ప్రాధాన్యతప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీకలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్ల వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణఅమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్ట్యా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.మెదక్ కలెక్టరేట్ కార్యాలయం నుండి జిల్లా ఎస్పీడీవి శ్రీనివాసరావు, తో కలిసి కలెక్టర్ ప్రతిమ సింగ్ పాల్గొన్నారుప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు.సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు.ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు,విద్యాసంస్థల కు,వృద్ధాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు.రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు.అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు.తాజాగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు.పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ..జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలకు అవసరమైన మేరకు గ్యాస్ సిలిండర్ల స్టాక్ అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. ప్రజల గృహ అవసరాలకు సరిపడినన్ని గ్యాస్ సిలిండర్లు అందిస్తామని వివరించారు. గ్యాస్ సిలిండర్ల లభ్యతపై ప్రజలెవరు ఆందోళన చెందవద్దని, ఎట్టి పరిస్థితుల్లో అసత్య వార్తలను నమ్మవద్దని ఆమె ప్రజలను కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్,, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు,...మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, జిల్లా పౌరసరపాల అధికారి నిత్యానంద్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆర్థిక సర్వే 2026 ట్యాబ్స్ ద్వారా డేటా సేకరణ

**మెదక్ జిల్లా ప్రజలందరూ సహకరించాలి.**

**ముఖ్య ప్రణాళిక అధికారి సిహెచ్, సురేష్.**

మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 13(ప్రజా ప్రతిభ )

సామాజిక ఆర్థిక సర్వే 2026 జనవరి నుండి 2026 డిసెంబర్ వరకు నిర్వహించబడుతుందని ప్రజలందరూ సహకరించాలని ముఖ్య ప్రణాళిక అధికారి . సిహెచ్ సురేష్ చెప్పారు.

మండల ప్రణాళిక మరియు గణాంక అధికారులకు శిక్షణ తరగతులు మెదక్ జిల్లా సిపిఓ కార్యాలయంలో సిపిఓ శ్రీ సిహెచ్.సురేష్ మరియు ఎస్వో బి. పద్మజ అధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య ప్రణాళిక అధికారి సిహెచ్ సురేష్ మాట్లాడుతూ సామాజిక ఆర్థిక ఈ సర్వే ద్వారా దేశంలోని ఉపాధి, నిరుద్యోగిత స్థితిగతులు, కార్మిక శక్తి పరిస్థితులు, నమోదు కాని పారిశ్రామిక, వాణిజ్య సేవా రంగాల ఆర్థిక అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, ఆ డేటా ఆధారంగా వివిధ విధాన రూపకల్పనలు జాతీయ గణాంకాలు సిద్ధీకరణకు మద్దతు అందించడానికి ఈ సర్వే నిర్వహించబడుతోంది. అని వివరించారు.సర్వే ముఖ్య లక్ష్యాలు: వివరిస్తూ- ఉపాధి, నిరుద్యోగిత స్థితిగతులు తెలుసుకోవడం -కార్మిక శక్తి పరిస్థితులు అంచనా వేయడం నమోదు కానివి అనగా అసంఘటిత రంగం (ప్రభుత్వ చట్టాలు, ఫ్యాక్టరీల చట్టం, కనీస వేతనాల చట్టం, ఇతర ప్రభుత్వ రిజిస్ట్రేషన్స్ లేనటువంటివి) పారిశ్రామిక, వాణిజ్య మరియు సేవా రంగాల ఆర్థిక అంశాల సమాచారం సేకరించడం. ఉంటుందన్నారు.మెదక్ జిల్లాలో జరిగే సామాజిక సర్వేకు ప్రజలందరూ సహకరించి, ఖచ్చితమైన గణాంకాలు సిద్ధం చేయడంలో సహకరించాలన్నారు.అంతకుముందు ఫీల్డ్ సిబ్బందికి ట్యాబ్స్ అందించారు -ట్యాబ్స్ ద్వారా డేటా సేకరణ ప్రక్రియ శిక్షణ సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గణాంక అధికారి శ్రీమతి బి.పద్మజ, ఉప గణాంక అధికారులు బి.రవి, యం. శ్రీనివాస్, పి. జ్యోతి మరియు జిల్లాలోని మండల ప్రణాళిక మరియు గణాంక అధికారులు పాల్గొన్నారు.



# స్వయం ఉపాది పథకాలకై దరఖాస్తుల ఆహ్వానం

మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 13(ప్రజా ప్రతిభ )


జిల్లా షెడ్యూల్డు కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లి.. మెదక్ జిల్లాలో 2025-26 వార్షిక ప్రణాళిక అమలు చేయుటకు 236.60 లక్షలలో రూపాయలతో 249 మంది లబ్దిదారులకు ఆర్థిక సహాయము చేయుటకొరకు లక్ష్యముగా నిర్ణయించడం జరిగినదని,రవాణా రంగంఇ వి.ద్విచక్రవాహనములు యూనిట్ విలువ 1.00 లక్ష రూపాయలకు గాను 119,యూనిట్లు, ఇ .వి ఆటో రిక్షాలు ఎలక్ట్రిక్ వాహనములు యూనిట్ విలువ 3.00 లక్షల రూపాయలకు గాను 59 యూనిట్లు మెదక్ జిల్లాకు లక్ష్యముగా నిర్ణయించడం జరిగినదన్నారు. వ్యవసాయ రంగము పథకము క్రింద సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ యూనిట్ విలువ 3.00 లక్షల రూపాయలు నుండి 7.00 లక్షల రూపాయలు 12 యూనిట్లు లక్ష్యముగా నిర్ణయించడం జరిగినదనీ తెలిపారు.ట్రైనింగ్ ప్రోగ్రామ్: స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ క్రింద 59 యూనిట్లు లక్ష్యముగా నిర్ణయించడం జరిగినది.పైన పేర్కొన్న అన్ని పథకాలకు రూ.1.00 లక్షలోపు యూనిట్ విలువ వాటికీ 90శాతం సబ్సిడి, రూ.1.00 నుండి 2.00 లక్షల లోపు యూనిట్ విలువ వాటికీ 80శాతం సబ్సిడి.. రూ.2.00 లక్షల నుండి 4.00 లక్షల వరకు యూనిట్ విలువ వాటికీ 70శాతం సబ్సిడీ, రూ.4.00 లక్షల పైన ఉన్న యూనిట్ విలువనకు 60శాతం సబ్సిడీ మించకుండా అందజేయబడును. చదువుకొని నిరుద్యోగులుగా ఉన్న అభ్యర్థులు షెడ్యూల్డు కులాల కార్యాచరణ ప్రణాళిక ద్వారా ఆర్థిక సహాయము పొందుటకు .తూగోబీమ్ఘ్ర .కగ్ .గవర్నమెంట్ .ఇన్ వెబ్ సైట్ లో లబ్దిదారులు తమ వివరాలు ఆధార కార్డు, ఆదాయం, రేషన్ కార్డ్, కులధృవీకరణ పత్రము, ఫోటో, సదరము సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్ మరియు పట్టాదారు పాస్ బుక్ నమోదు చేసుకోవాలనీ, వయస్సు జూలై 1 నాటికి 21 నుండి 50 సంవత్సరాల వరకు ఉండాలి. వ్యవసాయ పథకాలకు జూలై 1 నాటికి 21-60 సంవత్సరాలు స్వయం ఉపాధి కార్యక్రమాల కోసం నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమానికి 18 నుండి 45 సంవత్సరాలు మరియు వేతన ఉపాధి కార్యక్రమాలకు 18 నుండి 35 సంవత్సరాలు. గత 5 సంవత్సరములలో ఎస్సీ కార్పొరేషన్ నుండి లబ్ది పొందిన కుటుంబాల వారు అనర్హులు. స్వయం ఉపాది పథకాలకు గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2.00 లక్షల వరకు ఆదాయం ఉన్నవారు అర్హులు అన్నారు.


దరఖాస్తులు తేది:17.03.2026 లోపు ఆన్ లైన్లో దరఖాస్తు చేసే, హార్డ్ కాపీలను పూర్తి చేసి సంబంధిత మండల పరిషత్తు అభివృద్ధి అధికారి మున్సిపల్ కమీషనర్ కార్యాలయాల్లో సమర్పించాలి. జిల్లా స్థాయి కమిటీ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయడం జరగుతుందనీ జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి అధికారి విజయలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.


## వాజేడు ట్రైబల్ వెల్ఫేర్ ఎడ్యుకేషనల్
# ఇనిస్టిట్యూట్‌లో విద్యార్థుల దయనీయ పరిస్థితి

- మూడు నెలలుగా విద్యుత్ బల్బులు వెలగక, ఫ్యాన్లు తిరగక విద్యార్థుల ఇబ్బందులు
- ప్రభుత్వ అధికారుల తక్షణ జోక్యం కోరుతున్న తల్లిదండ్రులు







ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 13 ( ప్రజా ప్రతిభ)

ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన వాజేడు మండలంలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్‌లో చదువుతున్న గిరిజన విద్యార్థులు తీవ్రమైన అసౌకర్యాల మధ్య విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విద్యాసంస్థలో పదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు తరగతులు నిర్వహించబడుతున్నాయి. అయితే హాస్టల్‌లో నివసిస్తున్న విద్యార్థులు గత మూడు నెలలుగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నట్లు సమాచారం అందుతోంది.హాస్టల్‌లో విద్యార్థులు నివసించే గదుల్లో గత మూడు నెలలుగా విద్యుత్ బల్బులు వెలగకపోవడం, ఫ్యాన్లు తిరగకపోవడం వంటి సమస్యలు కొనసాగుతున్నాయని తల్లిదండ్రులు తెలిపారు. దీంతో రాత్రి సమయంలో విద్యార్థులు చీకట్లోనే చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొనగా, ఎండ తీవ్రత కారణంగా ఫ్యాన్లు పనిచేయక నిద్రపోవడంలో కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రాథమిక సౌకర్యాలు లేకపోవడం వల్ల విద్యార్థుల ఆరోగ్యం, చదువుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అలాగే విద్యార్థులకు అందించే భోజనాల్లో కూడా ప్రభుత్వం నిర్ణయించిన మెనూను పాటించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గిరిజన సంక్షేమ శాఖ మార్గదర్శకాల ప్రకారం అందించాల్సిన ఆహారం ఇవ్వకుండా, ఇనిస్టిట్యూట్ నిర్వహణ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు.ఇంకా ఈ ఇనిస్టిట్యూట్ ఏజెన్సీ ప్రాంతంలో ఉండటంతో సంబంధిత అధికారులు తరచుగా పర్యవేక్షణ చేయకపోవడం వల్ల సమస్యలు మరింత పెరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎవరికి తెలియజేయాలో తెలియక అయోమయంలో ఉన్నారని కూడా తల్లిదండ్రులు తెలిపారు.ఈ నేపథ్యంలో ములుగు జిల్లా వాజేడు మండలంలోని ట్రైబల్ వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్‌లో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు వెంటనే పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. హాస్టల్‌లో విద్యుత్, ఫ్యాన్లు, వసతి సౌకర్యాలు, సరైన ఆహారం వంటి ప్రాథమిక సదుపాయాలను వెంటనే కల్పించి విద్యార్థులకు అనుకూలమైన విద్యా వాతావరణం ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.అలాగే ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి నిర్లక్ష్యానికి కారణమైన బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చదువుతున్న గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## జిల్లాలో సమన్వయ కమిటీలతో
# తక్షణ సమావేశం ఏర్పాటు చెయండి


గ్యాస్ కొరత అంటూ వస్తున్న అపోహలను తిప్పికొట్టాలి

రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

ములుగు జిల్లా బ్యూరో, మంచి 13,( ప్రజా ప్రతిభ ):

గ్యాస్ కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని, గ్యాస్ సరఫరా పై అపోహలు నమ్మవద్దని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గ్యాస్ సిలిండర్ల పై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంతోటే ఈ దుస్థితి ఏర్పడిందని,గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులకు, విద్యా సంస్థలతో పాటు ప్రభుత్వ సంస్థలకు,ఆశ్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ పర్యవేక్షణ జరుగుతుందని మంత్రి తెలిపారు.అమెరికా-ఇరాన్ కు మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్ట్యా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ములుగు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు.సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు.ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు,విద్యాసంస్థలక,వృద్దాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు.రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు.అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు.తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు, సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు.పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి , గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు.

అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని, గృహ వినియోగ దారులకు సరిపడా గ్యాస్ సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ యాసంగి ధాన్యం సేకరణ కు గన్నీలు,ధాన్యం నిల్వ కు స్పేస్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాలలో వరి సాగు పెరిగిందని,పంటల స్థితి గతులు ననుసరించి సాగు నీరు అందిస్తూ వైవిధ్యత పంటలను ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, ప్రజలకు అవసరమైన మేరకు స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలను కోరారు. అలాగే జిల్లాలో రైతులకు సరిపడిన సాగునీరు అందుబాటులో ఉందని చెప్పారు.అసత్య ప్రచారాలను ఆసరాగా చేసుకుని బ్లాక్ మార్కెటింగ్ చేసిన సిలిండర్లను ఉద్దేశపూర్వకంగా బ్లాక్ చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, డి సి ఎస్ ఓ ఫైజల్ హుస్సేన్, ఇరిగేషన్ ఈ ఈ అప్పలనాయుడు, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# పరీక్ష సెంటర్లు సిద్ధం

విద్యార్థులు గంట ముందు హాజరు కావాలి

మండల విద్యాధికారి బుచ్చ నాయక్

శివ్వంపేట, మార్చి 13 ( ప్రజా ప్రతిభ ) :



జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశానుసారము శివ్వంపేట మండల పరిధి లోని మూడు సెంటర్లలో పదో తరగతి విద్యార్థులు బాలురు 298, బాలికలు 269 మొత్తం 567 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్నారు. భాగంగా దొంతి, శివ్వంపేట , మరియు గోమారం సెంటర్లో అన్ని వసతులు కల్పిస్తూ విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయుటకు తగు చర్యలు తీసుకున్నాం అని ఎంఈఓ బుక్స్ నాయక్ తెలిపారు. విద్యార్థులు ప్రతి సెంటర్ కి గంట ముందు చేరుకోవాలని తెలియజేశారు.ం

## ఘనంగా నియోజకవర్గ యువజన కాంగ్రెస్
## అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి జన్మదిన వేడుకలు



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 13: ( ప్రజా ప్రతిభ )

ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ములుగు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి మరియు స్త్రీ--శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క సుమన్ రెడ్డిని శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ ప్రయాణం చేసే ముందు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పిలుపునిచ్చారు. జన్మదినాన్ని పురస్కరించుకుని యువజన నాయకుడు మారం సుమన్ రెడ్డి హెల్మెట్లు పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల బిక్షపతి చంద్రకళ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, మండల అధ్యక్షులు చంద్ పాషా తదితరులు పాల్గొని సుమన్ రెడ్డికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా, నియోజకవర్గ, బ్లాక్, మండల మరియు గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో
# విద్యార్థులు పరీక్షలు రాయాలి

జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. సిద్ధార్థ రెడ్డి



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 13: ( ప్రజా ప్రతిభ )

ములుగు జిల్లా వ్యాప్తంగా ఈరోజు నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. సిద్ధార్థ రెడ్డి తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 20 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ మరియు ఒక డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌ను నియమించినట్లు వెల్లడించారు. అలాగే జిల్లాలో ఉన్న మూడు సి-సెంటర్లకు ప్రత్యేకంగా కస్టోడియన్లను నియమించామని వివరించారు.పరీక్షా కేంద్రాలకు హాల్ టికెట్ తప్ప ఇతర ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురావద్దని విద్యార్థులకు సూచించారు. పరీక్షకు కనీసం గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకుని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన తెలిపారు.జిల్లాలో మొత్తం 3,290 మంది విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో త్రాగునీటి వసతి, అవసరమైన వైద్య సదుపాయాలు, పరీక్షా గదుల్లో తగినంత వెలుతురు మరియు గాలి ఉండేలా చర్యలు తీసుకోవాలని సెంటర్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు జూమ్ సమావేశం ద్వారా సూచనలు ఇచ్చినట్లు తెలిపారు.విద్యార్థులు అవసరంలేని వస్తువులను తీసుకువస్తే పరీక్షా కేంద్రం బయట ఏర్పాటు చేసిన క్లాక్ రూమ్‌లో భద్రపరచుకోవచ్చని తెలిపారు. తప్పనిసరిగా హాల్ టికెట్ తీసుకురావాలని, ఒకవేళ హాల్ టికెట్ పోయినట్లయితే ఇంటర్నెట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్‌ను కూడా అనుమతిస్తామని చెప్పారు.

పరీక్షల నిర్వహణలో పాల్గొనే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినట్లయితే నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి హెచ్చరించారు.

https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721

## నేడు వెంకటాపురం మండలంలో

# భద్రాచలం ఎమ్మెల్యే పర్యటన



వెంకటాపురం నూగూరు మార్చి 13 ప్రజా ప్రతిభ..

భద్రాచలం నియోజకవర్గం లోని ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు శనివారం విస్తృతంగా పర్యటించనున్నారు. మండలంలోని వివిధ ప్రభుత్వ అభివృద్ధి పథకాలు, సిమెంటు రోడ్ల నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ళు తదితర అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరుపుతారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక సమావేశంలోమండలంలోని సర్పంచులతో, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించనున్నారని సమాచారం . ఈ సందర్భంగా మండల రెవెన్యూ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు ను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు, అనేక కార్యక్రమాల్లో పాల్గొన నున్నట్లు అధికారులు, కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

## టెన్త్ విద్యార్థులకు ప్యాడ్లు

# పెన్నులు వాటర్ బాటిల్ పంపిణీ




వెంకటాపురం నూగూరు మార్చ్ 13 ప్రజా ప్రతిభ..

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని చిరుత పల్లి బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థినులకు వెంకటాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ తాటి సరస్వతి ప్యాడ్లు, పెన్నులు, వాటర్ బాటిల్లు పంపిణీ చేశారు. ఎటువంటి ఒత్తిడిలకు గురికాకుండా, పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని, తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, ఈ సందర్భంగా విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ఉప సర్పంచి షర్ఫుద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు. వెంకటాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ ఔదార్యం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# పాఠశాలకు రెండు బీరువాలు బహుకరణ



నడిగూడెం,మార్చి 13 (ప్రజా ప్రతిభ):

మండల కేంద్రంలోని కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రెండు బీరువాలను స్థానిక, విశ్రాంత ఉపాధ్యాయులు పందిరి వెంకటరెడ్డి వారి తల్లి దండ్రులైన పెదరామచంద్రారెడ్డి, లక్ష్మమ్మ జ్ఞాపకార్థం బహుకరించారు.ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తాను ఇదే పాఠశాలలో విద్యాభ్యాసం చేశానని,ఈ పాఠశాలతో తన అనుబంధాన్ని వ్యక్త పరిచారు.పాఠశాల ప్రాధోపాధ్యాయులు మసరం శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు దాత వెంకట్ రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, మిరాజుద్దీన్,యం డి మౌలాన, కత్తి వెంకటేశ్వర్లు, అహల్యాదేవి, బి వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, నవీన్, పర్వతాలు,లలిత తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు

## ఒత్తిడికి గురిగావద్దని ప్రశాంతతతో పరీక్షకు హాజరు కావాలని..

### చౌటుప్పల్ డిఎస్పి మధుసూదన్ రెడ్డి అన్నారు...

చౌటుప్పల్ మార్చి 13(ప్రజా ప్రతిభ)



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్షలు హాజరయ్యే విద్యార్థులు ఒత్తిడి గురిగావద్దని ప్రశాంతతో పరీక్షకు హాజరుకావాలని చౌటుప్పల్ డి.ఎస్.పి మధుసూదన్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ విద్యాలయం, అంకిరెడ్డిగూడెం మైనార్టీ గురుకుల పాఠశాల, అంకిరెడ్డి గూడెం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఓరుగంటి ఎట్టయ్య అంజమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుమారుడు వరగంటి శ్రీనివాస్ గౌడ్ సమకూర్చిన 300 పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, డి.ఎస్.పి మధుసూదన్ రెడ్డి చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... పదవ తరగతి విద్యార్థికి ఈ పరీక్ష తొలిమెట్టని తెలిపారు. ఉన్నంత శిఖరా లు అధిరోధించిన ప్రతి వ్యక్తి ప్రభుత్వ పాఠశాలలోనే చదివాడని అన్నారు. విద్య పేదరికం కి అడ్డు కాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్, ఎంఈఓ గురువారావ్, కౌన్సిలర్ లు బత్తుల వాణీ విప్లవ గౌడ్, బద్రి గాలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, భవాని, బాలకృష్ణ, శివ జ్యోతి, నాయకులు తూర్పునూరి రవి గౌడ్, బొమ్మిరెడ్డి సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

## మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ

# గద్దెలపై చలవ పందిర్లు ఏర్పాటు చేయాలి

- ఆలయ అభివృద్ధి పనులలో వేగం పెంచాలి.
- ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి గృహప్రవేశానికి సిద్ధం చేయాలి.
- అంగన్వాడి విద్యార్థులకు పొష్టిక ఆహారం అందించాలి.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, మార్చి 13( ప్రజా ప్రతిభ )



మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెలపై చలవ పందిర్లు ఏర్పాటు చేయాలని, ఆలయ అభివృద్ధి పనులలో వేగం పెంచాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అంగన్వాడి విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్.ఎస్ తాడ్వాయి మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను, 99 రోజుల ప్రజా ప్రణాళిక ప్రగతి పాలన లో భాగంగా ఊరట్టం గ్రామపంచాయతీ కొత్తూరు హ్యాబిటేషన్ లో జరుగుతున్న పారిశుధ్య పనులను, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతల గద్దెలపై చలువ పందిర్లు ఏర్పాటు చేయాలని, ఆలయ ప్రాంగణంలోని డ్రైనేజీ సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని, ఆలయ రిలేయింగ్ ఫ్లోరింగ్ పనులలో వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ 99 రోజుల ప్రజా ప్రణాళిక ప్రగతి పాలన లో భాగంగా ఊరట్టం గ్రామపంచాయతీ కొత్తూరు హ్యాబిటేషన్ లో జరుగుతున్న పరిశుభ్రత కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ గ్రామం లో మురికి కాలువలను శుభ్రం చేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంలో స్వయంగా భాగస్వామ్యం కావాలని గ్రామపంచాయతీ పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చూసుకోవాలని అన్నారు. పరిశుభ్రత, పారిశుధ్యం వంటి కార్యక్రమాలు చేపట్టిన అందరూ గ్రామాలలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చి విజయవంతం చేయాలన్నారు.అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు. వివిధ దశలలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకొని ఉగాది పండగ వరకు గృహ ప్రవేశాలు చేయాలని లబ్ధిదారులకు సూచనలు చేశారు.అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, స్టాక్ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని పిల్లలకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేసే పాల ప్యాకెట్ పై ఉండే ముద్రణ తేదీలను గమనిస్తూ గడువు దాటిన వాటిని గుర్తించాలని సిబ్బందిని ఆదేశించారు.పిల్లల ఎత్తు, బరువులను తరచు పరిశీలిస్తూ రక్తహీనతతో ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అంగన్వాడీ కేంద్రం పరిసరాలు శుభ్రంగా ఉండాలని, పిల్లలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రీ-స్కూల్ బోధన లో భాగంగా చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యాబోధన చేయాలని, పిల్లలు ఉత్సాహంగా ఉండేలా వాతావరణాన్ని కల్పించాలని, టీచర్లకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వీరస్వామి, డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీధర్, ఆర్ అండ్ బి డి ఈ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు రోహిణి, ఊరట్టం గ్రామపంచాయతీ సర్పంచ్ కోరం శైలజ, వెంకటేష్ నాగమణి ప్రజాప్రతినిధులు, మేడారం ఆలయ గుత్తేదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 13( ప్రజా ప్రతిభ )





ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.99 రోజుల ప్రజా ప్రణాళిక లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ గోవిందరావుపేట మండలంలోని పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హాజరు పట్టికను పరిశీలించి, అందరూ రెగ్యులర్ గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యులు ఇతర సిబ్బంది సమయానికి సమయపాలన పాటిస్తున్నారా లేదా ఉచితంగా మందులు సరఫరా చేస్తున్నారా లేదా అనే అంశాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. వైద్యులు ఇతర సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలని ప్రజలు వేచి ఉండే పరిస్థితి రాకూడదని సూచించారు. గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచేలా అవగాహన కల్పించాలని వైద్యులను ఆదేశించారు.ఆసుపత్రిలో అత్యవసర మందుల కొరత లేకుండా చూసుకోవాలని, ఫార్మా స్టాక్ రిజిస్టర్‌ను ప్రతిరోజూ అప్‌డేట్ చేయాలని ఫార్మసిస్ట్‌ను సూచించారు. ఆరోగ్య కేంద్రంలో నిరుపయోగమైన అయినా పరికరాలను తొలగించాలని, ఆరోగ్య కేంద్రం చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించి , పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.ఆసుపత్రి వార్డులు, వాష్‌రూమ్‌లను నిరంతరం శుభ్రం చేయించాలని, వైద్యం కోసం వచ్చేవారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మధు, ఇతర సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

### ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బూత్ లెవల్ ఆఫీసర్‌ను నియమించాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.




ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 13( ప్రజా ప్రతిభ )

ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ప్రతి పోలింగ్ స్టేషన్ కు బూత్ లెవెల్ ఆఫీసర్ ను నియమించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాదు నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ములుగు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏ ఈ ఆర్ ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి బూతు స్థాయి ఏజెంట్ల నియామకానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, ఆర్డీవో ను ఆదేశించారు. తహసిల్దార్లు మ్యాపింగ్ లో ఎలాంటి పొరపాటులకు తావునీయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ వెంకటేష్, ఎలక్షన్ సెల్ సూపరిండెంట్ సలీం పాషా, ములుగు తహసీల్దార్ విజయభాస్కర్, ఎలక్షన్ డ్యూటీ నితీష్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



https://prajaprathibha.com RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం · తెలుగు దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts



### గిరిజన బాలికల గురుకులం పాఠశాల

# భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలి

**భవనాలు లేక మూడేళ్లుగా వాజేడులో కొనసాగింపు.**

**ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన గిరిజన సంఘాలు.**









వెంకటాపురం నూగూరు మార్చి 13 ప్రజా ప్రతిభ..

ములుగు జిల్లా వెంకటాపురం మండలానికినికి మూడు సంవత్సరాల క్రితం ప్రభుత్వం గిరిజన బాలికల గురుకులం పాఠశాల మంజూరు చేసింది. కొత్తగా మంజూరైన పాఠశాల నిర్వహణకు భవనాలు లేకపోవడంతో, ప్రభుత్వం తాత్కాలికంగా వాజేడు లో మూడేళ్లుగా గురు కులం పాఠ శాల నిర్వహిస్తున్నారు. అయితే గిరిజన బాలికల గురుకులం పాఠశాల భవనాల నిర్మాణం కొరకు ప్రభుత్వం వెంకటాపురం మండలం వీరభద్రారం సమీపంలో 7 ఎకరాలు పైగా ప్రభుత్వ భూమిని భవనాలు నిర్మాణం కోసం కేటాయించింది. భూమిని అయితే కేటాయించారు కానీ భవనాలు నిర్మించేందుకు, నిధులు కేటాయించకపోవడంతో వాజేడు లో నిర్వహిస్తున్న పాఠశాలలో విద్యార్థినులు ఇరుకైన గదుల్లో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. గిరిజన బాలికల గురుకులం పాఠశాలకు భవనాలు మంజూరు చేయాలని, నిధులు కేటాయించాలని కోరుతూ, శుక్రవారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావును, వారి క్యాంపు కార్యాలయంలో గిరిజన సంఘాల నాయకులు కలిసి సమస్యను విన్నవించారు. గురుకులం పాఠశాల భవన నిర్మాణాల కొరకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం, మరియు తుడుం దెబ్బ సంఘాల నాయకత్వంలో, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ను కలిసీ పరిస్థితి వివరించారు..వెంకటాపురం మండలంలో గిరిజన గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాల మంజూరై,గత మూడు సంవత్సరాలు గడిచినప్పటికీ, ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పక్కా భవనాలు నిర్మించకపోవడం వలన ఆదివాసి విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రస్తుతం వాజేడు లో గురుకుల పాఠశాల నిర్వహిస్తున్నారని, అందులో 250 మంది విద్యార్థినులు గదులు సరిపోక ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారని తెలిపారు.అలాగే ఈ జూన్ అకాడమిక్ ఇయర్లో విద్యార్థుల అడ్మిషన్ లు పెరిగే అవకాశం ఉంది కాబట్టి, ప్రభుత్వం తక్షణమే ఏజెన్సీ ప్రాంతమైన గిరిజన గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాల భవనాలు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేసి, నూతన భవనాల నిర్మాణం చేపట్టాలని, తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనం రామచంద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు చింత సోమరాజు, తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి కుచింటి చిరంజీవి, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం భవనాల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయకపోతే దశల వారి ఆందోళనలు చేపడుతామని ఈ సందర్భంగా ఆదివాసి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

### గాలికుంటు వ్యాధి నివారణ

# టీకా శిబిరాన్ని ఆకస్మిక తనఖి

**పశువులు ఆరోగ్యంగా ఉండేందుకు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి**

**జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డా. బి. శ్రీనివాస్**



నడిగూడెం,మార్చి 13 (ప్రజా ప్రతిభ):

పశువులు ఆరోగ్యంగా ఉండేందుకు రైతులు వాటి పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి బి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రోజు మండల పరిధిలో గల గ్రామాల్లో జరుగుతున్న పశువుల గాలికుంటు రోగ నిరోధక టీకాల శిబిరాన్నిఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆవులు మరియు గేదెలకు టీకాలు వేయడం ఎంత ముఖ్యమో,పాల ఉత్పత్తి పెరగడానికి మరియు పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి టీకాల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు.అలాగే సీజనల్ వ్యాధులు సోకకుండా రైతులు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పశువుల ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు పశువైద్యాధికారులను సంప్రదించాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 30 ఆవులు మరియు 76 గేదెలకు టీకాలు వేయడం జరిగిందని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డా. బి. అకిల,సిరిపురం పశువైద్యాధికారి డా. ఎం. రవికుమార్,పశువైద్య సిబ్బంది కరుణాకరరెడ్డి, నాగేశ్వరరావు,రమణమ్మ, గోవర్ధన్, తేజ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు చెస్ బోర్డులను

# పంపిణీ చేసిన నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



గుర్రంపోడు మార్చి13 ( ప్రజా ప్రతిభ)

చెస్ (చదరంగం) కేవలం ఒక ఆట మాత్రమే కాదని, అది విద్యార్థుల్లో ఏకాగ్రతను, మానసిక చురుకుదనాన్ని పెంచే అద్భుతమైన సాధనమని నల్గొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. గుర్రంపోడు మండలం కొప్పోలు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 'చెస్ నెట్వర్క్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత చెస్ బోర్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి కలెక్టర్ ప్రసంగిస్తూ.. భారతదేశంలో పుట్టిన చెస్ ఆట నేడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని తెలిపారు. పూర్వం రాజులు రాజనీతిని, విజ్ఞతను, వ్యూహరచనను పెంపొందించుకోవడానికి ఈ ఆటను ఆడేవారని గుర్తుచేశారు. ఆటలో వేసే ఎత్తులు, పైఎత్తుల వల్ల మెదడు పదును దేలుతుందని, ఇది చదువులో క్లిష్టమైన అంశాలను అర్థం చేసుకోవడానికి ఎంతో దోహదపడుతుందని వివరించారు. నేటి తరం విద్యార్థులు సెల్ ఫోన్లకు బానిసలు కాకుండా, చెస్ వంటి మేధోపరమైన క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. విశ్వనాథన్ ఆనంద్, అర్జున్ వంటి గ్రాండ్ మాస్టర్లు చెస్ ద్వారానే దేశానికి విశ్వవిఖ్యాతి తెచ్చారని కొనియాడారు.పదో తరగతిలో




10/10 లక్ష్యంగా చదవాలని,కొప్పోలు పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, ప్రతి ఒక్కరూ 10/10 జీపీఏ సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రస్తుతం ఉద్యోగాల పరిధి మారిందని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

### స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు


# మండల స్థాయి ఎంపికలు

**ఈ నెల16న నిర్వహణ**

**ప్రతిభ కనబరిచిన 4వ తరగతి విద్యార్థులకు జిల్లాస్థాయిలో ఎంపిక**

**విద్యాశాఖ అధికారి వి సత్యనారాయణ**

నడిగూడెం, మార్చి 13 (ప్రజా ప్రతిభ):



తెలంగాణ రాష్ట్రంలోని హకంపేట,ఆదిలాబాద్, కరీంనగర్ మరియు హన్మకొండలో ఉన్న స్పోర్ట్స్ స్కూల్స్‌లో 4వ తరగతి ప్రవేశాలకు సంబంధించిన మండల స్థాయి ఎంపికలు ఈ నెల 16వ తేదీన నడిగూడెం మండల కేంద్రంలో నిర్వహించ నున్నట్లు మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) వనం సత్యనారాయణ తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఈ ఎంపికలు జరగనున్నాయి. మొత్తం తొమ్మిది క్రీడా అంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ నెల 28వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరిగే జిల్లాస్థాయి ఎంపికలకు పంపించనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్న వారు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

# కార్యకర్తకు అండగా విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి

నల్లగొండ మార్చి 13 ( ప్రజా ప్రతిభ )

కష్టాల్లో ఉన్న కార్యకర్తలను ఆదుకోవడంలో తాను ఎప్పుడూ ముందుంటానని తెలంగాణ రాష్ట్ర విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మరోసారి నిరూపించారు.గుర్రంపోడు మండలం చామలేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు, వార్డు సభ్యుడు పగిళ్ల రమేష్‌కు ఆయన భరోసానిచ్చారు.గత కొంతకాలంగా మోకాలి నొప్పితో బాధపడుతున్న పగిళ్ల రమేష్, ఇటీవలే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న గుత్తా అమిత్ రెడ్డి గారు వెంటనే స్పందించారు.ప్రస్తుతం ఆసుపత్రిలో కోలుకుంటున్న రమేష్‌తో అమిత్ రెడ్డి గారు ఫోన్‌లో స్వయంగా మాట్లాడారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, “ఏమీ కాదు, ధైర్యంగా ఉండండి” అని మనోధైర్యాన్ని నింపారు. రమేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.వైద్య ఖర్చుల నిమిత్తం రమేష్‌కు అమిత్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పగిళ్ల రమేష్ లాంటి నిబద్ధత గల కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా, తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టమైన హామీ ఇచ్చారు. తమ నాయకుడు ఫోన్ చేసి మాట్లాడటంతో పాటు ఆర్థికంగా ఆదుకోవడం పట్ల రమేష్ కుటుంబ సభ్యులు మరియు స్థానిక నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ పరామర్శ కార్యక్రమంలో 'నల్లగొండ గుత్తా యువ సైన్యం' ప్రతినిధులు పాల్గొని, అమిత్ రెడ్డి గారి తరపున రమేష్‌కు అండగా నిలిచారు.




# ఆకట్టుకున్న స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ**



నడిగూడెం, మార్చి 13 (ప్రజా ప్రతిభ):

మండల పరిధిలోని రామాపురం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మరియు విద్యాశాఖ అధికారుల వేషధారణలో పాఠశాల నిర్వహణ బాధ్యతలను చేపట్టి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతుల్లో పాఠాలు బోధిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. అలాగే కొందరు విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓల పాత్రలను పోషిస్తూ పాఠశాల కార్యకలాపాలను పర్యవేక్షించడం విశేషంగా నిలిచింది.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పాఠశాలలో ఆనందభరిత వాతావరణాన్ని నెలకొల్పారు. విద్యార్థుల ఆత్మవిశ్వాసం, నాయకత్వ నైపుణ్యాలను ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ వెంకట రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ ఇటువంటి కార్యక్రమాలు పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతా భావం మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపయ్య, ఉపాధ్యాయులు ఏడుకొండలు మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ గుణాలను పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు పాఠశాల నిర్వహణ విధానాన్ని అవగాహన చేసుకుంటారని తెలిపారు. చివరగా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలియజేసి, వారి భవిష్యత్తు విజయవంతం కావాలని ఆశీర్వదించారు.

### తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న

# 90 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా

## ఫైర్ అండ్ డిజాస్టర్ అవగాహన సదస్సు

చౌటుప్పల్ మార్చి 13(ప్రజా ప్రతిభ)

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న 90 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఫైర్ అండ్ డిజాస్టర్ శాఖ అవగాహన సదస్సులు భాగంగా త్రినేటి విద్యాసంస్థలవారు 8వతరగతి విద్యార్థిని విద్యార్థులకు వంట గ్యాస్ వలన జరిగే ప్రమాదాలు వాటి నివారణ ప్రత్యక్షంగా పిల్లలతో చేయించారు.ఫైర్ ఎక్స్యూస్మెంట్ ఎలా వాడాలి,ఫైర్ అంటే మండటానికి అనుకూల వస్తువులు ఉదాహరణకు చెక్క,పుస్తకములు, వస్తువులు,ద్రవపదార్థాలైన ఎల్పిజి గ్యాస్,పెట్రోల్,డీజిల్,కిరోసిన్ వీటికి వేడి తోడై ఆక్సిజన్ తో డై తేనే మండుతాయి కావున వాటికి ఆక్సిజన్ అందకుండా చేయడానికి ఫోమ్,మరియు కార్బన్డయాక్సైడ్ వాడటం వీడిని చల్లార్చడానికి నీటిని,ఐస్ వాడటం వలన మంటలను ఆర్పవచ్చునని చేసి చూపించారు.అలాగే ఏదైనా విపత్తు జరుగుతే 101 ఫైర్,100 పోలీస్,108 అంబులెన్స్ లకు కాల్ చేయాలని విపత్తు నివారణ బృందం లీడింగ్ ఫైర్ ఫైటర్ ఆర్,అనిల్ కుమార్,టెక్నికల్ ఫైటర్ కె శేఖర్,ఫైర్ ఫైటర్ టి.ప్రసాద్,వి.పాండు,వి.భాగ్య నాయకులు తెలిపారు.




ఈ కార్యక్రమంలో త్రినేటి విద్యా సంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జని మంజుల వారు,త్రినేటి విద్యాసంస్థల చైర్మన్ కేవీపీ కృష్ణారావు వారు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

## బి.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదోవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు మెటీరియల్ అందజేత





**చౌటుప్పల్ మార్చి 13(ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కుంట్ల గూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదోవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వి బి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ బురుగు భరత్ రెడ్డి పరీక్షల మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మార్చి 14వ తేదీ న పరీక్షలు రాస్తున్న పదవ తరగతి విద్యార్థులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి విద్యార్థి ఉన్నంత లక్ష్యాన్ని నిర్దేశించుకుని కామాశిక్షణతో చదువుకుంటే జీవితంలో ఉన్నంత స్థానాలకు చేరుకోవచ్చునని అన్నారు. అలాగే పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడి గురి కాకుండా ప్రశాంతంగా ఉండాలని, పరీక్ష సమయానికి సక్రమంగా వినియోగించుకోవాలని అన్నారు. పదవ తరగతి లో మొదటి ర్యాంక్, రెండు ర్యాంకు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ఆర్థిక సహాయము అందజేస్తానని హామీ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు ఎలిజిబెత్ ఫౌండేషన్ ప్రతినిధులు కందగట్ల శివకుమార్, పాప గళ్ళ హరీష్, ఇత్త బోయిన శివకుమార్, కొండే మణికంఠ, చిన్న బోయిన చరణ్, కొండ శ్రీను, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరు పాల్గొన్నారు...

## పదవ తరగతి తండ విద్యార్థులకు పెన్నులు ప్యాడ్లు పంపిణీ



**నడిగూడెం, మార్చి 13 (ప్రజా ప్రతిభ):**

మండల పరిధిలోనిఎక్లాస్ ఖాన్‌పేట తండా గ్రామం నుండి 10వ తరగతి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు గ్రామ సర్పంచ్ ధారావత్ వరలక్ష్మివెంకట రమణ రైటింగ్ ప్యాడ్లు, పెన్నులు, పౌచ్‌లు, స్కేల్‌లు శుక్రవారం రోజు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ధారావత్ వరలక్ష్మి వెంకట రమణ మాట్లాడుతూ,విద్యార్థులు అందరూ పరీక్షలను ఎంతో శ్రద్ధగా రాసి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదిగి మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతు ప్రమీల, వార్డు సభ్యులు ధారావత్ అమ్రు, మాధర్ తదితరులు పాల్గొని విద్యార్థులకు తమ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత



**మాడుగుల పల్లి మార్చి13(ప్రజా ప్రతిభ)**

ఇటీవల కల్వలపాలెం గ్రామానికి చెందిన పన్నీరు అనంతలక్ష్మి గుండెపోటుతో అకాల మరణం చెందారు వారి నిరుపేద కుటుంబాన్నీ చూసి చలించిపోయిన కల్వలపాలెం గ్రామ ప్రజలు విరాళం రూపంలో వారికి ఆర్థిక సహాయం 33000 రూపాయలు అందజేశారు ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సలహాదారు పోకల రాజు, , కేసాని పూర్ణయ్య బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు, నాంపల్లి జగన్, బిఆర్ఎస్ నాయకులు, నాంపల్లి గిరి, పోనుగోటి మోహన్ రావు వార్డు మెంబర్లు, కేసాని సాగర్, చిట్యాల అబ్రహం, నల్ల బోతు సైదులు, చిట్యాల ఏసోబు, చిట్యాల మార్కయ్య, గడ్డమీది శ్రీకాంత్, వీరబోయిన శివ, చింతకాయల సైదులు,చిట్యాల శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో
# ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం

### ఎస్ వీరయ్య సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు....



**చౌటుప్పల్ మార్చి 13(ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని ప్రజలకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించి ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలం చెందుతున్నాయని సిపిఎం పార్టీ కేంద్ర సభ్యులు ఎస్ వీరయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రాంత సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా ఉందని అన్నారు. పారిశుద్ధ్యం లోపం, త్రాగునీటి సమస్యపై ప్రత్యేక చొరవ చూపి ప్రజాపార్కులను ఏర్పాటు చేయాలని అన్నారు. అధిక వర్షాలు సంభవించినప్పుడు వరదలు కారణంగా కాలనీలో కి నీరు వస్తుందని, డ్రైనేజ్ పకడ్బందీ ఏర్పాటు చేయాలని అన్నారు. చౌటుప్పల్లో ఫ్లైఓవర్ రోడ్డుని త్వరగా పూర్తి చేయాలని, వంద పడకల ఆసుపత్రిని త్వరగా ప్రారంభించాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, పూర్తిస్థాయిలో అంతర్గత రోడ్ల నిర్మాణం వేసి కోతులు, కుక్కలు, పందుల, దోమల, బెడద నుండి ప్రజలను కాపాడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలపై ప్రజలతో నిరసన కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ధరలు పెంచి సామాన్యులపై పెను బారాలు మోపుతున్నదని, దేశంలోని సామాన్య ప్రజలు బతికే పరిస్థితి లేదని అన్నారు. సిపిఎం ప్రజా పోరాటాలకు ప్రజా విరాళం అందించి సమస్యల పరిష్కారం పై జరిగే ఉద్యమాలకు ప్రజలు బాసటగా నిలువాలని అన్నారు. ఇంటింటి సిపిఎం ప్రజా సమస్యల అధ్యయనం, ఏప్రిల్ నెలలో స్థానిక సమస్యలపై గ్రామీణ పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఇల్లాలు మూసి ప్రక్షాళన చేసి గోదావరి జలాల వినియోగంపై డిపిఆర్, ప్రకటించి నిధులు విడుదల చేయాలని అన్నారు. అలాగే పిల్లాయి పల్లి కాలువ, ధర్మారెడ్డి పల్లి కాలువ, పునాది గాని కాలువ, భీమలింగం కాలువ, ఆసిఫ్ సహార్ కాలువ, పరిధిలో ఎస్టీపీలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనఫెస్టోలు ప్రకటించిన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000, మహిళలకు ప్రతినెల 2500 పెన్షన్ లు పెంపు ఆడపిల్ల పెండ్లికి ప్రభుత్వం భరోసా, ఉద్యోగాల కల్పన మొదలగు హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, నాయకులు మాటూరి బాలరాజు, బూరుగు కృష్ణారెడ్డి, శ్రీనివాసచారి, జిల్లెల పెంటయ్య, ఎండి పాషా, గంగాదేవి సైదులు, గోశిక కరుణాకర్, రాగిరి కిష్టయ్య, దోనూరు నర్సిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, సిర్పంగి స్వామి, శివ, బండారు నరసింహ, బత్తుల దాసు, చీర్క సంజీవరెడ్డి, అశోక్ రెడ్డి, అంజిరెడ్డి, ముత్యాలు, శివ మధు కృష్ణ, తడక మోహన్, నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు....



# చండూరు సెంటర్లో ఆస్పిరేషనల్ టాయిలెట్ ఏర్పాటు

### మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్
### పారిశుద్ధ్య కార్మికులకు పిపిఈ కిట్ల, సబ్బుల పంపిణీ





**చండూరు, మార్చి 13( ప్రజా ప్రతిభ):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమములో భాగంగా శుక్రవారం నాడు చండూరు పట్టణ ప్రజలకు , అవసరాల నిమిత్తం ఇతర గ్రామాల నుండి వచ్చే ప్రజల సౌకర్యార్థం కొత్త అస్పిరేషనల్ టాయిలెట్ ను మెయిన్ సెంటర్ నందు నిర్మాణముకు ప్రారంభోత్సవం చేయడం జరిగింది. తదుపరి పారిశుధ్య సిబ్బంది , ఆఫీస్ సిబ్బందికి స్థానిక గెస్ట్ హౌస్ నందు హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది , మున్సిపల్ ఆఫీస్ నందు పారిశుధ్య సిబ్బందికి పి పి ఈ కిట్లు, సబ్బులు పంపిణి కార్యక్రమములు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం మరియు పాలకవర్గం అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అదేవిధంగా సాయిబాబా దేవాలయం దగ్గర బస్టాండ్ దగ్గర ఉన్న వాటర్ ట్యాంకులను శుభ్రం చేయడం జరిగినది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా ప్రతి కార్యక్రమాన్ని విధిగా నిర్వహిస్తున్నామని, అద్భుతమైనటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. వివిధ గ్రామాల నుండి వస్తున్న ప్రజల అవసరాల మేరకు చండూరు సెంటర్లో కొత్త ఆస్పిరేషన్ టాయిలెట్లను నిర్మిస్తున్నామని, అదేవిధంగా త్వరలో బస్సు షెల్టర్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు. మున్సిపాలిటీలోని పారిశుధ్య కార్మికులందరూ ఆరోగ్యంగా ఉండాలని, వారి ఆరోగ్యం కోసమే హెల్త్ క్యాంప్ ను నిర్వహించామని తెలిపారు. ఇట్టి కార్యక్రమములలో వైస్ చైర్ పర్సన్ భూతరాజు దశరథ, పి హెచ్ సి డా. రాజు, కౌన్సిల్ సభ్యులు శ్రీమతి తేలుకుంట్ల రాజకుమారి, బుషిపాక వాసు, సామ సుజాత, జెల్ల ధనమ్మ, కోన్రెడ్డి మధు, కోడి సుష్మవెంకన్న, కలిమికొండ పారిజాత, కటకం రమేష్ గార్లు, వార్డు ఆఫీసర్స్ రాములు,సాయి రామ్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్,అరవింద్ రెడ్డి, ఆశ వర్కర్లు లు, పారిశుధ్య సిబ్బంది, బిల్ కలెక్టర్స్, వాటర్ మెన్స్, ఎలక్ట్రిషియన్స్, కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మార్చ్ 14 నుండి గ్రామంలో ప్రచారం, రాష్ట్ర పతికి వినతి పత్రాలు

### మార్చి 23న రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు
### చౌటుప్పల్ లో పోస్టర్ ఆవిష్కరణలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ పిలుపు

**చౌటుప్పల్ మార్చి 13(ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని , కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ అనుకూల, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మార్చి 14 నుండి గ్రామంలో ప్రచారం. రాష్ట్రపతికి వినతిపత్రం పంపడం మార్చి 23న రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని ఈరోజు మార్చి 13న చౌటుప్పల్ లో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి సాగర్ పిలుపునిచ్చారు..పోస్ట్ అని ఆవిష్కరించి అనంతరం వారు మాట్లాడుతూ...భారతదేశం అమరికతో చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని 4 లేబర్ కోర్టులను ఉపసంహరించుకోవాలని, విద్యుత్ బిల్లు 2025, విత్తన బిల్లు 2025, ఉపసంహరించుకోవాలని వివి రాంజీ చట్టం 2025 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ సభలు నిర్ణయించిన విధంగా గ్రామీణ ప్రజలకు పని హామీ ఇచ్చే ఎం ఎన్ ఆర్ ఇ జి ఏ ను రద్దు చేస్తూ వి బి రామ్ జి చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. బౌల జాతి కంపెనీల విత్తనాలకు దిగుమతి చేసుకోవడం, ఇష్టానుసారంగా పనులు చేసే స్వేచ్ఛ, విత్తనాల బ్లాక్ మార్కెటింగ్ చేయడానికి అనుమతించే కొత్త విత్తన బిల్లుని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం భారతదేశం యొక్క సార్వభౌమద్వానీ, స్వాలంబనను అమరికకు అప్పగించిందని. చరిత్రత్మక రైతుల పోరాటం నేపథ్యంలో డిసెంబర్ 9, 2021 నాటి లేఖలు కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన అన్ని అంశాలపై పోరాటాన్ని కొనసాగిస్తామని, పూర్తి రుణమాఫీ, అన్ని పంటలకు సీటుం50 శాతం ఎంఎస్పి కోసం చట్టాన్ని అమలు చేయడంపై మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వక ఒప్పందాన్ని అమలు చేయలేదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరిస్తుందని జిఎస్టి వసూళ్లు రాష్ట్రాలకు 60 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో రైతులు నిర్వహిస్తున్న తెలంగాణ పోరాటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదే రకంగా ప్రధాన పక్షం అండగా నిలబడాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మేకఅశోక్ రెడ్డి,మాటూరి బాలరాజు గౌడ్,రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,చీరిక అలివేలు,జిల్లా సహాయక కార్యదర్శికోట రామచంద్రారెడ్డి,బోయిన్ ఆనంద్,పిఎసిఎస్ మాజీ చైర్మన్,దోనూరు నర్సిరెడ్డి,కందాటి సత్తిరెడ్డి,ఆకుల ధర్మయ్య,తుమ్మల నర్సిరెడ్డి,గూడూరు బుచ్చిరెడ్డి,పగిళ్ల లింగారెడ్డి,బొమ్మ గాని శంకరయ్య,పొట్ట శ్రీను,బొడ్డు అంజిరెడ్డితదితరులు పాల్గొనడం జరిగింది....



## రూ.2,000 తగ్గిన బంగారం ధర..

**రూ.11,000 తగ్గిన వెండి..**



**న్యూఢిల్లీ:** భారతీయ మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. ఢిల్లీతోపాటు పలు పట్టణాల్లో ఏకంగా నాలుగు శాతం వరకు తగ్గుదల కనిపించింది. బంగారం ధరలు రూ.2,000 (1.21 శాతం) వరకు తగ్గాయి. వెండి కిలో ధర రూ.11,000 (3.97 శాతం) తగ్గింది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర శుక్రవారం రూ.1,63,200కు చేరింది.

అంతకుముందు రోజు దీని ధర రూ.1,65,200గా ఉంది. ఇక వెండి కిలో నేడు రూ.2.65 లక్షలు పలికింది. గురువారం వెండి కిలో ధర రూ.2,76,500గా ఉంది. అమెరికా డాలర్ విలువ పెరగడం, ద్రవ్య సడలింపులకు సంబంధించి మారుతున్న అంచనాలతో దేశీయంగా బంగారం ధరలు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అలాగే ఇరాన్ సంక్షోభం, క్రూడాయిల్ పెరుగుదల, ద్రవ్యోల్బణం భయం కారణంగా సెంట్రల్ బ్యాంకులు మరికొంత కాలం కఠిన వైఖరి ఎదుర్కోక తప్పదు. ప్రస్తుతం నెలకొన్న యుద్ధ సంక్షోభం తొలగిపోతే మార్కెట్ మరింత చక్కబడుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

అంతర్జాతీయ మార్కెట్లో కూడా వెండి ధరలు దాదాపు ఒక శాతం తగ్గాయి. ప్రస్తుతం ఔన్స్ వెండి ధర 83.14 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బంగారం ధర మాత్రం స్వల్పంగా పెరిగింది. అంతర్జాతీయంగా ఒక ఔన్స్ ధర 5,088 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## నష్టాల్లో ముగిసిన మార్కెట్లు..

**సెన్సెక్స్ 1,470, నిఫ్టీ 488 పాయింట్లు నష్టం**



**ముంబై:** భారత మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిశాయి. మధ్యాహ్నం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ ఏకంగా 1470 పాయింట్లు నష్టపోయింది. దీంతో 74,563.92 పాయింట్ల ముగిసింది. నిఫ్టీ కూడా 488 పాయింట్లు నష్టపోయింది. 23,151.10 వద్ద ముగిసింది. ఉదయం 75,450 పాయింట్ల వద్ద బీఎస్ఈ సెన్సెక్స్ ప్రారంభమైంది. తర్వాత 600 పాయింట్ల వరకు పడిపోయింది. తర్వాత మరింత నష్టపోయింది.

ఎన్ఎస్ఈ నిఫ్టీ ఉదయం 150 పాయింట్ల నష్టంతో 23,450 వద్ద ప్రారంభమైంది. అనంతరం నిఫ్టీ కూడా భారీగా పడిపోయింది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ చమురు ధరలు 0.49 శాతం పెరిగి 101 డాలర్లకు చేరింది. ఇండియాతోపాటు అంతర్జాతీయ మార్కెట్లు కూడా నష్టాల బాటలోనే సాగాయి. దక్షిణ కొరియా బెంచ్‌మార్క్ కాస్పి, జపాన్ నిక్కే 225 ఇండెక్స్, షాంఘై ఎస్ఎస్ఈ కాంపోజిట్ ఇండెక్స్, హాంకాంగ్ సెంగ్ ఇండెక్స్ అన్నీ నష్టాలే చవిచూశాయి. గురువారంతో పోలిస్తే అమెరికాకు చెందిన వాల్ స్ట్రీట్ మార్కెట్ స్వల్ప నష్టాలు చవిచూసింది. విదేశీ మదుపర్లు అమ్మకాలకు పాల్పడితే, దేశీయ పెట్టుబడిదారులు కొనుగోళ్లపై దృష్టిపెట్టారు. ఫారిన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ (ఎఫ్ఐఐలు) రూ.7,049.87 కోట్ల విలువైన షేర్లను అమ్మగా, డొమెస్టిక్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కొన్నాయి. ఇరాన్ యుద్ధం ప్రారంభమైనప్పటినుంచి ఇప్పటివరకు సెన్సెక్స్ 6,147 పాయింట్లు నష్టపోయింది.

ఫిబ్రవరి 27న సెన్సెక్స్ 81,287 పాయింట్ల వద్ద ఉండగా, ఇప్పుడు 75,000 దిగువకు పడిపోయింది. మొత్తంగా రెండు వారాల్లోనే 7.5 శాతం పతనమైంది. మరోవైపు డాలర్‌తో రూపాయి మారకం విలువ బాగా పడిపోయింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 92.467 వద్ద ట్రేడవుతోంది. అంతకుముందు రోజు ఇది 92.19 వద్ద ముగిసింది. మిడిల్ ఈస్ట్ యుద్ధం, చమురు సంక్షోభం, ధరల పెరుగుదల వంటివి నేటి మార్కెట్ పతనానికి కారణాలుగా చెబుతున్నారు విశ్లేషకులు.

## ఆడోబ్ సీఈవోగా తప్పుకోనున్న శంతను నారాయణ్..

**లెజెండ్ అన్న సత్య నాదెళ్ల**



**న్యూయార్క్:** అమెరికాలోని క్యాలిఫోర్నియాకు చెందిన టెక్ సంస్థ ఆడోబ్ సీఈవో పదవి నుంచి శంతను నారాయణ్ తప్పుకోనున్నారు. త్వరలోనే ఆయన తన పదవి నుంచి తప్పుకోనున్నట్లు ఆడోబ్ కంపెనీ వెల్లడించింది. శంతను 18 ఏళ్లుగా ఆడోబ్ సీఈవోగా కొనసాగుతున్నారు. ఆయన 2007 డిసెంబర్‌లో సీఈవోగా బాధ్యతలు చేపట్టారు. కొత్త సీఈవోను ఎంపిక చేసే వరకు శంతను సీఈవోగా బాధ్యతలు నిర్వర్తిస్తారు. కొత్త సీఈవో వచ్చిన తర్వాత ఆయనకు బాధ్యతలు అప్పగించి, శంతను పదవి నుంచి తప్పుకొంటారు.

అయితే, తాను సీఈవోగా మాత్రమే తప్పుకొంటున్నానని, కానీ, బోర్డ్ ఛైర్మన్‌గా కొనసాగుతానని తెలిపారు. ఆడోబ్ కంపెనీతో అనుబంధం కొనసాగుతుందని, బోర్డ్ ఛైర్మన్‌గా నిరంతరం సంస్థ కోసం పని చేస్తూనే ఉంటానని శంతను తన ఉద్యోగులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. శంతను తప్పుకోవడానికి గల కచ్చితమైన కారణాలు తెలియరాలేదు. కానీ, ప్రస్తుతం ఏఐ వేగంగా విస్తరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆడోబ్ భవితవ్యంపై ఇన్వెస్టర్లు, ప్రమోటర్లలో ఆందోళన నెలకొంది. దీంతో ఆడోబ్ సీఈవోగా కొత్తవారిని నియమించాలనే ఆలోచన సంబంధిత వర్గాలు చేశాయి. దీంతో ఆయన పదవి నుంచి తప్పుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా శంతనుపై మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రశంసలు కురిపించారు. శంతను ఒక లెజెండ్ అంటూ వర్ణించారు. ఆడోబ్‌ను ప్రపంచంలోనే ఒక ముఖ్యమైన సాఫ్ట్‌వేర్‌గా నిలిపారని, క్రియేటర్లు, వ్యాపారులు, బ్రాండ్ సంస్థలకు ఆడోబ్ కీలకంగా మారిందని సత్య నాదెళ్ల అన్నారు. ఆయనతో ఉన్న స్నేహానికి, మెంటార్‌షిప్‌నకు సత్య నాదెళ్ల కృతజ్ఞతలు తెలిపారు.

శంతను ఆడోబ్ సీఈవోగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కంపెనీ గణనీయమైన ప్రగతి సాధించింది. అంతకుముందు కంపెనీలో 3,000 మంది ఉద్యోగులు ఉంటే.. శంతను ఈ సంఖ్యను 30,000కు చేర్చారు. అలాగే 1 బిలియన్ డాలర్లకంటే తక్కువ విలువ కలిగిన కంపెనీని 25 బిలియన్ డాలర్ల వరకు తీసుకెళ్లాడు. కంపెనీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. 1998లో ఆయన ఆడోబ్ కంపెనీలో చేరాడు. ఇండియాలో జన్మించిన శంతను నారయణ్ వయసు 62. ఆయన ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం క్యాలిఫోర్నియా యూనివర్సిటీలో ఎంబీఏ చదివారు. అనంతరం ఆడోబ్‌లో చేరేముందు అక్కడే వివిధ సంస్థల్లో పని చేశారు.

# భారత్‌లో క్రికెట్ ఒక భావోద్వేగం..

**వరల్డ్‌కప్ విజయం మీ అందరిది..!**




**న్యూఢిల్లీ:** టీ20 సంచలనంగా భారత జట్టులో పాతుకుపోయిన సూర్యకుమార్ యాదవ్ సారథిగానూ హిట్టయ్యాడు. పొట్టి క్రికెట్‌లో భారత్‌ను తిరుగులేని శక్తిగా మార్చిన సూర్య.. సొంతగడ్డపై భారత్‌కు పొట్టి ప్రపంచకప్ అందించిన తొలి కెప్టెన్‌గా చరిత్ర సృష్టించాడు. ప్రపంచకప్ గెలిచిన తర్వాత మైదానంలో భారత ఆటగాళ్లు కొందరు తమ ప్రియురాళ్లతో సంబురాలు చేసుకోవడంపై దుమారం రేగుతున్న వేళ.. ఈ విజయంలో అభిమానులకూ భాగముందని చెబుతున్నాడు సూర్య.

నరేంద్ర మోడీ స్టేడియంలో మార్చి 8న న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన భారత జట్టు వరుసగా రెండోసారి పొట్టి కప్‌ను ఒడిసిపట్టింది. మరే ఆతిథ్య జట్టుకు సాధ్యమవ్వని విధంగా.. సొంతగడ్డపై పొట్టి వరల్డ్‌కప్‌ను పట్టేసింది. సారథిగా దేశానికి వరల్డ్‌కప్ అందించిన సూర్యకుమార్ యాదవ్ దిగ్గజాల సరసన చేరాడు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా ట్రోఫీని నిలబెట్టుకున్న మొదటి జట్టుగా టీమిండియా గుర్తింపు సాధించడంలో కీలకమైన ఈ మిస్టర్ 360 ప్లేయర్.. వరల్డ్‌కప్ విజయం అందరిదీ అంటున్నాడు.

'ప్రియమైన భారత జట్టు అభిమానులరా.. మొదటగా మీ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా. మీ మద్దతు, ఆశీర్వాదం వల్లనే మేము ఇక్కడ ఉన్నాం. ఈ వరల్డ్‌కప్ ట్రోఫీ యావత్ దేశానికి చెందుతుంది. మేము గెలిచినా.. ఇది మా ఒక్కరి విజయమే కాదు. వరల్డ్‌కప్ గెలవాలనేది మనదేశంలో బ్యాట్ పట్టుకున్న ప్రతి చిన్నారి కల. స్టేడియానికి భారీగా తరలివచ్చే అభిమానులకు ఈ ట్రోఫీ చెందుతుంది.

ఇంటివద్ద నుంచి మాకు మద్దతు తెలిపిన లక్షలాదిమందికి ఈ ట్రోఫీ విజయంలో భాగముంది. మీ ప్రార్థనలు, అంతులేని ప్రేమ మాకు వరల్డ్‌కప్ ట్రోఫీని గెలిచేందుకు అవసరమైన బలాన్నిచ్చాయి. భారత్‌లో క్రికెట్ కేవలం ఆటే కాదు. అది ఒక భావోద్వేగం. అందుకే.. ఈ విజయం మీ అందరిది' అని సూర్యకుమార్ భావోద్వేగంతో కూడిన పోస్ట్ పెట్టాడు.

## వరల్డ్‌కప్ స్టార్ బౌలర్‌కు బంపరాఫర్..

**ఇక ఐపీఎల్‌లో వికెట్ల వేటే..!**




**న్యూఢిల్లీ:** పొట్టి వరల్డ్‌కప్‌లో వికెట్ల వేటతో అదుర్స్ అనిపించిన జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజరబని (దీశ్రీవంంఅఅస్త్ర వీబఘ్థుతీథుఘ్థుఅఱ)కి బంపరాఫర్ వచ్చింది. సంచలన బౌలింగ్‌లో స్టార్ బ్యాటర్లను వణికించిన ఈ ఆఫ్రికా ఆటగాడికి ఐపీఎల్ అవకాశం వచ్చింది. మార్చి 28 నుంచి మొదలయ్యే19వ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఈ పొడగరి పేసర్ ఆడనున్నాడు. జింబాబ్వే స్టార్ తమ గూటికి చేరాడనే విషయాన్ని శుక్రవారం కోల్‌కతా యాజమాన్యం ఎక్స్ వేదికగా పంచుకుంది.

ఐసీసీ పురుషుల పొట్టి ప్రపంచకప్‌లో జింబాబ్వే విజయాల్లో కీలకమైన బ్లెస్సింగ్ ముజరబని ఇక ఐపీఎల్‌లో చెలరేగనున్నాడు. వరల్డ్‌కప్‌లో సత్తా చాటి13 వికెట్లతో రెండో స్థానంలో నిలిచిన ఈ పేసర్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ పట్టేసింది. విండీస్ పేసర్ షమర్ జోసెఫ్ స్థానంలో ముజరబనికి చోటు కల్పించినట్టు కేకేఆర్ వెల్లడించింది. పద్దెనిమిదో సీజన్‌లో బ్యాకప్‌గా రాయల్ ఛాలెంజర్స్ జట్టుతో చేరిన ముజరబని.. ఈసారి ఊదా, పసిడి రంగు జెర్సీతో మైదానంలోకి దిగనున్నాడు.

**పటిష్టంగా పేస్ దళం..**

ఐపీఎల్ తొలి దశ షెడ్యూల్ విడుదల కావడంతో మార్చి 17న ముజరబని కోల్‌కతా స్క్వాడ్‌లో కలువనున్నాడు. ప్రతిభావంతుడైన ఈ పొడగరి పేసర్ రాకతో కోల్‌కతా నైట్ రైడర్స్ పేస్ దళం పటిష్టంగా మారనుంది. ఎందుకంటే.. మినీ వేలంలో రూ.9.20 కోట్లకు ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను కొన్న కోల్‌కతా.. బంగ్లాదేశ్‌లో హిందువులపై హింసకు నిరసనగా అతడిని వదిలేసింది.

ముస్తాఫిజుర్ స్థానంలో మరొకని తీసుకోలేదు. కానీ, వరల్డ్‌కప్‌లో 13 వికెట్లతో మెరిసిన ముజరబని ఈసారి తమ తురుపుముక్క అవుతాడని కోల్‌కతా భావిస్తోంది. ముజరబని, హర్షిత్ రానా, వైభవ్ రానా, ఉమ్రాన్ మాలిక్, ఆకాశ్ దీప్, కార్తిక్ త్యాగి, ప్రశాంత్ సోలంకీలతో కేకేఆర్ పేస్ దళం పటిష్టంగా కనిపిస్తోంది.

## సన్‌రైజర్స్ జట్టులోకి పాకిస్థానీ స్పిన్నర్..




**లండన్:** ఇంగ్లండ్‌లో జరిగే ద హండ్రెడ్ క్రికెట్ టోర్నీ గురించి గురువారం ఆటగాళ్ల వేలం జరిగింది. అయితే ఆ వేలంలో పాల్గొన్న సన్‌రైజర్స్ లీడ్స్ జట్టు.. పాకిస్థానీ మిస్టరీ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్‌ను కొనుగోలు చేసింది. దీంతో సన్ టీవీకి చెందిన ఓనర్స్‌పై ఆన్‌లైన్‌లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తున్నాయి. పాకిస్థానీ క్రికెటర్‌ను ఎలా వేలంలో కొనుగోలు చేశారని సన్‌రైజర్స్ జట్టు యజమాని కావ్య మారన్‌పై నెటిజన్స్ ఫైర్ అవుతున్నారు. ద హండ్రెడ్ టోర్నీలో మొత్తం 8 జట్లు పోటీపడనున్నాయి. దీని కోసం జరిగిన క్రికెటర్ల వేలంలో అబ్రార్ అహ్మద్‌ను సన్‌రైజర్స్ జట్టు సొంతం చేసుకున్నది. కోచ్ డేనియల్ వెటోరి పాకిస్తానీ క్రికెటర్‌కు ప్రియార్టీ ఇచ్చినట్లు తెలుస్తోంది. 2.34 కోట్లకు అబ్రార్‌ను సన్‌రైజర్స్ జట్టు కొనుగోలు చేసింది. గతంలో నార్తర్న్ సూపర్‌ఛార్జర్స్ పేరుతో ఉన్న జట్టును సన్‌టీవీ టేకోవర్ చేసుకున్నది. అయితే ఐపీఎల్‌లో భాగస్వామ్యులైన మరో మూడు ఫ్రాంచైజీలు కూడా ద హండ్రెడ్ టోర్నీలో పాల్గొనే జట్ల కోసం కొంత వాటా తీసుకున్నారు.

సన్ టీవీ ఓనర్స్‌కు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు, దక్షిణాఫ్రికా టీ20 టోర్నీలో సన్‌రైజర్స్ ఈస్ట్రన్ కేప్ జట్లు ఉన్నాయి. ఈ రెండు జట్లలో పాకిస్థానీ క్రికెటర్లు లేరు. అయితే సన్‌రైజర్స్ లీడ్స్ కోసం మాత్రం పాకిస్థానీ స్పిన్నర్‌ను కొనుగోలు చేయడం వివాదాస్పదంగా మారింది. ద హండ్రెడ్ టోర్నీలో బర్మింగ్‌హామ్ ఫినిక్స్ జట్టు మరో పాక్ స్పిన్నర్ ఉస్మాన్ తారిక్‌ను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. 2008 నుంచి పాకిస్థాన్, ఇండియా మధ్య ఉన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఐపీఎల్‌లో పాక్ ప్లేయర్లు పాల్గొనడం లేదు.

## ఆటో డ్రైవర్ కుమారుడు.. కట్ చేస్తే టీమిండియా గెలుపు గుర్రం..

**న్యూఢిల్లీ:** హైదరాబాద్ గల్లీల్లో క్రికెట్ ఓనమాలు నేర్చుకున్న మహమ్మద్ సిరాజ్ చూస్తుండగానే భారత పేస్ దళంలో ఒకడిగా స్థిరపడిపోయాడు. ముఖ్యంగా టెస్టుల్లో బౌలింగ్ భారాన్ని మోస్తూ.. నమ్మదగిన పేస్ అస్త్రంగా అవతరించాడు. ఆటో డ్రైవర్ కుమారుడిగా పేదరికం కష్టాలు అనుభవించిన ఈ పేసర్.. ఇప్పుడు టీమిండియా గెలుపు గుర్రంగా కితాబులందుకుంటున్నాడు. ఓవల్ టెస్టు హీరోగా దిగ్గజాల ప్రశంసలు అందుకున్న సిరాజ్ శుక్రవారం 32వ వసంతంలో అడుగుపెట్టాడు. దాంతో.. ఈ స్పీడ్‌స్టర్‌కు పుట్టిన రోజులు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. వరుసగా రెండోసారి పొట్టిప్రపంచకప్ గెలుపొందిన జట్టులో సభ్యుడైన సిరాజ్ మియా క్రికెట్ జర్నీ ఇది.

ముస్లిం కుటుంబంలో 1994లో జన్మించిన సిరాజ్ చిన్నప్పటి నుంచి ఆటల్లో ముందుండేవాడు. చదువును నిర్లక్ష్యం చేస్తూ క్రికెట్ అంటే తిరిగే అతడిని తల్లి తిట్టినా.. తండ్రి మహమ్మద్ గౌస్ వెనకేసుకొచ్చేవారు. ఆయన ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించేవారు. చిన్నప్పుడు సిరాజ్ స్నేహితులతో కలిసి టెన్నిస్ బాల్ క్రికెట్ ఆడేవాడు. 19 ఏళ్లకు లెదర్ బంతి అందుకున్న అతడు.. వేగంగా బౌలింగ్ చేయడంపై దృష్టి సారించాడు. జూనియర్ స్థాయిలో బుల్లెట్ వేగంతో బౌలింగ్ చేస్తున్న సిరాజ్ దేశవాళీ క్రికెట్, ఐపీఎల్‌తో మరో మెట్టు ఎక్కాడు.

హైదరాబాద్ మాజీకోచ్ భరత్ అరుణ్ కంట్లో పడిన తర్వాత మియా భాయ్ బౌలింగ్ మరింత పదునెక్కింది. హైదరాబాద్ రంజీ జట్టుకు ఎంపికైన సిరాజ్ ఆ తర్వాత ఐపీఎల్‌తో తనను తాను మరింత మెరుగుపరచుకున్నాడు. భరత్ అరుణ్ శిక్షణకు తోడు విరాట్ కోహ్లీ స్ఫూర్తితో ఫిట్‌నెస్ మీద



ఫోకస్ పెట్టి మంచి ఫలితాలు చవిచూశాడు సిరాజ్. గంటకు 140 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేయడం.. బంతిని రెండువైపులా స్వింగ్ చేయగలగడం, కసికొద్ది బంతిని సంధించడం వంటివి.. భారత పేసర్ ప్రత్యేకతలు.

**సొంతగడ్డపై మొదటిసారి**

నిరుడు ఇంగ్లండ్ పర్యటనలో సిరాజ్ పేరు మార్మోగిపోయింది. ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో భారత పేస్ దళాన్ని అతడు నడిపించిన తీరు అద్భుతమని చెప్పాలి. ముఖ్యంగా.. సుదీర్ఘ స్పెల్ వేసిన సిరాజ్ ఓవల్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో సంచలన బౌలింగ్‌తో మ్యాచ్ విన్నర్‌గా అవతరించాడు మియా భాయ్.

లైన్ అండ్ లెంగ్త్‌కు నిలకడను జోడించి ఇంగ్లండ్ బ్యాటర్లను హడలెత్తించిన సిరాజ్ .. స్వదేశం వచ్చీరాగానే వెస్టిండీస్  బ్యాటర్ల భరతం పట్టాడు. అహ్మదాబాద్ వేదికగా జరిగిన తొలి టెస్టులో7 వికెట్లతో విండీస్ నడ్డివిరిచాడీ స్పీడ్‌స్టర్. తద్వారా సొంతగడ్డపై సుదీర్ఘ ఫార్మాట్ మ్యాచ్‌లో మొదటిసారి ఐదుకు పైగా వికెట్లు పడగొట్టాడు.

**ఆసియా కప్ ఫైనల్లో..**

శ్రీలంక పాలిట విలన్ ఎవరంటే అది సిరాజ్ అనే చెప్పాలి. ఆసియా కప్ ఫైనల్లో మనోడి పేస్ పవర్‌కు చిగురుటాకులా వణికిపోయింది లంక. ప్రేమదాస స్టేడియంలో ఒకే ఓవర్లో నాలుగు వికెట్లు తీసి ఆదిలోనే ఆతిథ్య జట్టును దెబ్బకొట్టాడు. అదే ఊపులో మరో రెండు వికెట్లు తీసి 6/21తో కెరీర్ బెస్ట్ గణాంకాలు నమోదు చేశాడు.

రెండేళ్ల క్రితం పొట్టి ప్రపంచకప్ విజేతగా తిరిగొచ్చిన సిరాజ్.. మరోసారి టీ20 మెడల్ అందుకున్నాడు. హర్షిత్ రానా గాయపడడంతో స్క్వాడ్‌లోకి వచ్చిన అతడు.. తొలి మ్యాచ్‌లో యూఎస్ఏపై అదరగొట్టాడు. ఆ తర్వాత బుమ్రా రాకతో బెంచ్‌కే పరిమితమైనా.. స్క్వాడ్‌లో ఉన్నందుకు భారీగా ప్రైజ్‌మనీ అందుకోనున్నాడు.

**అలుపెరగకుండా..**

టెస్టుల్లో భారత జట్టు ఆధారపడదగ్గ బౌలర్‌గా సిరాజ్ ఎదిగాడు. పనిభారం, గాయాల కారణంగా బుమ్రా ఆడనప్పుడు నేనున్నాగా అంటూ సిరాజ్ బౌలింగ్ దళాన్ని నడిపిస్తున్నాడు. కెరీర్ ఆరంభం నుంచి ఇప్పటివరకూ గాయమన్న పదమే ఎరుగని.. మియా భాయ్ సుదీర్ఘ ఫార్మాట్‌లో కింగ్ అనిపించుకుంటున్నాడు. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ సైకిల్ 2025-27లో మొదటిదైన అండర్సన్ -- టెండూల్కర్ ట్రోఫీలో నిప్పులు చెరిగాడు సిరాజ్.

అలుపెరగకుండా 185.3 ఓవర్లు బౌలింగ్ చేసిన అతడు.. 32.43 సగటుతో 23 వికెట్లు తీసి ఇంగ్లండ్ సిరీస్ విజయాన్ని అడ్డుకున్నాడు. ఓవల్ టెస్టులో చిరస్మరణీయ ప్రదర్శనతో జట్టును గెలిపించడమే కాకుండా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నాడు. అంతేకాదు.. తన సంచలన బౌలింగ్ ప్రదర్శనకు బహుమతిగా చూ ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డును ఎగరేసుకుపోయాడీ పేసర్.

# నాలుగేళ్ల వివాహ బంధానికి చెల్లుచీటి

## ఆశను కోల్పోకుండా ముందుకు సాగాల్సిందే : హన్సిక



టాకీస్: నటి హన్సిక తన భర్త నుంచి విడాకులు తీసుకుని,. నాలుగేళ్ల వివాహబంధానికి ముగింపు పలికారు విడాకుల అనంతరం ఆమె తాజాగా సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. పంజాబీ పదం 'చార్దీ కలా..' అని రాశారు. ఎప్పుడూ ఉత్సాహంతో ముందుకుసాగాలని.. ప్రతికూల పరిస్థితుల్లోనూ ఆశను కోల్పోవద్దని దీని అర్థం. 2022 డిసెంబర్‌లో సోహైల్-హన్సిక వివాహం చేసుకున్నారు. వీరి వివాహాన్ని 'లవ్ షాదీ డ్రామా' అనే పేరుతో డాక్యుమెంటరీ సిరీస్‌గా కూడా విడుదల చేశారు. గతేడాది ఆగస్టులో ఆమె సోషల్ మీడియాలో పెళ్లి ఫొటోలు డిలీట్ చేయడంతో విడాకుల రూమర్స్ మొదలయ్యాయి. మార్చి 11న వీరికి కోర్టు విడాకులు మంజూరుచేసింది. టాలీవుడ్, కోలీవుడ్ ప్రేక్షకులను తన అందం, నటనతో అలరించిన ప్రముఖ నటి హన్సిక మోత్వాని వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్త నెట్టింట ఎంతగా వైరల్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కొంతకాలంగా ఈ జంట మధ్య విభేదాలు ఉన్నాయని ప్రచారం జరుగు తుండగా, ముంబైలోని బాంద్రా కోర్టు వీరి విడా కులను ఖరారు చేసిందని కొన్ని మీడియా వర్గాల్లో వార్తలు వెలువడ్డాయి. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు. అయితే తాజాగా హన్సిక తన సోషల్ మీడియాలో ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది. చర్ది కాలా ఆల్వేస్ అనే పంజాబీ కొటేషన్ షేర్ చేయగా, దాని అర్థం ఏంటంటే.. ఎలాంటి కష్టాలలో ఉన్నా కూడా పాజిటివ్‌గా, ధైర్యంగా ఉండాలని దీని అర్థం.అంటే తన జీవితంలో మరో కొత్త అధ్యాయం ప్రారంభించ డానికి తాను సిద్ధంగా ఉన్నానని హన్సిక ఇన్‌డైరెక్ట్ కామెంట్ పెట్టి ఉంటుందని నెటిజన్స్ భావిస్తున్నా రు. ఇక హన్సిక మోత్వానీ, వ్యా పారవేత్త సోహైల్ కతూరియా 2022 డిసెంబర్ 4న రాజస్థాన్ లోని జైపూర్‌లో అట్టహాసంగా జరగగా, ఈ పెళ్లి వేడుక ఎంతో గ్రాండ్‌గా జరిగి అప్పట్లో సోషల్ మీడియాలో కూడా పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. పెళ్లి తర్వాత కొంతకాలం వరకు ఈ జంట సంతోషం గా జీవిస్తున్నట్లు కనిపించిం ది. అయితే పెళ్లి అనంతరం కొన్ని నెలలకే వీరిద్దరి మధ్య విభేదాలు మొదలయ్యా యని సినీ వర్గాల్లో ప్రచారం జరిగిం ది. గత కొంతకాలంగా హన్సిక తన భర్తకు దూరంగా ఉంటూ తల్లితో కలిసి నివసిస్తు న్నట్లు వార్తలు వచ్చాయి. అదే సమయంలో హన్సిక తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి భర్తతో కలిసి ఉన్న పెళ్లి ఫోటోలను తొలగించడం కూడా ఈ పుకార్లకు మరింత బలం చేకూర్చింది.

# అల్లు అర్జున్, అట్లీల ప్రాజెక్ట్‌పై కథనాలు

## ఆసక్తి రేకెత్తిస్తున్న తాజా వార్తలు



ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిని రేకెత్తిస్తున్న ప్రాజెక్టులలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ప్రముఖ దర్శకుడు అట్లీ కలయికలో రూపొందుతున్న సినిమా ఒకటి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్‌ను కేవలం పాన్ ఇండియా స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో గ్లోబల్ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుని రూపొందిస్తున్నట్టు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే జవాన్ చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న అట్లీ, ఈ కొత్త ప్రాజెక్ట్‌ను భారీ స్థాయిలో విడుదల చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని సమాచారం. ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికర వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. సినిమా గ్లింప్స్‌ను బాలీవుడ్ బాద్షా షారూఖ్ ఖాన్ చేతుల మీదుగా విడుదల చేయాలని చిత్ర బృందం ఆలోచిస్తున్నట్టు టాక్ వినిపిస్తోంది. ఒకవేళ ఇది నిజమైతే, అది సాధారణ ప్రమోషన్ మాత్రమే కాకుండా గ్లోబల్ మార్కెటింగ్ స్టాటజ్రీగా మారే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికే అల్లు అర్జున్ పుష్ప2 సినిమాతో దేశవ్యాప్తంగా భారీ గుర్తింపు పొందారు. ముఖ్యంగా గల్ఫ్ దేశాలు, ఉత్తరాది రాష్ట్రాల్లో ఆయనకు మంచి ఫ్యాన్ బేస్ ఏర్పడింది. అయితే షారుక్ ఖాన్‌కు ఉన్న అంతర్జాతీయ క్రేజ్ మరో స్థాయిలో ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఆయనకు కోట్లాది అభిమానులు ఉన్నారు. అందుకే షారుక్ ఖాన్ ఈ సినిమా గ్లింప్స్‌ను లాంచ్ చేస్తే, అది కేవలం ఒక ప్రాంతీయ సినిమా ప్రమోషన్‌గా కాకుండా 'ఇండియన్ బిగ్గెస్ట్ ప్రాజెక్ట్'గా ప్రపంచ మీడియా దృష్టిని ఆకర్షించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఓవర్సీస్ మార్కెట్‌లో సినిమాపై భారీ హైప్ ఏర్పడుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. షారుక్ ఖాన్ సోషల్ మీడియా ద్వారా జరిగే ప్రచారం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులకు చేరుతుంది. దీంతో అమెరికా, యూరప్, గల్ఫ్ దేశాలు వంటి విదేశీ మార్కెట్లలో సినిమా డిస్ట్రిబ్యూషన్ హక్కులకు భారీ డిమాండ్ ఏర్పడే అవకాశముంది. ప్రస్తుతం ఈ వార్తలపై అధికారిక ప్రకటన వెలువడలేదు.


# సముద్ర ఖని కార్మేని సెల్వం

నేటి ఆధునిక కాలంలో డబ్బు, కుటుంబం మరియు మనుషుల ఆశయాల చుట్టూ తిరిగే ఆసక్తికరమైన కథాంశంతో తెరకెక్కిన చిత్రం 'కార్మేని సెల్వం'. పాత్‌వే ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అరుణ్ రంగరాజులు నిర్మాతగా, రామ్ చక్రి దర్శకత్వంలో సముద్రఖని చెప్పే పవర్‌ఫుల్ వాయిస్ ఓవర్‌తో ప్రారంభమైన ఈ టీజర్, నేటి సమాజంలో ఉన్న ఆర్థిక సవాళ్లను కళ్ళకు కట్టినట్లు చూపిస్తోంది. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ కల్చర్, ఈఎంఐల భారం, క్రిప్టో-టో పెట్టుబడులు మరియు త్వరగా ధనవంతులు కావాలనే ఆశతో చేసే ప్రయత్నాలు మధ్యతరగతి జీవితాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయో ఇందులో



తెలుగు, తమిళంలో రూపొందిన ఈ ద్విభాషా చిత్రం ఏప్రిల్ 3న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. సముద్రఖని కథానాయకు డిగా నటిస్తున్న ఈ చిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్ కీలక పాత్ర పోషించగా, లక్ష్మీ ప్రియా, అభిన య, కార్తిక్ కుమార్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. ప్రము ఖ సంస్థ పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని పంపిణీ చేస్తుండగా, యువరాజ్ దక్షన్ ఛాయా గ్రహణం అందించారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. డబ్బు సంపా దించడానికి చాలా మార్గాలు ఉ న్నాయి అంటూ విలక్షణ నటుడు అర్థవంతంగా చూపించారు. సముద్రఖని తన కుటుంబంతో గడిపే హృద్యమైన సన్నివేశాలు ఒకవైపు, విదేశాల్లో ఒంటరిగా కనిపించే దృశ్యాలు మరోవైపు సినిమాపై క్యూరియాసిటీని పెంచుతున్నాయి. టీజర్ చివర్లో 'రిచ్ కావాలంటే రిచ్ మనిషిలా ఖర్చు చేయడం నేర్చుకోవాలి? డబ్బు లేకపోతే అప్పు తీసుకుని ఖర్చు చేయాలి' అని సముద్రఖని చెప్పే డైలాగ్ నేటి వినియోగదారి తత్వానికి అద్దం పడుతోంది. సామాజిక సందేశంతో పాటు కమర్షియల్ విలువలతో రాబోతున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకు ంటుందో వేచి చూడాలి.

# డాల్బీ సినిమాస్ ఫార్మేట్‌లో పెద్ది విడుదల




తెలుగులో అగ్ర తారల సినిమాలు అత్యాధునిక సాంకేతిక హంగులతో రూపొందుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలవుతుండడంతో అందుకు తగ్గ ప్రమాణాలు తమ సినిమాల్లో కనిపించేలా జాగ్రత్తలు తీసుకొంటున్నాయి నిర్మాణ సంస్థలు. రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రాన్నీ డాల్బీ సినిమాస్ ఫార్మేట్‌లో విడుదల చేయనున్నట్టు సినీ వర్గాలు ప్రకటించాయి. ప్రత్యేకమైన కథా నేపథ్యం, భారీస్థాయి యాక్షన్ అంశాలు, భావోద్వేగాల మేళవింపుగా రూపొందుతున్న ఈ సినిమా డాల్బీ ఫార్మేట్‌లో ప్రేక్షకులకు మరింత ఘనమైన, ప్రత్యేకమైన అనుభూతిని పంచుతుందని సినీ వర్గాలు చెప్పాయి. ఈ ఏడాది భారీస్థాయి అంచనాల మధ్య రూపొందుతున్న సినిమాల్లో 'పెద్ది' ఒకటి. ఏప్రిల్ 30న విడుదల కానుంది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ నటిస్తున్నారు. బుచ్చిబాబు సానా దర్శకుడు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పిస్తున్నాయి. శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూరుస్తున్నారు.

# అలా మొదలైంది మా ప్రేమ ప్రయాణం

## నయనికతో ప్రేమను పంచుకున్న అల్లు శిరీష్



**టా**లీవుడ్ యువ హీరో అల్లు శిరీష్ ఇటీవల పెళ్లి చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. మార్చి 6న హైదరాబాద్‌లో జరిగిన ఘనమైన వేడుకలో తన ప్రియురాలు నయనిక రెడ్డిని వివాహం చేసుకున్నారు. ఈ పెళ్లి వేడుకకు కుటుంబ సభ్యులు, సినీ ప్రముఖులు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. పెళ్లి తర్వాత ఈ జంట తమ తమ పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ, తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అల్లు శిరీష్ తన లవ్ స్టోరీ, పెళ్లి నిర్ణయం, హనీమూన్ ప్లాన్స్ గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు. అల్లు శిరీష్ తెలిపిన వివరాల ప్రకారం, నయనికను మొదటిసారి ఒక పార్టీలో కలిశానని చెప్పారు. ఆ పార్టీని హీరో నితిన్, ఆయన భార్య షాలిని కందుకూరి ఏర్పాటు చేశారు. అది హీరో వరుణ్ తేజ్, హీరోయిన్ లావణ్య త్రిపాఠి వివాహం సందర్భంగా జరిగిన పార్టీ అని ఆయన వివరించారు. నయనిక, శాలినికి బెస్ట్ ఫ్రెండ్ కావడంతో అక్కడే మొదటిసారి ఇద్దరం కలుసుకున్నామని చెప్పారు.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341